వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
శుక్రవారం 21, జులై, 2023 16 పేజీలు

## మొక్కలు నాటేందుకు అనువైన స్థలాన్ని గుర్తించాలి



16లో.. జిల్లా కలెక్టర్ శశాంక

### భారీ వర్షాల దృష్ట్యా ప్రజలు, అధికారులు

# అప్రమత్తంగా ఉండాలి



2 లో..

వాజేడు, ప్రభాతవార్త:

అల్పపీడనం ప్రభావంతో రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపినందున భారీ వర్షాల నేపధ్యంలో జిల్లా ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. గురువారం వాజేడు మండలంలోని పేరూరు, చందుపట్ల కృష్ణాపురం, మొడికుంట వాగు, పేరూరు పిహెచ్‌సి సెంటర్ గోదావరికి ఎగువనున్న కాళేశ్వరం నుండి వరద ఉధృతి అధికంగా ఉన్న ప్రాంతాలను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పరిశీలించారు.

ఏమైనా సంఘటనలు జరిగితే రక్షణ చర్యలు చేపట్టేందుకు వీలుగా వెంటనే సమాచారం ఇవ్వండి

మరో మూడు, నాలుగు రోజుల పాటు భారీ వర్షాలు

అత్యవసరమైతే తప్ప బయటికి వెళ్లొద్దు: జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

### వేచి చూచే

# ధోరణి ఎందుకు



ప్రభాతవార్తప్రతినిధి, మహబూబాబాద్:

బిఆర్ఎస్ పార్టీ ఆయా నియోజకవర్గాలలో ఎన్నికల ప్రచారం ప్రారంభించిందనే చెప్పుకోవాలి అయితే సిట్టింగ్‌లనే మరల బరిలో ఉంచుతుందో లేదో తెలియదుగాని ప్రచారం మాత్రం సాగుతుంది. తమ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులనువివరిస్తూ సాగుతున్న ప్రచారానికి అనేకగ్రామాలలో ప్రజలు అడ్డుతగులుతున్నారు. ప్రజల నుండి నిరసనలు రావడంతో ఎమ్మెల్యేలు లోకల్‌పోలీసులతో పాటు ప్రత్యేకంగా స్పెషల్ పార్టీ పోలీసుల పహారా నడుమ ప్రచారం సాగుతున్నది.

వివరాలు 2వ పేజీలో

### స్వచ్ఛ ఓటరు జాబితా

# లక్ష్యంగా పని చేయాలి



16లో..

జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి

స్వచ్ఛ ఓటరు జాబితా తయారు చేయడమే లక్ష్యంగా బూత్ లెవల్ అధికారులు పని చేయాలని, భారత ఎన్నికల కమీషన్ నిబంధనలు పకడ్బందీగా అమలు చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు.



వరంగల్ పోలీస్ కమిషనర్ ఏ.వి.రంగనాథ్ 16లో..

## ప్రతిభావంతులకు నగదు పురస్కారం

వరంగల్ క్రైం, ప్రభాతవార్త:

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఆర్గనైజ్ నేరాలను నియంత్రించడంలో కీలకంగా నిలుస్తున్న టాస్క్ ఫోర్స్ పోలీసులకు వరంగల్ పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా బుధవారం రాత్రి నగదు రివార్డులను అందజేసారు.

## కనీస రోడ్డు సౌకర్యం లేని నౌశ్యతండ



16లో..

ఆ గ్రామానికి వెళ్లాలంటే ఎడ్లబండే శరణ్యం
డ్రేనేజీ సమస్యతో సతమతమవుతున్న గ్రామస్థులు
ఏళ్లు గడుస్తున్న గ్రామాన్ని పట్టించుకునే వారే లేరు
అధికారులు, పాలకులు పట్టించుకున్న దాఖలాలు లేవు

# భారీ వర్షాల దృష్ట్యా ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలి



(మొదటి పేజీ తరువాయి..)

గత సంవత్సరం వరద అధికంగా వచ్చిన ప్రాంతాలను కలెక్టర్ సందర్శిం రాబోయే మూడు, నాలుగు రోజుల్లో భారీ వర్షాలు ఉన్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని, అనుభవాలను దృష్టిలో ఉంచుకొని, అవసరమైతే లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ప్రజలను ముందస్తుగా తరలించాలని కలెక్టర్ సూచించారు. వరదల నేపథ్యంలో ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా పునరావాస కేంద్రం ఏర్పాటు చేసి, ప్రజలను తరలించేలా పూర్తి సన్నదతో ఉండాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ముందస్తులో భాగంగా రెండు ఎన్‌డిఆర్ఎఫ్ టీములు ఏటూరునాగారంలో సిద్ధం చేశామని అన్నారు. గర్భిణీ స్త్రీలను ముందస్తుగా పిహెచ్‌సిలకు తరలించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో భారీ వర్షాలు ఉన్నందున గ్రామాలలో పాత ఇండ్లు, గుడిసేలలో, శిథిలావస్థలో ఉండే నివాసలలో ఉండే ప్రజలు మరింతగా అప్రమత్తంగా ఉండాలని, అలాగే నది తీరా గ్రామాలలో పెద్దలు తమ పిల్లలను నదులలోకి, వాగుల వద్దకి వెళ్లకుండా చూడాలని, వాగులు వంకలలో కూడా నీటి ప్రవాహాలు వచ్చే అవకాశం ఉన్నందున ఆయా ప్రాంతాలలో అప్రమతంగా ఉండాలని కలెక్టర్ జిల్లా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. జిల్లాలో భారీ వర్షాల దృష్ట్యా జిలాన యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. గోదావరికి ఎగువనున్న కాళేశ్వరం నుండి వచ్చే వరదకు వాగులు వంకలన్నీ ఉధృతంగా ప్రవహించనున్న నేపథ్యంలో తహసిల్దార్‌లు, ఎంపీడీఓలు తమ మండల పరిధిలోని రోడ్లు, గ్రామాలు జలమయమయ్యే ప్రాంతాలలో ప్రజలకు అందుబాటులో ఉంటూ, ఎటువంటి ఆటంకాలు కలగకుండా తకణమే పర్యవేకించి ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అలాగే ఉధృతంగా ప్రవహించే వాగుల వద్ద సంకేత బోర్డులు పెట్టాలన్నారు. అధికారులు 24 గంటలు అందుబాటులో ఉండి సేవలు అందించాలని కోరారు. జిల్లాలో ఎక్కడైనా వరద ఉధృతో రోడ్లు తెగిపోయిన, ఉదృతంగా ప్రవహించేనా అక్కడికి ఆ గ్రామప్రజలు వెళ్లవద్దని, రెండు దిక్కులా బారికేడ్లు, ప్లాస్టిక్ కోన్స్, ట్రెడ్ మరే ఇతర పరికరాలు ఏర్పాటు చేసి ప్రమాదాల భారీన పడకుండా చూడాలన్నారు. వర్షాలకు లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యే అవకాశం ఉంటుందని, కాబట్టి రోడ్డు రవాణా, విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడి ప్రజలు ఇబ్బందులు పడకుండా రెవెన్యూ అధికారులు విద్యుత్, ఆర్అండ్ బీ శాఖ అధికారుల సమన్వయంతో ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించారు. మరో నాలుగు రోజులు పరిస్థితి ఇలాగే ఉంటుందని, భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేస్తున్న నేపథ్యంలో ప్రజల అత్యవసరం అయితే తప్ప బయటకు వెళ్లొద్దని సూచించారు. జిల్లాలోని చెరవులు, కుంటలు, ప్రాజెక్టలలోని నీటి మట్టాలను ఎప్పటికప్పుడు గమనిస్తూ ప్రజలను అప్రమత్తం చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అలాగే గ్రామాల్లో పంచాయతీ సెక్రటరీలు సైతం తమ పరిధిలోని చెరువుల నీటి మట్టాలను గమనిస్తూ ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ సత్యపాల్‌రెడ్డి, వాజేడు స్పెషల్ ఆఫీసర్ సర్దార్ సింగ్, తహసిల్దార్ సయ్యద్ సర్వర్, ఎంపీడీఓ విజయ పాల్గొన్నారు.





# వేచి చూచే ధోరణి ఎందుకు

(మొదటి పేజీ తరువాయి..)

ఎమ్మెల్యే అగ్రామానికి పోకముందే ముందుగా ఆగ్రామంలోని లోకల్ ఎస్ఐ, సిఐ స్థానిక పోలీస్‌సిబ్బందితో పాటు స్పెషల్ పార్టీ పోలీసులు రంగ ప్రవేశం చేసి ఎలాంటి నిరసనలు లేవని అనుకున్నతర్వాతనే ఎమ్మెల్యే గ్రామంలోకి ఓపెన్ టాప్ జీబులో వచ్చి రోడ్‌షోలో ప్రసంగాలు చేస్తున్నారు. కాని అదే రోడ్‌లో ఉన్న వారు నిరసలు గోబ్యాక్ ప్లేకార్డులతో నిరసలు వారిని పోలీసులు అదుపులోకి తీసుకున్న సందర్భంలో అందోళనకారులకు పోలీసుల మద్యవాగ్వివాదం చోటుచేసుకుంటుంది ఎమ్మెల్యే రోడ్డ్‌షో జీబుగ్రామందాటిన తర్వాత నిరసనకారులను విడిచిపెటట్డం చేస్తేన్నారు. డోర్నకల్ ఎమ్మెల్యేరెడ్యానాయక్‌కుఅదిష్టానం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం వల్లనే ముందస్తుగా ఎన్నికల ప్రచారంకు శ్రీకారం చుట్టాడనే ప్రచారం ఉన్నప్పటి రెడ్యా ప్రచారంకు అడుగడుగున అనేక చోట్ల అడ్డు తగుతున్నారు ఈ నిరసనల వెనుక మంత్రి సత్యవతి అనుచరులే ఉన్నారని వారి ద్వారానే ఈ అటంకాలు ఏర్పడుతున్నాయని రెడ్యాతో పాటు అయన మద్దతుదారులు అరోపిస్తున్నారు. కొరవి మండలంలోని కందికొండ సూదనపల్లి కంచర్లగూడెం బాలుతండా గ్రామాలోని ప్రజలు మా వూరుకు ఏమి చేశావోచెప్పిఅడుగు పెట్టాలని నిలదీశారు. ఇక మానుకోట నియోజకవర్గంలో ఎమ్మెల్యే శంకర్‌నాయక్ కు వ్యతిరేకంగా అసమ్మతి కుంపటి రోజురోజుకు బలపడుతుంది. ఇక్కడ శంకర్ నాయక్ ఒంటరి, మంత్రి సత్యవతి, యంపి కవిత, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవిందర్‌రావులు ఒకవైపుగా ఉన్నట్టు కన్పిస్తున్నారు. ఇటీవల సియంను ఈ ముగ్గురు కలిసారు. శంకర్‌నాయక్ మాత్రం ఒక్కడుగానే వెళ్లి కెటిఅర్‌ను కలిశాడు. ఇదే తరుణంలో ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా ఎమ్మెల్సీ అనుచరులు మహబూబాబాద్, కేసముద్రం నెల్లికుదురు మండలాలలో సమావేశాలు ఏర్పాటు చేసి శంకర్ నాయక్‌కు ఈసారి సీటు ఇవ్వవద్దని అనేక అవినీతి భూకబ్జాలకు పాల్పడినాడని సీటు ఇస్తేగెలవడని మరోకొత్త వ్యక్తికి ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు ఇదే సమయంలో నెల్లికుదురు మండలంలోని ఓమామిడితోటలో ఎమ్మెల్సీ మద్దతు దారులు బారిగా సమావేశం కాగ ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యేఅనుచరులుజడ్‌పిటిసి నాయకత్వంలో అక్కడిచేరి ఇరువర్గాలు వాగ్వివాదం చేసుకోవడం పోలీసులు రంగ ప్రవేశం చేసి అక్కడ సమావేశం జరగకుండా చెల్లాచెదురు చేశారు. అయితే మా తోటలో మేము సమావేశం పెట్టుకుంటే ఎమ్మెల్యేఅనుచరులు ఎందుకు రావల్సి వచ్చింది, ఎందుకుబెదిరించారు పోలీసులు కూడా ఎమ్మెల్యే మద్దతు దారులకు అనుకూలంగానే వ్యవహరించారని, తాము మాత్రం ఎమ్మెల్యేను ఈసారి పోటిలో ఉండవద్దని చెబుతున్నామని అన్నారు. యంపి అనుచరురులు కూడా ఎమ్మెల్యేకు వ్యతిరేకంగానే పావులుకదుపుతున్నారు. నాలుగు రోజులక్రితం ఎమ్మెల్యేనియోజకవర్గ స్థాయి సమావేశంఏర్పాటు చేస్తే యంపి ఎమ్మెల్యే మద్దదారులు రాలేదు. ఇంకా ఈనిరసనలకు బ్రెక్‌లుపడలేదు అసమ్మతి రాజుకుంటూనే ఉంది. ఇక కాంగ్రెస్ నుండి బిఅర్ఎస్‌లోకి వచ్చిన హరిప్రియనాయక్‌కు కూడా ఈఅసమ్మతి తలనొప్పి తప్పలేదు .ఏకంగా ఇల్లందు మున్సిపల్ చైర్మన్‌తో పాటు బయ్యారం సొసైటి చెర్మన్ మదూకర్‌రెడ్డి, జడ్‌పి చెర్మన్ తండ్రి జిల్లా నాయకులు అంగోత్ శ్రీకాంత్‌తోపాటు 30మంది నియోజకవర్గంలోని కీలక నేతలు అ జిల్లా అద్యక్షుడిని కలిసి ఈ ఎమ్మెల్యే మాకు వద్దు కొత్తవారికి ఇస్తేనే గెలుస్తామని చెప్పారు. ఈ అందరిని ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా కూడకట్టడంలో ఏమైనా మానుకోట జడ్‌పిచైర్మన్ బిందు పాత్ర ఏమైనా ఉందాఅనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి ఎందుకంటే బిందు కూడా ఎమ్మెల్యే సీటు అశించే జాబితాలో ఉండటంమే అందుకు కారణం. దాదాపుగా ఉమ్మడి జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో ఇదే నిరసనలు కనపడుతున్నాయి వర్దన్నపేటలో జనగామ, హన్మకొండ, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యేలకు వ్యతిరేకంగా ఈసారి వారికి టికెట్ యివ్వవద్దని కెసిఅర్ కెటిఅర్‌కు మంత్రి దయాకర్‌రావునుకలిసి విన్నవించుకుంటున్నారు. ఉమ్మడి జిల్లాలో ఇంత బహిరంగంగానే ఎమ్మెల్యేలపై అ పార్టీకి చెందిన నాయకులు ప్రజాప్రతినిదులు కార్యకర్తలు తిరుబాటు నిరసనలు చేస్తుంటే అదిష్టానం మౌనంగా ఉండటంలోని మర్మంమాత్రం అర్దంకావడంలేదు. ఒకవేళ్ల ఈ సిట్టింగ్‌లను సాగనంపడానికే అదిష్టానమేపోత్సహిస్తున్నదా అనే అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి. చివరికి కొండనాలుకకు మందు వేస్తే ఉన్న నాలుక పోగాలా..

## గోదావరి ముంపు ప్రాంతాల్లో

# అధికారుల పర్యవేక్షణ

### గోదావరిలోకి దిగవద్దని బ్యానర్ల ఏర్పాటు

### రమణక్కపేట స్కూల్ ఆవరణలో వర్షపు నీరు







**మంగపేట జూలై20, ప్రభావార్త**

మంగపేట మండలంలోని లోతట్టు ప్రాంతాలను గురువారం అధికారులు పరిశీలించారు. మండలంలోని పొద్మూరులో శివారులో ఉన్న గోదావరి వరద ఉధృతిని మండల ప్రత్యేకాధికారి తుల రవి, తహశీల్దార్ ఎంపెల్లి శ్రీనివాసులు, ఎస్ఐ తాహెర్‌బాబా, ఇంచార్జి ఎంపీడిఓ పి.శ్రీనివాసులు, పరిశీలించారు. లోతట్టు ప్రాంతాల్లో ఉన్న వారికి వరద వల్ల ఏమైనా ప్రమాధం పొంచి ఉందా అని ఆరా తీశారు. గోదావరి పెర్రీ పాయింట్ల వద్ద ప్రమాద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. గత 4రోజులుగా తెలంగాణా వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలకు వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయి గోదావరికి వరద ఉధృతి ఎక్కువగా ఉండటంతో లోతట్టు ప్రాంతాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. పొద్మూరు గోదావరి పుష్కరఘాట్ వద్దకు ఎవరూ వెళ్ళవద్దని అక్కడ పరిస్థితిని పరిశీలించిన అధికారులు అక్కడ ప్రమాధ హెచ్చరిక బ్యానర్‌ను ఏర్పాటు చేశారు. ఆప్రాంతానికి రోడ్డుకు అడ్డంగా బారికేడ్‌లు ఏర్పాటు చేశారు. కురుస్తున్న బారీ వర్షాలకు ఇల్లు కూలే ప్రమాదం ఉందని గ్రామాల్లో సమాచారాన్ని ఎప్పటి కప్పుడు తెలియజేయాలని క్రింది స్థాయి సిబ్బందిని తహశీల్ధార్ ఆదేశించారు. మండలంలోని లోతట్టు ప్రాంతాలైన కమాలాపురం పొద్మూరు. చుంచుపల్లి, ఒడగూడెం, రాజుపేట, కత్తిగూడెం, అఖినేపల్లి మల్లారం తదితర గ్రామాల్లోని గోదావరి ఒడ్డున ప్రమాధ హెచ్చరిక బోర్డులను ఏరా ్పటు చేశారు. రెవెన్యూ, పోలీస్ అధికారులు సందర్శించి ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. వరదల కోసం అవసరమయ్యె సామాగ్రీ అయిన టార్చిలైట్లు, తాళ్ళు, ఖాళీ ట్యూబ్‌లు సిద్దంగా ఉంచాలని పంచాయితీ కార్యదర్శులను తుల రవి ఆదేశించారు.

### స్కూల్‌లో చేరిన వరద నీరు...తొలగించిన అధికారులు

మంగపేట మండలంలోని రమణక్కపేట పాఠశాల ఆవరణలో వర్షపు నీరుతో మొత్తం మునిగి పోవడంతో ఉదయం ఉపాధ్యాయులు, విధ్యార్ధులు ఏవిధంగా వెళ్ళాలో తెలియక తీవ్ర ఇబ్బందులు పడ్డారు. సాయంత్రం అధికారులు ఏసీబీ సహాయంతో నీటిని తొలగించారు.

# వీడని ముసురు

- డివిజన్ వ్యాప్తంగా కురుస్తున్న వాన

- చెరువు కుంటల్లోకి చేరుతున్న వరద



పరకాల, జులై 20, ప్రభాతవార్త

గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలతో జన జీవనం అస్వ్యస్థంగా మారింది. భారీ వర్షాలకు ఇంట్లోకి కాలు బయటపెట్టలేని స్థితి నెలకొంది. ఈ రోజు కారోజు జీవనాధారం కలగిన చిరు వ్యాపారులు వాన ముసురు వల్ల వ్యాపారాలు లేక ఉపాధి కోల్పోయారు. పరిసర గ్రామాల నుంచి నిత్యం వందలాది మంది పట్టణంలో చిరు వ్యాపారులు చేసుకునే నిమిత్తం వస్తుంటారు. ఇటువంటి వారి వ్యాపారలన్నీ లేకుండా పోయాయి. ముసురుతో వ్యాపారాలు స్థంబించాయి. ఇంట్లోంచి బయటకు వచ్చే పరిస్థితి లేకపోవడంతో జన జీవనం స్తంభించాయి. ఇంట్లోంచి బయటకు వచ్చే పరిస్థితి లేకపోవడంతో జన జీవనం స్థంబించింది. ఉదయం నుంచి మధ్యాహ్నాం వరకు ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తూనే వుంది. రోడ్లన్నీ జలమయం అయ్యాయి. వెల్లంపల్లి రోడ్డు, జయడిలాక్స్ రోడ్డు, మమతనగర్‌రోడ్డు, జలమయంగా మారాయి. పలు గ్రామాలు వాన ముసురుతో చిత్తడిగా మారాయి. వాగులు, వంకలు, చెరువులు, కుంటలు, పొంగిపోర్లుతున్నాయి. ఎటు చూసినా వర్షం నీరు కనిపిస్తోంది. మరో రెండు రోజుల వరకు వర్షాలు కురుస్తూనే వుంటాయని అంచనా వేస్తున్నారు.

**వణికిస్తోన్న పురాతన భవనాలు..**

గత మూడు రోజులుగా కురుస్తోన్న భారీ వర్షాలకు పరకాల పట్టణం తడిసి ముద్దయింది. ఎటు చూసినా వర్షపు నీటితో చిత్తడిగా మారింది. కురుస్తోన్న భారీ వర్షాలకు పట్టణంఓలని పలు రోడ్లు జలమయం కావడమే కాకుండా రోజుల తరబడి నీటిలో నానడం వల్ల పురాతన పెంకుటిళ్లు భవనాలు గత మూడు రోజులుగా కురుస్తోన్న భారీ వర్షాలకు నాని పోవడంతో ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందోనని వణికిస్తున్నాయి. అవసరమైన అప్రమత్త చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

**వర్షాలకు అప్రమత్తంగా ఉండాలి...**

**మున్సిపల్ కమీషనర్ శేశాంజన్‌స్వామి....**

ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అత్యవసమైతే తప్ప ఇంటి నుంచి ఎవరు బయటకు రావద్దని మున్సిపల్ కమీషనర్ టి.శేషాంజన్‌స్వామి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. అందుకు ప్రభుత్వ పాఠశాలలకు సెలువులు ప్రకటించిందన్నారు. భారీ వర్షాల కారణంగా పాత ఇండ్లు, శిథిలావస్థలో ఉన్న ఇండ్లు కూలే అవకాశం ఉందన్నారు.

## బిజెపి రాష్ట్ర కార్యాలయం వద్ద ఉద్రిక్తత

- పార్టీ రాష్ట్ర కార్యాలయంలోకి ప్రవేశించకుండా నిర్భందం విధించిన పోలీసులు



ప్రభాతవార్త- హన్మకొండ:

బిజెపి రాష్ట్ర కార్యాలయం వద్ద ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. పార్టీ కార్యాలయంలోకి ప్రవేశించకుండా పోలీసులు నిర్బందం విధించగా మా కార్యాలయంలోకి మమ్మల్ని పోనివ్వకపోవడం ఏంటని రాకేష్‌రెడ్డి ప్రశ్నించారు. పోలీసులు భారత రాజ్యాంగాన్ని పాటిస్తున్నారా లేకపోతే కల్వకుంటా రాజ్యాంగాన్ని పటిస్తున్నారా అని తీవ్రంగా స్పందించారు. కేంద్రమంత్రి బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి అసంపూర్తిగా నిర్మించిన డబుల్‌బెడ్‌రూం ఇళ్ల పరిశీలనకు వెళ్తున్న నేపథ్యంలో మార్గమధ్యలోనే అరెస్టు చేయడం హేయమైన చర్య అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడిక్కడ ముఖ్య నాయకులను హౌజ్ అరెస్టు చేయడం జరిగింది. పోలీస్ వలయాన్ని చేదించిన బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాకేష్‌రెడ్డి పార్టీ కార్యాలయం చేరుకున్నప్పటికి పోలీసులు అడ్డగించడంతో పోలీసులకు బిజెపి నాయకులకు మధ్య వాగ్వివాదం జరిగింది.

## అనారోగ్య బాధితులకు అండగా బిఆర్ఎస్ ప్రభుత్వం

- ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి



నర్సంపేట, జులై 20, ప్రభాతవార్త

అనారోగ్య బాదితులకు అండగా బిఆర్ఎస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి వారికి అండగా నిలుస్తుందని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. గురువారం రూ.50వేల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కును నర్సంపేట పట్టణానికి చెందిన అలకుంట రవికి అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ పట్టణ యువజన అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## గౌడ కులస్తులకు లక్ష రూపాయల రుణ సహాయం వర్తింప చేయాలి

దుగ్గొండి, జులై 20, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం కులవృత్తులను ఆదుకోవడానికి ప్రవేశపెట్టిన లక్ష రూపాయల పథకాన్ని గీత వృత్తిదారులకు వర్తింప చేయాలని తెలంగాణ కల్లుగీత పారిశ్రామిక సంఘం దుగ్గొండి మండల బాధ్యులు దొనికెల మాధవులు కోరారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి గీత కార్మికులపై చిన్నచూపు చూస్తుందని గీత కార్మికుల సైతం ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని అన్ని కులాల లాగేనే గౌడ కులస్తులను కూడా ఆర్థికంగా ఆదుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

## మెడికల్ క్యాంపు నిర్వహించిన వైద్య సిబ్బంది

ఏటూరునాగారం రూరల్ ప్రభాతవార్త:

పిహెచ్‌సి రోహిర్, హెచ్‌డబ్ల్యూసి గోగుపల్లి పరిధిలోని లంబాడి తండా గ్రామంలో గురువారం డాక్టర్ సుచరిత(పిడిఎంఓ) సమక్షంలో మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగింది. ఇందులో హెల్త్ అసిస్టెంట్ జైల్ బాబు, ఎఎన్ఎం ధనలక్ష్మి, ఆశలు పాల్గొన్నారు.గురించి వివరించి, రక్త పరీక్షలు నిర్వహించి, మందుల పంపిణీ చేయడం జరిగింది.

## విద్యుద్ఘాతంలో దుక్కిటెద్దు మృతి



గూడూరు, జూలై 20, ప్రభాతవార్త

విదు ్యద్ఘాతానికి గురై దుక్కిటెద్దు మృతి చెందిన విశాద సంఘటన మండలంలోని దుబ్బగూడెం గ్రామపంచాయతి పరిధిలో గురువారం జరిగింది. తండాకు చెందిన బానోతు కిషన్ గురువారం తన వ్యవసాయ భూమిలో దుక్కి దున్నిన తర్వాత దుక్కిటెద్దులను అదేరోజు సాయంత్రం మేతకై వదిలాడు. అందులో ఒక ఎద్దు మేత మేసుకుంటూ అక్కడే ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫారం సమీపంలోకి వెళ్లగా ఎర్త్ వైర్ తగిలి విదు ్యద్ఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందిందని రైతులు తెలిపారు. మృతి చెందిన దుక్కిటెద్దు విలువ రూ. 60వేల వరకు ఉంటుందన్నారు. కాగా తన వ్యవసాయానికి ఆధారమైన దుక్కిటెద్దు మృతితో ఆ రైతు కుటుంబం బోరున విలపించింది. కాగా దుక్కిటెద్దును కోల్పోయిన రైతు కిషన్‌కు నష్ట పరిహారం ఇప్పించి ఆదుకోవాలని గోవిందాపురం సర్పంచ్ మూడు మోహన్ విజ్ఞప్తి చేసారు.

## పెన్షన్ సాధన రథయాత్రను విజయవంతం చేయాలి



చెన్నారావుపేట, జులై 20, ప్రభాతవార్త

పాత పెన్షన్ సాధించుకునేందుకు చేపట్టిన సాధన రథయాత్రను విజయ వంతం చేయాలని టిసిపిఎస్ఈయు మండల శాఖ అధ్యక్షుడు బానోతు వెంకన్న అన్నారు. రాష్ట్ర అధ్యక్షులు స్థితప్రజ్ఞ ఆధ్వర్యంలో 33 జిల్లాలో రథయాత్ర చేపట్టారు. ఇందులో భాగంగా నేడు నర్సంపేటలోని పాఖాల సెంటర్ నుండి గెస్ట్ హౌజ్ వరకు పాదయాత్ర ఉంటుందన్నారు. అనంతరం నర్సంపేట రెడ్డి ఫంక్షన్‌హాల్‌లో సమావేశం ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇందుకు సంబందించిన వాల్ పోస్టర్లు కరపత్రాలను గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద ఆవిష్కరించి వారికి ఆహ్వానపత్రికలు అందించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి అజ్మీర స్వామి తదితరులు పాల్గొన్నారు.

## కాల్‌నాయక్‌తండాలో తీజ్ వేడుకలు



చెన్నారావుపేట, జులై 20, ప్రభాతవార్త

మండలంలోని కాల్‌నాయక్ తండా గ్రామంలో గురువారం తీజ్‌వేడుకలు నిర్వహించారు. స్థానిక గిరిజనులు సాంప్రదాయ బద్ధంగా జరుపుకునే ఈ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గిరిజన యువతులతో కలిసి నృత్యాలు చేశారు. అలాగే వారు బతుకమ్మలను ఎత్తుకొని గిరిజనులను ఉద్దేశించి మాట్లాడుతూ ఇలాంటి సాంప్రదాయ వేడుకలను కన్నుల పండుగగా జరుపుకోవాలన్నారు. ముఖ్యంగా గిరిజన యువకులకు ఈ వేడుకలు ఎంతో ముఖ్యమన్నారు. ఇంతకు ముందు గిరిజనులు డప్పు చప్పుల్లతో నృత్యాలు చేశారు. పాడిపంటలలో తమ కుటుంబ సభ్యులతో చల్లంగా ఉండాలని వారు వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు మండల పార్టీ అధ్యక్షులు నాయకులు వివిధ గ్రామాల సర్పంచ్‌లు తండావాసులు తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## రోడ్డుపై కూలిన చెట్లు

- స్పందించి శ్రమదానం చేసిన యువకులు



చెన్నారావుపేట, జులై 20, ప్రభాతవార్త

ప్రధాన రహదారిపై చెట్లు కూలడంతో స్పందించిన యూత్ సభ్యులు శ్రమదానం చేపట్టిన సంఘటన చెన్నారావుపేట గ్రామశివారు రాజీవ్‌నగర్ కాలనీలో నెలకొంది. గత మూడు రోజులుగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. దీనికి తోడు బుదవారం రాత్రి భారీ గాలి వీయడంతో జోజిపేట, తిమ్మరాయినిపహాడ్ మార్గమధ్యలో చెట్లు కూలి రోడ్డుపై పడిపోయాయి. దీంతో ఈ మార్గంలో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఈ విషయం తెలుసుకున్న కాలనికి చెందిన ఫ్రెండ్స్ యూత్ అద్యక్షుడు బారపాక నవీన్ ఆధ్వర్యంలో శ్రమదానం చెపాట్టారు. గొడ్డలితో నరికి చెట్లు తొలగించారు. దీంతో రాకపోకలు యదావిదిగా కొనసాగాయి. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు సాదు శివ, ఇల్లందుల రోషన్ తదితరులు పాల్గొన్నారు.

## బురద రోడ్డుపై నాట్లు వేసి నిరసన



చెన్నారావుపేట, జులై 20, ప్రభాతవార్త

బురద రోడ్డుపై నాట్లు వేసి నిరసన వ్యక్తం చేసిన సంఘటన మండలంలోని లింగాపురం గ్రామశివారు మేగ్యానాయక్‌తండాలో నెలకొంది. గ్రామం నుండి తండా వరకు బీటీ రోడ్డు లేక స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇట్టి మట్టిరోడ్డు రెండు మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలతో పాడై పూర్తిగా బురదమయంగా మారిపోయింది. దీంతో ఈ రహదారి వెంట ప్రయణించాలంటే గిరిజనులు పడరాని పాట్లు పడుతున్నారు. ప్రజాప్రతినిధులు మారి ప్రభుత్వాలు మారుతున్నా తమ రోడ్డు దుస్థితి ఇలానే ఉందంటున్నారు. గిరిజన తండాలంటే ఇంత చులకనా అంటూ రోడ్డుపై నాట్లు వేసి ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా తాత్కలిక మరమ్మత్తులు చేపట్టి మెరుగైన సౌకర్యం కల్పించాలని వారు కోరుకున్నారు.

## పెద్దకోర్పోలులో ఉచిత కుట్టుశిక్షణ కేంద్రం ప్రారంభం

నెక్కొండ, జులై 20, ప్రభాతవార్త

ఎమ్మెల్యే పెద్దన్న ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన స్వయం ఉపాధి ఉచిత కుట్టుమిషన్ కార్యక్రమాన్ని పెద్దకోర్పోలు గ్రామ సర్పంచ్ మహ్మద్ మహబూబ్‌పాషా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఎంపిటిసి కక్ర సుకన్య, చెన్నారెడ్డి, సీఏలు రమ్య, సుధ, స్వర్ణలత పాల్గొన్నారు. ఉపసర్పంచ్ ఇంద్రసేనారెడ్డి, సొసైటి వైస్ చైర్మన్ వెంకన్న, వార్డు సభ్యులు శ్రీనివాస్, కుమారస్వామి, అంబాల శ్రీను, గ్రామ పార్టీ సీనియర్ నాయకులు బుచ్చిరెడ్డి, చెన్నారెడ్డి, లక్ష్మణ్, యాకన్న, యాకాంత్‌లు పాల్గొన్నారు.






## ప్రజలకు ఇబ్బందులు కల్గకుండా చర్యలు చేపట్టాలి



కాటారం, జూలై 20, ప్రభాతవార్త
ఎడతెరిపి లేకుండా గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ప్రజలకు ఇబ్బందులు లేకుండా సరైన చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు జయశంకర్ భూపాలపల్లి, పెద్దపల్లి జిల్లాల అధికారులకు సూచించారు. గోదావరి నదీ ప్రవాహం పెరుగడం తో గోదావరి, మానేరు పరివాహక ప్రాంత ప్రజలు అప్రమతతంగా ఉండాలని అటువైపు వెళ్లకూడదని అన్నారు. పురాతన బ్రిడ్జిల మీద నుండి రవాణా చేసేవారు తగు జాగ్రత్తలు తీసుకో వాలని ప్రజలను కోరారు. భారీ వర్షాల కారణంగా జనజీవనం స్థంభించిపో వడంతో ప్రమాదాలు జరుగకుండా ప్రజలు తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా గ్రామాల్లో విద్యుత్ ప్రమాదాలు జరుగకుండా అధికారులు ప్రజలకు అవగాహన కల్పించి ముందస్తు సమాచారం తెలియజేయాలన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పారిశుధ్య సిబ్బంది, శానిటైజేషన్ చర్యలు చేపట్టాలని, అధికారులు పర్యవేక్షించాలని, వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలన్నారు. భారీ వర్షాల నేపథ్యంలో మంథని నియోజకవర్గంలో వివిధ శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండి సరైన చర్యలు చేపట్టాలన్నారు. గ్రామాల్లో అందుబా టులో ఉన్న కాంగ్రెస్ నాయకులు ప్రజలకు సహాయ సహకారాలు అందించాలని కోరారు.

## మాయ మాటలతో పబ్బం గడుపుతున్న బిఆర్ఎస్

**-అబద్దాలను ప్రజలు విశ్వసించరు..**

**-ఎంపిపి చింతలపల్లి మల్హర్ రావు**

మల్హర్‌రావు, జూలై 20, ప్రభాతవార్త
బిఆర్ఎస్ నాయకులు మాయమాటలతో పబ్బం గడుపుతున్నారని ఎంపిపి చింతలపల్లి మల్హర్ రావు ఆరోపించారు. గురువారం మండలకేంద్రమైన తాడిచర్లలోని మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎంపిపి మాట్లాడారు. బిఆర్ఎస్ ప్రభుత్వం మూడు పంటలకు కరెంట్ ఇస్తుందనడం సిగ్గుచేటన్నారు. దమ్ముంటే కేసిఆర్ మూడు పంటలు అని చెప్పడం కాదు, మూడు పంటలకు రైతుబంధు ప్రకటించాలని డిమాండ్ చేశారు. వ్యవసాయానికి 24గంటలు ఉచిత విద్యుత్ ఇస్తామని అబద్ధపు ప్రకటనలు చేయడం కాదని, స్వయంగా జెన్కో సిఎండి సింగిల్ ఫేస్ 24గంటలు, త్రిఫేస్‌కు ఇవ్వడం లేదని చెప్పినట్లుగా తెలిపారు. కానీ బిఆర్ఎస్ నాయకులు 24గంటలు ఇస్తున్నట్లుగా చెప్పడం సిగ్గుచేటన్నారు. దమ్ముంటే 24గంటలు విద్యుత్ వ్యవసాయానికి ఇస్తున్నట్లుగా నిరూపించాలంటే సబ్‌స్టేషన్‌లో లాక్ గ్రూపులు చెక్ చేసుకోవాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హంలో అప్పటి



పౌరసరఫరాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు మొలకెత్తిన ధాన్యాన్ని మద్దతు ధరకు కొనగులు చేసిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. ఈసమావేశంలో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు కటకం మధుసూదన్ రావు, కేశారపు చంద్రయ్య, తిర్రి సమ్మయ్య, బొబ్బిలి రాజు గౌడ్, పల్లెర్ల మధు, ఇందారపు ప్రభాకర్, రాజయ్య, దుర్గాప్రసాద్, రాజ సమ్మయ్య పాల్గొన్నారు.

## పనులను అడ్డుకున్న పంచాయతీ కార్మికులు



మహాముత్తారం, జూలై 20, ప్రభాతవార్త
మండలంలోని వజీనేపల్లి గ్రామ పంచాయతీలో దినసరి కూలీలతో పనులు చేస్తుండగా పంచాయతీ కార్మికులు అడ్డుకు న్నారు. రాష్ట్ర జేఏసీ ఇచ్చిన పిలుపు మేరకు గత పక్షం రోజులుగా పంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మెతో ఎక్కడ వేసిన చెత్త అక్కడే ఉంది. కానీ పంచాయతీ కార్మికుల సమస్యలు మాత్రం పరిష్కరానికి నోచుకోవడం లేదని పంచాయతీ కార్మికులు ఆవేదన వెలిబుచ్చారు. ఏదిఏమైనా కానీ పంచాయతీ కార్మికుల సమస్యలు ప్రభుత్వానికి గొంతెమ్మ కోర్కెలు కావని మరోసారి పునరాలోచించుకొని సమ్మెను నీరుగార్చకుండా సమస్యలను పరిష్కరించి కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఎండి షఫీ, పుల్యాల రాజు, రతన్ సింగ్, రాజు, కొమ్మలి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ బాలికల కళాశాలను సందర్శించిన పీఓ అంకిత్



ఏటూరునాగారం రూరల్ ప్రభాతవార్త:
ప్రాజెక్ట్ అధికారి ఐటిడిఏ ఏటూరునాగారం అంకిత్ గురువారం తెలంగాణ గిరిజన సంక్షేమ రెసిడెన్షియల్ జూనియర్ బాలికల కళాశాలను సందర్శించారు. మొత్తం విద్యార్థుల నమోదు, అందుబాటులో ఉన్న విద్యార్థులపై ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్‌లను విచారించారు. ఆహార పదార్థాల స్టోర్ రూమ్‌ను పరిశీలించారు. సరఫరా చేసిన స్టాక్ నమూనాలతో ధృవీకరించబడిందా, స్టాక్ రిజిస్టర్‌లో నమోదు చేయడం, స్టాక్ రిజిస్టర్ నవీకరణ మొదలైనవాటిపై ప్రిన్సిపాల్, డిప్యూ వార్డెన్‌లను విచారించారు. వసతి గృహం పక్కన ఏర్పాటు చేసిన ఆరోగ్య సంరక్షణ కేంద్రాన్ని పరిశీలించి, మందుల లభ్యతపై ఏఎన్ఎంలను అడిగి తెలుసుకున్నారు. సిక్ బోర్డర్ల రిజిస్టర్ నిర్వహణ, విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని ధృవీకరించారు. కళాశాలలో ఏఎన్ఎం అందుబాటులో ఉండాలని, ఎవరైనా విద్యార్థి అనారోగ్యంగా ఉంటే, వెంటనే ప్రాథమిక చికిత్స అందించాలని ఆదేశించారు. డైనింగ్ హాల్‌లో విద్యార్థులకు అందించే ఆహారాన్ని పరిశీలించారు. మెనూ చార్ట్ ను ప్రకారం రోజువారీ మెనూ అందిస్తున్నారా, వంట గది పాత్రల లభ్యతపై విచారించారు. వంటగది, డార్మిటరీలు, డైనింగ్ హాల్, టాయిలెట్ బ్లాకుల వద్ద క్రమం తప్పకుండా శుభ్రంగా ఉండాలని ప్రిన్సిపాల్, డిప్యూ వార్డెన్‌లను ఆదేశించారు.

## బతుకమ్మలు ఆడి నిరసన తెలిపిన పంచాయతీ కార్మికులు



ఏటూర్‌నాగారం, జూలై 20, ప్రభాతవార్త:
మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో గల తెలంగాణ తల్లి విగ్రహం ముందు మండలంలోని 12 గ్రామ పంచాయతీల కార్మికులు బతుకమ్మ ఆడి తమ నిరసనను ప్రభుత్వానికి తెలిపారు. గత కొద్ది రోజులుగా తమ న్యాయమైన డిమాండ్‌లను నెరవేర్చాలని నిరవధిక సమ్మెకు దిగిన కార్మికులు తమ డిమాండ్‌లను తీర్చే వరకు సమ్మె విరమించేది లేదని ఈ సంధ్బంగా వారు తెలిపారు. ఈ సందర్బంగా మండల జేసీ నాయకులు రాజు మాట్లాడుతూ పారిశుద్య కార్మికులు చేసిన సేవలతో గ్రామ పంచాయతీలు రాష్ట్ర అవార్డులు పొందాయి కానీ, మా న్యాయమైన డిమాండ్‌లను ఎందుకు తీర్చడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామ పంచాయతీ నాయకులు సర్వ వెంకయ్య, లక్ష్మీనారాయణ, రాజు, మినాజ్, పారిశుద్య సిబ్బంది నాగేశ్వరరావు, రాజేష్, శంకర్, కళ్యాణ్, సందీప్, సమ్మక్క, జ్యోతి, భూలక్ష్మీ, రమణారావు, రమేష్, ఎల్లయ్య, ఘట్టయ్య, వెంకటేశ్వర్లు, ప్రణయ్, సత్యం, చుక్కయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.

## లోతట్టు గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**-మహాముత్తారం(అడవి ముత్తారం) ఎస్ఐ సుధాకర్ దాసరి**

**-రాకపోకలను నిలిపి వేసిన పోలీసు యంత్రాంగం**



మహాముత్తారం, జూలై 20, ప్రభాతవార్త
ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో లోతట్టు గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మహాముత్తారం(అడవి ముత్తారం) ఎస్ఐ సుధాకర్ దాసరి సూచించారు. గురువారం మండలంలోని కేశవాపూర్-పెగడపల్లి గ్రామాల మధ్య ప్రవహిస్తున్న పెద్దవాగులో నీటి ప్రవాహం ఉధృతంగా ఉండి నిమిష నిమిషానికి నీటిమట్టం పెరుగుతూ వస్తున్న క్రమంలో రాకపోకలను పోలీస్ సిబ్బందితో ఎస్ఐ సుధాకర్ నిలిపివేశారు. కురుస్తున్న వర్షాభావం వల్ల అందరూ జాగ్రత్తలు పాటించాలన్నారు. ఏ ఒక్కరూ కూడా సమీపంలోని వాగులు, వంకల వద్ద సాహసం చేయవద్దని అన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పెద్దవాగు మీద నుండి రాకపోకలను నిలిపివేయడం జరిగిందని, కావున ప్రయాణీకులు గమనించి ప్రత్యామ్నాయ మార్గాలను వెతుక్కోవాలని ఎస్ఐ సుధాకర్ సూచించారు.

## నల్ల పోచమ్మకు పెరుగుతున్న భక్తుల రద్దీ

**-అత్యంత మహిమాన్వితమైన ఆలయం విశిష్టత**

**-కోరిక కోర్కెలు తీర్చే కొంగు బంగారం**




మల్హర్‌రావు, జూలై 20, ప్రభాతవార్త
మండలంలోని మల్లారం గ్రామ పంచాయతీ పరిధిలోని అటవీ ప్రాంతంలో మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ ప్రక్కన ఇటీవల వెలసిన నల్ల పోచమ్మ(బద్ది పోచమ్మ) గ్రామ దేవతకు రోజు రోజుకు భక్తుల ఆదరణ విపరీతంగా పెరుగుతుంది. అమ్మవారు నమ్మిన, కొలిచిన గానీ భక్తులకు కొంగు బంగారమవుతుందని ప్రగాఢ విశ్వాసం భక్తుల్లో నెలకొంది. ఈఆలయ దేవతయిన నల్ల పోచమ్మకు దగ్గరలో ఉన్న నాగులమ్మ సందర్శకులు సైతం, (భక్తులు)నల్ల పోచమ్మను దర్శించుకోవడం ఆనావాయితీగా, పరిపాటిగా మారింది, బద్దిపోచమ్మ, ఆనగులమ్మలు ఇరువురు దేవత మూర్తులు అటవీ ప్రాంతంలో ఉండడంతో రానున్న రోజుల్లో భక్తుల సందడి పెరుగనున్నట్లు పలువురు భక్తులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఈక్రమంలో నల్ల పోచమ్మ అమ్మవారికి సైతం నీడను(ఆలయం) ఏర్పాటు చేయాలని పలువురు భక్తులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## పారిశుద్ధ్య కార్మికుల సమ్మెకు మద్దతుగా నిలిచిన తుమ్మల



గోవిందరావుపేట ప్రభాతవార్త:
గురువారం ప్రముఖ సామాజిక కార్యకర్త తుమ్మల రామకృష్ణ 14 రోజులుగా సమ్మెను నిర్వహిస్తున్న గ్రామపంచాయతీ పారిశుద్య కార్మికుల సమ్మెకు మద్దతుగా గోవిందరావుపేట బస్టాండ్ ప్రాంగణంలో అపరిశుభ్రతగా పేరుకుపోయిన చెత్తను తొలగించి, బ్లీచింగ్ చేసి శుభ్రపరచడం జరిగింది. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ.. 14 రోజులుగా పంచాయతీ కార్మికుల సమ్మె, ఏడు రోజులుగా వర్షాలతో బస్టాండ్, జాతీయ రహదారిపై, చెత్త పేరుకుపోయి ప్రయాణికులకు, ముఖ్యంగా మోడల్ స్కూల్‌కి వెళ్ళే పిల్లలకు చెత్తకుళ్లిపోయి, దుర్వాసన వచ్చి రోగాలకు గురయ్యే అవకాశం ఉన్నదని, సమాజం పట్ల బాధ్యతాయుతమైన పౌరునిగా నా వంతు బాధ్యతగా ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి, కార్మికుల న్యాయ పరమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమ్మె విరమించే వరకు గ్రామంలో ప్రతి ఒక్కరూ తమ యొక్క పరిసర ప్రాంతాలను శుభ్రం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్రా సత్యనారాయణ, భగవాన్‌రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు. రామకృష్ణను గ్రామస్తులు అభినందించారు.

## మిత్రునికి ఆర్థిక సాయం అందజేసిన మిత్ర బృందం



ఏటూర్‌నాగారం, జూలై 20, ప్రభాతవార్త:
మండల కేంద్రంలోని జెడ్పి ఎస్ఎస్ పాఠశాలలో 1991-92 విద్యా సంవత్సరానికి చెందిన ఇర్సవడ్ల రాజేశ్వర్ తల్లి చంద్రకళ అదే పాఠశాలలో స్వీపర్‌గా పని చేసి గత కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు. మిత్రుని ఆర్థిక పరిస్థితిని గమనించిన తోటి మిత్ర బృంధం మరియు పాఠశాల ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో రూ. 27,700 ఆర్థిక సహాయాన్ని మిత్రుడు రాజేశ్వర్‌కు గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కిషన్‌రావు, కేఎస్. రావు, వరలక్ష్మీ, మిత్ర బృంధం దేవర రవీంధర్, సాయిని మహేష్, సీహెచ్. శ్రీను, వెంకటేశ్వర్లు, కిరణ్ ప్రసాద్, లక్ష్మణ్, నరేష్, సారయ్య, రజిత, జబీనాసియా, భవానీ, స్వరూప రాణి, నాగరాజు, చిన్న ఎల్లయ్య, హేమచందర్, ఆకుల శ్రీనివాస్, రాజేశ్వరరావు, కృష్ణ, సతీష్, ఏడుకొండలు, భాస్కర్, పాపారావు, లాలయ్య, గణేష్, కిరణ్, ప్రభాకర్, హన్మంతరావు, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# మూడు గంటలన్న కాంగ్రెస్‌ను తరిమికొడదాం



**పరకాల, జులై 20, ప్రభాతవార్త**
నాడు పాలకుల హయంలో వ్యవసాయం దండుగగా మారి, నేడు బిఆర్ఎస్ హాయాంలో రైతులు పండగ చేసుకుంటున్నారని పరకాల శాసనసభ్యుడు చల్లా ధర్మారెడ్డి అన్నారు. గురువారం, నాగారం, కామారెడ్డిరపల్లి, పరకాలలో రైతువేదికలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సేద్యానికి మూడు గంటలు కరెంటు ఉన్న కాంగ్రెస్‌ను తరిమి కొడదామని పిలుపునిచ్చారు. నాటి కాంగ్రెస్ పాలనలో రైతులు బతుకులు దండుగ మారిందని నేడు కేసిఆర్ పాలనలో రైతుల పండుగ చేసుకుంటున్నారని చెప్పారు. ప్రతి ఏటా రైతులకు రెండు పంటలకు 24 గంటల కరెంటు సరఫరా చేస్తున్నామని తెలిపారు. గతంలో వ్యవసాయం దండగ అన్న వారిని ప్రజలు తరిమికొట్టారన్న విషయాన్ని గుర్తు చేశారు. 24 గంటల కరెంటు ఇస్తున్న ప్రభుత్వాన్ని విమర్శించే అర్హత రేవంత్‌రెడ్డికి లేదన్నారు. వ్యవసాయంపై ఏ మాత్రం అవగాహన ఉన్న రేవంత్‌రెడ్డి అలా మాట్లాడరని రైతంగానికి మూడు గంటల విద్యుత్ చాలనటం దుర్మార్గమని అన్నారు. తక్షణమే రైతంగానికి క్షమాపన చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో అభివృద్ధి సాగుతుంటే కావాలని రాజకీయాలు చేయటం తగదని అన్నారు. విద్యుత్ సరఫరాపై బహిరంగ చర్చకు కాంగ్రెస్ పార్టీ నాయకులు సిద్దమా అని ప్రశ్నించారు. తెలంగాణను అన్ని రంగాలలో ముందుకు తీసుకెళుతున్న కేసిఆర్‌కు రుణపడి ఉండాలని అన్నారు. గతంలో లేని విధంగా ఏ క్షణాన కూడా రైతాంగాన్ని నిర్లక్ష్యం చేసిన దాఖలాలు లేవని రైతు వేదికలు నిర్వహించిన ఘనత బిఆర్ఎస్‌ది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, రైతుబంధు సమితి సభ్యులు మార్కెట్ సొసైటి చైర్మన్లు, కమిటీ సభ్యులు రైతులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




## ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను కలిసిన చీఫ్‌విప్



**ప్రభాతవార్త- హన్మకొండ:**
వడ్డెపల్లి పోచమ్మతల్లి భోనాలకు హాజరుకావాలని ఎమ్మెల్సీ కల్వ కుంట్ల కవితని ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ ఆహ్వానించారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గం వడ్డెపల్లిలో శ్రావణమాసం చివరి ఆదివారం రోజున ఘనంగా జరుపుకునే పోచమ్మతల్లి బోనాల పండుగకు ముఖ్య అతిథిగా హాజరై బోనం సమర్పించాలని ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితని వారి నివాసంలో కలిసి ఆహ్వానాన్ని అందించారు. ఎమ్మెల్సీ కవిత చీఫ్‌విప్ వినయ్‌భాస్కర్ ఆహ్వానికి సానుకూలంగా స్పందిస్తూ తప్పకుండా హాజరవుతానని తెలిపారు.

## కేయూపరిధిలో జరుగు పరీక్షలు వాయిదా

**ఎడ్యుకేషన్ కేయూ, జూలై 20 ప్రభాతవార్త :**
తెలంగాణ రాష్ట్రంలో భారీ వర్షాల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం సెలవులు ప్రకటించిన దరిమిళా జూలై 20, 21తేదీలలో కేయూ పరిధిలో జరుగు పరీక్షలు వాయిదా వేసినట్లు, వాయిదా పడిన పరీక్షలు ఎప్పుడు నిర్వహించేది రెండురోజులలో ప్రకటిస్తామని పరీక్షల నియంత్రణ అధికారి ఆచర్య పి.మల్లారెడ్డి ఒక ప్రకటనలో ప్రకటించారు.

# విద్యార్థులకు అన్యాయం చేస్తున్న ఎన్ఆర్ఐ విద్యా సంస్థలు



**ప్రభాతవార్త- హన్మకొండ:**
విచ్చలవిడిగా కరోనా సమయంలో తరగతులు నిర్వహించకుండా కానీ కట్టాల్సినన ఫీజుల కంటే ఎక్కువగా విద్యార్థుల నుండి అధిక మొత్తంలో ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థి తల్లిదండ్రులను ఇబ్బందులకు గురిచేస్తున్న ఎన్ఆర్ఐ కాలేజీపైన చర్యలు తీసుకోవాలని విద్యార్థి తల్లిదండ్రుతో కాలేజి ముందు నిరసన చేయడం జరిగింది. అనంతరం ఏబిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్ మాట్లాడుతూ పేద విద్యార్థుల నుండి అధిక మొత్తంలో ఫీజులు వసూలు చేస్తున్నా కానీ ఎన్ఆర్ఐ కాలేజ్‌పైన విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవడం సిగ్గుచేటని అన్నారు. జిల్లాలో విద్యార్థుల నుండి ఇష్టారాజ్యాంగా ఫీజులు వసూలు చేస్తున్న ఎన్ఆర్ఐ విద్యాసంస్థలను మూసివేసి విద్యార్థులకు న్యాయం చేయాలని అన్నారు.లేని యెడల జిల్లాలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాజ్‌సాయికిరణ్, విద్యార్థి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలి



**రాయపర్తి జులై 20, ప్రభాతవార్త**
ఆగస్టు రెండో వారంలో హైదరాబాద్‌లో నిర్వహించే మాదిగల విశ్వరూపం మహాసభను విజయవంతం చేఆయలని ఎమార్పీఎస్ మండల అధ్యక్షుడు వశపాకకుమార్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్, ఎంఈఎఫ్, ఎమ్మెస్పీ, విహెచ్‌పిఎస్ అనుబంధ సంఘాలతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కుమార్‌మాదిగ మాట్లాడుతూ మాదిగ ఉపకులాల ఆకాంక్ష ఎస్సీల వర్గీకరణ సాధించుకోవడమే అంతిమ లక్ష్యం అని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఒత్తిడి పెట్టి చివర గట్టమైన ఎస్సీల వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ఆమోదింపచేసే విధంగా పోరాటాన్ని ఉదృతం చేసేందుకు ఈ మహాసభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మహాసభకు ముఖ్య అతిథిగా ఎమార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మందకృష్ణమాదిగ హాజరవుతున్నారని తెలిపారు. మాదిగ ఉపకులాలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ప్రజాస్వామిక వాదులు, ప్రజలు అత్యధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఈఎఫ్ మండల అధ్యక్షుడు జెరుపోతుల యాకయ్య, వశపాక విక్రం, అయిత యాకయ్య, అయిత కిట్టయ్య, అయిత కరుణాకర్, అయిత క్రాంతి, చెడిపాక విశాక్, చెడుపాక గణేష్, బి.అనిల్, బి. నితిన్, బి.అజయ్, తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మ యూనివర్శిటీ పీజీ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్‌గా రవికుమార్



**ఎడ్యుకేషన్ కేయూ, జూలై 20 ప్రభాతవార్త :**
కేయూ వ్యాయామ విభాగ ఒప్పంద అధ్యాపకుడు డాక్టర్ సిహెచ్.రవికుమార్‌ను ఖమ్మ యూనివర్శిటీ పీజీ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్‌గా నియమిస్తూ రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాసరావు ఉత్తర్వులు జారీచేశారు. డాక్టర్ రవికుమార్ మరానయదపూర్వకంగా నేడు వైస్ ఛాన్సలర్ ఆచార్య టి.రమేష్‌ను కలిశారు. డాక్టర్ రవికుమార్ ప్రస్తుతం ఖమ్మంలోని విశ్వవిద్యాలయ వ్యాయామ కళాశాల ప్రిన్సిపాల్‌గా కూడా ఉన్నారు. ఆచార్య రాజేందర్ కట్ల వరంగల్ యూనివర్శిటీ క్యాంపస్ కామర్స్ కళాశాలకు బదిలీ కావడంతో ఈ ఖాళీ ఏర్పడింది. పలువురు బోధనా బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు రవికుమార్‌ను అభినందించారు.

## ఈవీఎం వివి ప్యాట్‌లపై ప్రజలకు అవగాహన కల్పించాలి



**ప్రభాతవార్త- హన్మకొండ:**
ఈవీఎం వివి ప్యాట్‌ల ద్వారా ఓటు వేయడంపై ప్రజలను అవగాహన కల్పించాలని నూతన అదనపు కలెక్టర్ సీహెచ్. మహేందర్‌జీ అన్నారు. గురువారం కలెక్టర్ ఆవరణంలో ఈవీఎం వివి ఫ్యాట్‌ల ప్రదర్శన కేంద్రాన్ని అదనపు కలెక్టర్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈవిఎం, వివి ప్యాట్‌ల ద్వారా ప్రతి ఒక్కరికి ఓటు వేసి విధానంపై అవగాహన కల్పించాలని అధిఆకరులను సూచించారు. వివిధ ప్రాంతాల నుండి కలెక్టరేట్‌కు వచ్చే ప్రజలకు ఓటు వేసే విధానంపై అవగాహన కల్పించి వారి సందేహాలను నివృత్తి చేయాలని సిబ్బందికి సూచించారు. ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలోని ఓటర్లకు ఓటు వేయడం ఎలా అనే అంశంపై విస్తృత అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ప్రతి ఓటరు పోర్టల్‌లో తమ ఎపిక్ నంబర్‌ను ఎంటర్ చేసి వివరాలను పరిశీలించుకోవాలని ఈ సందర్భంగా ఆయన అన్నారు.

## ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలకు డాక్టర్ కె.ఐలయ్య బదిలీ

**ఎడ్యుకేషన్ కేయూ, జూలై 20 ప్రభాతవార్త :**
కేయూ సోషియాలజీ విభాగాధిపతి విభాగ సహ ఆచార్యులు డాక్టర్ కె.ఐలయ్యను తిరిగి ఉత్తర్వులు వచ్చే వరకు పొడిగిస్తూ రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాసరావు ఉత్తర్వులు జారీచేశారు. డాక్టర్ కె.ఐలయ్యను యూనివర్శిటీ పీజీ కళాశాల ఖమ్మం నుంచి యూనివర్శిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలకు బదిలీచేస్తూ ఉత్తర్వులు జారీచేశారు.

## బీజేపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి అరెస్టు ప్రభుత్వానికి సిగ్గు చేటు



**రాయపర్తి, జులై 20, ప్రభాతవార్త**
బాట సింగారంలో నిలిచిపోయిన డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు పరిశీలనకు వెళ్తున్న బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డిని అధికార మదంతో పోలీసులు అత్యుచ్చాహంతో అక్కడికి వెళ్లకుండా అడ్డగించి అరెస్టు చేయడం రాష్ట్ర ప్రభుత్వానికి సిగ్గు చేటు అని బిజెపి రాయపర్తి మండల అధ్యక్షులు వడ్లకొండ రవిగౌడ్ అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్రమంత్రిగా ఉన్న బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి పర్యటనకు అడ్డుకోవడం నిజాం నియంత పాలన లాగే రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందని మండిపడ్డారు. నిజంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్‌కు చిత్తశుద్ధి ఉంటే డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లను సందర్శించడానికి వెళ్తామంటే మీకు ఎందుకంత భయం అని అన్నారు. భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్రంలో రోజు రోజుకి బలపడుతుందన్నందుకు సీఎం కేసిఆర్ జీర్ణిఇంచుకోలేక మా నాయకులను కార్యకర్తలను అరెస్టులు చేస్తున్నారని కేంద్ర మంత్రి అని చూడకుండా మూర్కత్వంతో విచక్షణ రహితంగా అరెస్టు చేయడం అప్రజాస్వామికం అని అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో ఇలాంటి నిరంకుశ పాలన లేదన్నారు. రాభోయే మూడు మూడు మాసాలలో తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ అధికారం వచ్చేది తధ్యమని తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి అర్హులందరికి ప్రధానమంత్రి అవాస్ యోజన క్రింద దేశవ్యాప్తంగా ఏవిధంగా నిర్మించామో అధికారంలోకి వచ్చాక తెలంగాణ వ్యాప్తంగా కూడా ప్రధానమంత్రి అవాస్ యోజన కింద అందరికి తప్పకుండా ఇల్లు నిర్మించి ఇస్తామని ప్రధానమంత్రి నరేంద్రమోడి సంకల్పమని అన్నారు. ప్రజలు ఎవరు అధైర్యపడోద్దు అని అన్నారు.

## జిల్లా అదనపు కలెక్టర్‌గా సీహెచ్ మహేందర్‌జీ



**ప్రభాతవార్త- హన్మకొండ:**
జిల్లా అదనపు కలెక్టర్‌గా సీహెచ్ మహేందర్‌జీ అదనపు కలెక్టర్ సంధ్యారాణి నుండి బాధ్యతలు స్వీకరించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని తన చాంబర్‌కు చేరుకొని బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు అదనపు కలెక్టర్‌కు స్వాగతం పలికి పరిచయం చేసుకున్నారు.

## విద్యా సంస్థలకు రెండు రోజులు సెలవు

**ప్రభాతవార్త- హన్మకొండ:**
భారీ వర్షాల కారణంగా తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని విద్యాసంస్థలకు రెండు రోజుల సెలవులు ప్రకటిస్తూ విద్యాశాఖ నిర్ణయం తీసుకుంది. సీఎం కేసిఆర్ ఆదేశాల మేరకు అన్ని విద్యాసంస్థలకు గురువారం శుక్రవారం సెలవులు ప్రకటించాలని విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి వెల్లడించారు.

## రైతు నిరసన కార్యక్రమాలు వారం వాయిదా

**ప్రభాతవార్త- హన్మకొండ:**
కాంగ్రెస్ పార్టీ మూడు గంటల కరెంటు విధానానికి చేపట్టిన నిరసన కార్యక్రమాలు రాష్ట్రంలో భారీగా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో వారం పాటు వాయిదా వేయాలని బిఆర్ఎస్ పార్టీ నిర్ణయం తీసుకున్నది ఈ మేరకు భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కే.తారకరామరావు ఒక ప్రకటన విడుదల చేశారు. వర్షాలు తగ్గుముఖం పట్టిన తర్వాత రైతులందరికీ కలుపుకొని కాంగ్రెస్ పార్టీ మూడు గంటల ఉచిత విద్యుత్ విధానాన్ని ఎండగట్టేలా నిరసన కార్యక్రమాలను పార్టీ కొనసాగుతుందని తెలిపారు. రైతులకు ఈ వారం రోజుల పాటు అండగా ఉండాలని భారత రాష్ట్ర సమితి కార్పొరేటర్లకు కేటిఆర్ కోరారు.

# ఎస్సీ గర్ల్స్ హాస్టల్ నిర్మాణం పనులు చేపట్టాలి

నర్సంపేట, జులై 20, ప్రభాతవార్త

నర్సంపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పక్కన ఉన్న ఎస్సీ గర్ల్స్ హాస్టల్ నిర్మాణం పనులు చేపట్టాలని నెక్కొండ ఎస్సీ బాయ్స్‌కి ప్రీమెటిక్ హాస్టల్‌ను కళాశాల హాస్టల్‌గా ప్రమోట్ చేయాలని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డికి వినతిపత్రం అందించారు. సమస్యలపై స్పందించి ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి సంబంధిత ఏఎస్‌డబ్ల్యూవో వెంకట్‌రెడ్డితో విద్యార్థినిలకు ఎలాంటి సమస్య కలగకుండా ఉండేవిధంగా చూడగలరని ఫోన్లో ఆదేశించారు. ఈ సందర్భంగా బొట్ల నరేష్ మాట్లాడుతూ నర్సంపేట పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ పక్కన ఉన్న ఎస్సీ గర్ల్స్ హాస్టల్ పూర్తిగా దెబ్బతినడం వలనల గత రెండు నాలుగు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాల వలన రూమ్‌లోకి నీరు చేయడం వలన విద్యార్థులు తీవ్ర ఇబ్బంది పడుతూ కాలం వెల్లదీసే పరిస్థితి నెలకొందన్నారు. వర్షం పడటం వలన విద్యార్థులపై పేచ్చిలు, పడుతున్నాయి. హాస్టల్ ఆవరణంలోకి పాములు తేలు తరుచుగా రావడం వలన భయం గుప్పెట్లో ఉంటూ కాలం వెల్లదీసే పరిస్థితి నెలకొంది. నెక్కొండ మండలంలోని ఎస్సీ బాయ్స్ హాస్టల్ విద్యార్థులు లేరనే నేపథ్యంలో హాస్టల్ క్లోచ్ చేయడం జరిగిందన్నారు. అట్టి హాస్టల్లో కళాశాల హాస్టల్స్ ప్రమోట్ చేయాలని కోరారు. అదేవిధంగా నర్సంపేట డివిజన్లోని అన్ని గురుకుల పాఠశాల



కళాశాలకు, కళాశాల హాస్టల్ సొంత భవనాలు ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎఫ్‌డీఎస్ జిల్లా సహాయకార్యదర్శి మార్త నాగరాజ్, ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్జివ పైసా గణేష్, గర్ట్‌న్స హాస్టల్ విద్యార్థిని మౌనిక కావ్య, ప్రియాంక, సునీత, భాగ్యశ్రీ, వాణి, ప్రవళిక, మధుప్రియ తదితరులు పాల్గొన్నారు.

# గురిజాల హైలెవల్ బ్రిడ్జి ఇంకెప్పుడు నిర్మిస్తారు..?

**- ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసిన గురిజాల ఉద్యోగుల ఐక్యవేదిక**

నర్సంపేట, జులై 20, ప్రభాతవార్త

గత మూడు రోజుల నుండి రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలకు నర్సంపేట మండలం గురిజాల గ్రామంలోనున్న పెద్దంచెరువు పూర్తిగా నిండి మత్తడి పోస్తుందని, లోవెవల్ వంతెనపై నుండి వరద ఉదృతంగా ప్రవహించి ప్రమాదాలు జరిగే అవకాశాలున్నాయని, దాని స్థానంలో హైలెవల్ బ్రిడ్జి మంజూరు అయినప్పటికి ఇంకెప్పుడు పనులు ప్రారంభిస్తారని గురిజాల ఉద్యోగుల ఐక్యవేదిక ఉద్యోగుల ఐక్యవేదిక అధ్యక్షులు గొలనకొండ వేణు, ప్రధాన కార్యదర్శి చక్క రాజేందర్‌గౌడ్, గురువారం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మహేశ్వరం క్రాస్ నుండి



గురిజాల గ్రామ వరకు రెండు వరుసల తారు రోడ్డు పనులు పూర్తి చేసి పెద్దం చెరువు హైలెవల్ బ్రిడ్జి నులు మాత్రం ఎందుకు ప్రారంభించడం లేదని వారు ప్రభుత్వానికి గుర్తు చేశారు. గతంలో ఇదే వంతెన మీదుగా వరద ఉదృతి కారణంగా గిరిజాల గ్రామానికి చెందిన గడ్డం అనిల్ అనే యువకుడు మృత్యువాత పడ్డారని, లింగాపురం గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు వరద తీవ్రతకు కొట్టుకొని పోతుంటే గ్రామ ప్రజలు కాపాడారని వారన్నారు. వంత నను పద్నాలుగా క్యూబిక్ మీటర్ల కాంక్రీట్‌తో సుమారు లక్ష ఇరవై వేల రూపాయలతో ఉద్యోగుల ఐక్యవేదిక సహకారంతో తాత్కాలిక మరమ్మత్తు చేయించామని వారు గుర్తు చేశారు. గురిజాల గ్రామానికి చుట్టు పక్కలనున్న ఆరు గ్రామాల ప్రజలు నిత్యం ఈ లోలెవల్ వంతెన ద్వారా నర్సంపేట పట్టణానికి రాకపోకలు సాగిస్తారన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో గురిజాల గ్రామంలోనే మొట్టమొదటి సారిగా సీఎం కేసిఆర్ పల్లె నిద్ర చేశారని ఇప్పటికైనా ప్రభుత్వం దృష్టి సారించి గురిజాల హైలెవల్ బ్రిడ్జి పనులు ప్రారంభించి ఆరు గ్రామాల ప్రజలకు ప్రమదాల నుండి కాపాడాల్సిందిగా వేణు, రాజేందర్‌గౌడ్ ప్రభుత్వాన్ని అభ్యర్థించారు.

# మరణించిన కార్యకర్తల కుటుంబాలకు అండగా బిఆర్ఎస్ పార్టీ

**- ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి**



నర్సంపేట, జులై 20, ప్రభాతవార్త

ప్రమాదవశాత్తు మరణించిన కార్యకర్తల కుటుంబాలకు ఆదుకోవడానికి బిఆర్ఎస్ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుదని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. నర్సంపేట నియోజకవర్గంలో వివిధ కారణాల చేత ప్రమాదవశాత్తు మరణించిన ఇద్దరు కార్యాకర్తల కుటుంబాలకు రూ. 4లక్షల ఒక్కొక్కరికి రూ. 2లక్షల చొప్పున విలువైన ప్రమాదబీమా చెక్కును నేడు క్యాంపు కార్యాలయం నందు బాదితులలకు అందజేశారు. అందులో భాగంగా ఖానాపురం మండలం వేపచెట్టుతండా గ్రామానికి చెందిన గుగులోతు బిక్షపతికి అదేవిధంగా నెక్కొండ మండలం నాగారం గ్రామానికి చెందిన కోటగిరి సుభాష్‌కు ప్రమాదవశాత్తు మరణించగా బిఆర్ఎస్ పార్టీ ద్వారా మంజూరైన రూ. 2లక్షల చెక్కును వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత మండలాల ఎంపిపిలు, జడ్పిటిసిలు, మండల పార్టీ అధ్యక్షులు ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, పిఎసిఎస్ చైర్మన్లు, క్లస్టర్ బాధ్యులు, పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.


## ఎడ తెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలు



చెన్నారావుపేట, జులై 20, ప్రభాతవార్త

గత మూడు రోజుల నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలతో మండలంలో వాగులు వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి. ఈ ఏడాది వర్షాకాలంలో అడుప దడుప వర్షాలు కురియగా అల్పపీడన ప్రభావంతో వర్షాలు కురుస్తున్నాయి. ఇప్పటికే మండలంలోని పలు చెరువులు, కుంటలు వలుగు పోస్తుండగా మరికొన్ని చెరువులు నిండుకొని మత్తడికి సమీపిస్తున్నాయి. వీటితో పాటే వాగులు వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి. చెన్నారావుపేట గ్రామ సమీపం గుండా వెళుతున్న పాఖాల వట్టెవాగు ఉదృతంగా ప్రవహిస్తుంది. దీంతో జలాశయాలు నిండుకుండలా మారాయి. కాగా ఎట్టకేలకు భారీ వర్షాలు కురియడంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే ఆరుతడి పంటలు సాగు చేయగా ఇకపై రైతులు వరినాట్లకు సిద్ధం కానున్నారు. కాగా కురిసిన భారీ వర్షాలతో మండలంలోని జల్లితండాల్లో బోడస్వాతి పెంకుటిల్లు గోడలు నేలమట్టం అయ్యాయి. బాదిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలనికోరుతున్నారు.

## దంచికొడుతున్న వర్షాలు ప్రధాన చెరువుల్లోకి వరద ప్రవాహం



నర్సంపేట, జులై 20, ప్రభాతవార్త

రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు నర్సంపేట డివిజన్‌లో ప్రధాన చెరువులకు వరద ప్రవాహం పోటెత్తగా చెరువులు, కుంటలు నిండుకున్నాయి. పాఖాల సరస్సు పూర్తి స్థాయి నీటి మట్టం 13 ఫీట్లు కాగా ప్రస్తుతం 18 ఫీట్లకు చేరుకుంది. మాదన్నపేట చెరువు నీటి మట్టం 17 ఫీట్లు కాగా ఇప్పటికే 12 ఫీట్లు నీటి మట్టం దాటింది. అదేవిధంగా నల్లబెల్లి మండలంలోని రంగాయచెరువు పూర్తి స్థాయి నీటిమట్టం 17 ఫీట్లు కాగా ప్రస్తుత నీటిమట్టం 13 ఫీట్లకు చేరుకుంది. అదేవిధంగా డివిజన్‌లోని వాగులు వంకలు పొంగి పొర్లుతున్నాయి. పలు గ్రామాల మధ్యలో ఉన్న చిన్న చిన్న కల్వార్టులపై నీటి ప్రవాహం పోతుండటంతో రాకపోకలు నిలిచిపోయాయి.




## నూతన ఆర్డీవోకు శుభాకాంక్షలు తెలిపిన స్వచ్ఛంద సంస్థల బాధ్యులు



నర్సంపేట, జులై 20, ప్రభాతవార్త

నర్సంపేట పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయంలో నూతనంగా బదిలీపై వచ్చి విధుల్లో చేరిన ఆర్డీవో కే.కృష్ణవేణిని నర్సంపేట తెలంగాణ స్వచ్ఛంద సంస్థల సమాఖ్య ఆధ్వర్యంలో వివిధ స్వచ్ఛంద సంస్థల బాధ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా నర్సంపేట డివిజన్‌లో స్వచ్ఛంద సేవా కార్యక్రమాల నిర్వహణకు తమ వంతు పూర్తి సహాయ సహకారాలు అందించాలని వారిని స్వచ్ఛంద సంస్థల బాధ్యులు కోరారు. ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరవేయడంలో తమ వంతు పాత్ర నిర్వహిస్తున్న సమాజ సేవకులకు ఎల్లప్పుడు తన వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని నూతన ఆర్డీవో కృష్ణవేణి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థల సమాఖ్య అద్యక్షులు, ప్రతిభ సంస్థ నిర్వాహకులు గిరిగాని సుదర్శన్‌గౌడ్, స్వయంకృషి సంస్థ నిర్వాహకులు బెజ్జంకి ప్రభాకర్, సేవా సంస్థ ప్రతినిధి బోయిని వెంకటస్వామి, ఏంఎస్ఆర్ సంస్థ నిర్వాహకులు ఎర్రబోయిన రాజశేఖర్, వినియోగదారుల మండలి ప్రతినిధులు, నాగెల్లి సారంగంగౌడ్, రాజోజు రవీందర్, స్వేచ్ఛశ్రీ సంస్థ నిర్వాహకురాలు మైస వసంతకుమారీ, సునీత, ఛాయా సంస్థ నిర్వాహకులు కోట డేవిడ్, లీడ్ సంస్థ నిర్వాహకులు కాసుల రవికుమార్, కాసుల వెంకటాచారి, పిట్టల సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## వర్షాలు పడుతున్నందున అందరు అప్రమత్తంగా ఉండాలి

**- నర్సంపేట, సిఐ పులి రమేష్**



నర్సంపేట, జులై 20, ప్రభాతవార్త

వర్షాలు పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ చెబుతున్నందున రైతులు, ప్రజలు అందరు అప్రమత్తంగా ఉండాలని నర్సంపేట సిఐ పులి రమేష్‌గౌడ్ అన్నారు. రైతు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్స్, విద్యుత్‌వైర్లు ముట్టుకోవద్దని వర్షం పడడంతో చిన్న పిల్లలు సరదాగా ఆట ఆడడానికి బయటకు వెళ్తుంటారు. తల్లిదండ్రులు పిల్లలను గమనిస్తూ ఉండాలి చెరువులలో చేపలు పట్టే వారు జాగ్రత్తగా ఉండాలని వాహనదారులు వెళ్లే క్రమంలో స్లీప్ అయ్యే అవకాశము ఉంటుంది. కావున హెల్మెట్ తతప్పకుండా దరించాలన్నారు. అలాగే రోడ్డుపై లోతట్లు వాటర్ ఉన్న దాటే క్రమంలో ఒక్కసారి ఒక కర్రతో లోతు చూసిన తర్వాతే వాహన దారులు వెళ్లాలి. ఉరుములు, మెరుపులు వచ్చే క్రమంలో చెట్ల వద్ద రైతులు, నిలుచోవద్దు. గ్రామాలలో పాత ఇళ్లు, కూలిపోయే దశలో ఇల్లు ఉన్నవారు జాగ్రత్తగా ఉండలన్నారు. ఏమైనా ఇబ్బందులు తలెత్తితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.

## బిఆర్ఎస్ నుండి దొంతి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిక



నర్సంపేట, జులై 20, ప్రభాతవార్త

ఉమ్మడి మహేశ్వరం రాములునాయక్‌తండా, గ్రామ పంచాయతీలో బిఆర్ఎస్ నుండి సుమారు 20 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో పెద్దలు, ఏఐసిసి సభ్యులు నర్సంపేట మాజీ శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో సొసైటి డైరెక్టర్ గుజ్జుల మాధవరెడ్డి, సొసైటి డైరెక్టర్ బొబ్బల రమణారెడ్డి, సొసైటి డైరెక్టర్ బైరి జనార్ధన్‌రెడ్డి, మహేశ్వరం సర్పంచ్ మాడుగుల నిరంజన్‌రెడ్డి, రాములుతండా గ్రామ పార్టీ అధ్యక్షులు మత్రు రాథోడ్, ఏపూరి శ్రీనివాస్‌రెడ్డి, వీరమల్ల సంజీవరెడ్డి, పుల్లుగల రాజిరెడ్డి, బొమ్మగాని వెంకటయ్య, భద్రునాయక్, కళ్యాణ్, మండల ఎస్టీ సెల్ నాయకులు యాకుబ్, వీరుతండా ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఐ యామ్ స్టాండింగ్ బిసైడ్ ది ట్రీ

## సింగరకుంటపల్లి స్కూల్‌లో ప్రాక్టికల్ బోధన
## ఉపాధ్యాయుడి నిబద్ధతతకు అవార్డుల పంట
## విద్యాశాఖలో ఉపాధ్యాయుడు చందర్ మార్క్






**ములుగు, జూలై 20, ప్రభాతవార్త :**
ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని సింగరకుంట పల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడు బానోతు చందర్ విద్యార్థులకు ఎంతో నిబద్ధతతో బోధిస్తున్నాడు. పాఠశాల విద్యార్థులకు ప్రధానంగా ప్రత్యక్ష అనుభవం ద్వారా బోధన చేస్తుండటంతో ఎంతో ఆసక్తితో నేర్చుకుంటున్నారు. గతంలో ఈ పాఠశాలలో జీరో స్ట్రెంత్ ఉండటంతో పాఠశాల మూతపడింది. ములుగు మండలంలోని పత్తిపల్లి గ్రామానికి చెందిన బానోతు చందర్ సార్ 2018, జూలై 11 లో జరిగిన సాధారణ బదిలీల్లో ములుగు మండలం కొడిశలకుంట నుండి వెంకటాపూర్ మండలంలోని సింగరకుంట పల్లి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విధుల్లో చేరారు. ఇంటింటికి తిరిగి విద్యార్థుల సర్వే చేసుకుంటూ వారి తల్లిదండ్రులను కలువగా వారు ఇంగ్లీషు మీడియంలో బోధిస్తే తమ పిల్లలను పంపిస్తామని అనడంతో చందర్ సార్ అప్పటి నుండి ఇంగ్లీషు మీడియంలో బోధన చేస్తానని హామి ఇవ్వడంతో విద్యార్థులను తల్లిదండ్రులు పంపించారు. మొదటి సంవత్సరం 16 మంది విద్యార్థులు చేరగా రెండువ సంవత్సరం 21 మంది మూడవ సంవత్సరం 26, ఆ తరువాత సంవత్సరం 32 మంది విద్యార్థులు పాఠశాలో నమోదయ్యారు. ఉపాధ్యాయుడికి ఉన్న సాంకేతిక విజ్ఞానంతో మొదటి నుండి విద్యార్థులకు వినూత్న రీతిలో డిజిటల్ బోధన చేస్తున్నారు. ప్రతి వేసవి కాలంలో విద్యార్థులకు వాట్సాప్ బోధన చేస్తూ విద్యార్థులను మరింత విజ్ఞానవంతులుగా తీర్చిదిద్దారు. పాఠశాలలో గ్రామానికి చెందిన కేతావత్ రాజేందర్, మీఫ్ ఫౌండేషన్ దాతల నుండి రెండు కంప్యూటర్లు సేకరించి కంప్యూటర్ ద్వారా కూడా విద్యార్థులకు బోధన చేయడంతో పాటు విద్యార్థులకు కంప్యూటర్ పరిజ్ఞానం అందించారు. వార్డు సభ్యురాలు మాలోతు సీతమ్మ రూ. 10 విలువగల బెంచీలను స్వచ ్ఛందగా అందజేశారు. ఇదే గ్రామానికి చెందిన రిటైర్డు గెజిటెడ్ హెడ్మాష్టర్ రవీందర్ రెడ్డి విద్యార్థులకు రూ. 5 వేలు స్పోర్ట్స్ మెటీరియల్ ఇప్పించారు. అంతటితో ఆగక ప్రతి సంవత్సరం జెండా వందనం సందర్భంగా నిర్వహించే ఆటల పోటీలకు రూ. 2 వేలు విలువ చేసే బహుమతులు అందజేస్తున్నారు. గత సంవత్సరం పాఠశాల నిర్వహణను రాష్ట్ర స్థాయి ఎస్ఆర్‌జీ ఏవిఎన్ చార్యులు సందర్శించి పాఠశాల నిర్వహణ పట్ల సంతృప్తిని వ్యక్తం చేసి అభినందించారు. జిల్లా విద్యాశాఖ జి. పాణిని పాఠశాలను సందర్శించడంతో పాటు తమను ప్రోత్సహించే వారని, అలాగే క్వాలిటీ కో ఆర్డినేటర్ బద్దం సుదర్శన్, ఎంఈఓ సామల శ్రీనివాస్ పాఠశాలకు వచ్చి ఉపాధ్యాయుడి పనితీరును అభినందించారు. చందర్ సార్ పనిచేసినప్పటి నుండి ఇప్పటి వరకు 13 మంది విద్యార్థులు వివిధ గురుకుల పాఠశాలల్లో సీట్లు సాధించి చదువుకుంటున్నారు. తాను చేసిన కృషికి 2021 లో జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు ఇచ్చి గౌరవించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన దశాబ్ది ఉత్సవాల్లో సైతం

## కురుస్తున్న వర్షాలతో పాఠశాల్లో చేరిన వరద నీరు



**ములుగు, జూలై 20, ప్రభాతవార్త :**
గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా ములుగు జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లోని ఆవరణల్లోకి వరద నీరు వచ్చి చేరుతుంది. ఈ వరద నీటి కారణంగా ఆయా పాఠశాలల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ములుగు జిల్లాలోని 9 మండలాల్లో ఉన్న మెజార్టీ స్కూళ్లలో తెలంగాణ ప్రభుత్వం మన ఊరు మన బడి కార్యక్రమంలో పలు అభివృద్ధి పనులు చేపడుతుంది. అయితే చాలా చోట్ల గ్రామాల్లో డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడంతో పాఠశాల ఆవరణలోకి వచ్చిన నీరు బయటకు పోయే పరిస్థితి లేదు. పాఠశాల ఆవరణలోకి వచ్చిన నీటిని బయటికి పంపించాలంటే పాఠశాలల చుట్టు ఉన్న ఇంటి యజమానులు ఆ నీటిని మా వైపు రావద్దని అడ్డుకుంటున్నారు. దీనితో కొన్ని గ్రామాల్లో పాఠశాల ఉపాధ్యాయులకు, గ్రామస్థులకు ఘర్షణ వాతావరణం నెలకొంటుంది. మీ పిల్లలు చదువుతున్న పాఠశాలలో వచ్చి చేరే నీటిని ఆవరణ నుండి బయటికి పంపించాలంటే అడ్డుకుంటున్నారేంటని ఉపాధ్యాయులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు జిల్లాలలోని ఎక్కడైతే ఇలాంటి పరిస్థితి ఉందో గుర్తించి సమస్యను పరిష్కరించాలని పలువురు కోరుతున్నారు.

## జాతీయ రహదారిపైకి నీరు

**వాజేడు, ప్రభాతవార్త :**


గోదావరి అంతకంతకు పెరుగతుండడంతో ములుగు జిల్లా వాజేడు మండలం పరిధిలోని ఛత్తీస్‌ఘడ్ సరిహద్దు ప్రాంతమైన టేకులగూడెం గ్రామం వద్ద 163వ జాతీయ రహదారిపైకి గోదావరి నీరు చేరడంతో జాతీయ రహదారి నీట మునిగి అంతరాష్ట్ర రాకపోకలకు అంతరాయం కలిగింది. ఈ జాతీయ రహదారి గుండా ఛత్తీస్‌ఘడ్, మహారాష్ట్ర తదితర ప్రాంతాలకువ ఆహనాల ద్వారా ప్రయాణికులు ప్రయాణం సాగిస్తూ ఉంటారు. ఈ అంతరాష్ట్ర రహదారి గోదావరి వరద ముంపునకు గురికావడంతో అటువైపుగా వెళ్ళే వాహనాలు నిలిచిపోయి రవాణా సౌకర్యం స్థంభించింది. కొంతమంది ప్రయాణికులు మోకాళ్ళ లోతు నీటిలో నడిచి వెళుతూ తమ ప్రయాణాన్ని కొనసాగిస్తున్నారు. గత ఏడాది కూడా పలుమార్లు ఈ జాతీయ రహదారి నీట మునిగి అంతరాష్ట్ర ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నప్పుడు ఈ సమస్య అధిగమించేందుకు అధికారులు ప్రయత్నం చేయకపోవడం దురదృష్టకరంగా భావిస్తున్నారు. అధికారుల అలసత్వం వలన ఈ ఏడాది కూడా ప్రయాణికులకు గోదావరి ముంపు కష్టాలు తప్పడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## మొద్దు నిద్రపోతున్న రాష్ట్ర ప్రభుత్వం
### -శిథిలా వ్యవస్థలో గుండ్లవాగు ప్రాజెక్టు తూములు
### -బిజేపీ నాయకుల సందర్శన



**గోవిందరావుపేట, ప్రభాతవార్త :**
మండలంలోని గుండల్వాగు ప్రాజెక్టు తూముల శిథిలావస్థలో ఉన్నాయని, తూముల ప్రాంతంతలో లాక్‌లపై భాగంలో వేసిన ఐరన్ షీట్ రేకులు తుప్పు పట్టి కూలిపోయే దశలో ఉన్నాయని, బిజేపీ మహబూబాబాద్ పార్లమెంట్ కో.కన్వీనర్ తక్కలపల్లి దేవేందర్‌రావు, ములుగు జిల్లా సహాయ కార్యదర్శి సాంబశివరెడ్డిలు అన్నారు. ఈ సందర్భంగా దేవేందర్‌రావు సాంబశివరెడ్డి మాట్లాఉతూ .. రాష్ట్ర ప్రభుత్వం మొద్దు నిద్రపోతుందని అన్నారు. కర్లపెల్లి గ్రామం శివారుగుండ్ల వాగుపై ఈ ప్రాజెక్టును నిర్మించారని పూర్తిగా మట్టి కట్టతో నిర్మింతం కావడంతో ప్రాజెక్టు ఉధృతికి గతంలో కట్ట తెగి భారీ నష్టం సంబవించిందని తరువాత ప్లాన్ మార్చి సీసీ కట్టడంతో నిర్మించారని అయినా ఇప్పటి వరకు పంట కాలువలు లేకపోవడం తైబంధీగా రెవెన్యూ పరిధిలోకి చేర్చకపోవడంతో, నీటి పారుదల శాఖ పూర్తిగా బాధ్యత రాహిత్యంతో వ్యవహరిస్తోందని, ఒక సిస్టం ప్రకారం నీటి వినియోగం లేకుండా పోయిందని, షట్టర్ రాడ్‌లు పూర్తిగా వంగిపోతున్నాయని, తలుపులకు వాడిన రేకు తుప్పుబట్టి తూట్లు బడి నీరు లీకేజీల రూపంలో బయటలకు వెళ్ళిపోతుందని అని, ఇప్పటికైనా నీటి పారుదల శాఖ అధికారులు కళ్ళు తెరిచి ప్రాజెక్టు పరస్థితిని అంచనా వేసి మరమ్మత్తులు వెంటనే చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## వరదల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం దోరణి -సీపీయం

**వాజేడు, ప్రభాతవార్త :**
గత సంవత్సరం వచ్చిన వరదలకు మండలంలోని ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారని ఇప్పటి వరకు వరద ముంపు పరిహారం ఇప్పటి వరకు పూర్తి స్థాయిలో ఇవ్వలేదని ఈ సంవత్సరం వచ్చే వరదలను ముందస్తుగా అంచనా వేయడంతో ప్రభుత్వం అదికారులు విఫలం అయ్యారని సీపీయం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం జగన్నాధపురంలోని వాజేడు, వెంకటాపురం మండలాల ముఖ్యనాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ .. ములుగు జిల్లా అధికారులు వరదలను అంచనా వేయడంలో విఫలం అయ్యారని, గత సంవత్సరం వరదలను దృష్టిలో ఉంచుకుని తగిన ప్రణాళిక రూపొందించడంలో ముందస్తు సమావేశం ఏర్పాటు చేయడంలో కూడా విఫలం అయ్యారని, అన్నారు. పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు సూడి కృష్ణారెడ్డి, జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకట్‌రడెడ్డి, నాయకులు బీరెడ్డి సాంబశివ, కొప్పుల రఘుపతి, వంక రాములు, గ్యానం వాసు, రత్నం, రాజేందర్, దేవయ్య, కుమ్మరి శ్రీను, చిట్టిబాబు, కట్ల చారీ, రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## కిషన్ రెడ్డి అరెస్టును నిరసిస్తూ ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం
### నియంత ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయి
### బిజెపి మండల అధ్యక్షులు భూక్య జవహర్ లాల్



**వెంకటాపూర్, జూలై 20, ప్రభాతవార్త :**
కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అరెస్టుకు నిరసగా వెంకటాపూర్ మండల కేంద్రంలోని తాళ్లపాడు సెంటర్‌లో బిజెపి వెంకటాపూర్ మండల అధ్యక్షులు భూక్య జవహర్ లాల్ ఆధ్వర్యంలో గురువారం రాష్ట్ర ప్రభుత్వం దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా భూక్య జవహర్ లాల్ మాట్లా్డుతూ నియంత పోకడలతో రా ష్ట్రాన్ని ఆగం చేస్తున్న సిఎం కేసిఆర్ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రంగారెడ్డి జిల్లా బాటసింగారంలో డబుల్ బెడ్‌రూం ఇళ్ల పరిశీలనకు వెళ్తున్న బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, ఎమ్మెల్యే ్య రఘునందన్ రావుల కాన్వాయ్‌ని అడ్డుకొని పోలీస్‌లు అక్రమంగా అరెస్టు చేయడాని ్న జవహర్ లాల్ తీవ్రంగా ఖండించారు. మంత్రి కిషన్ రెడ్డి, ఎమ్మెల్యే రఘునందన్ రావులను అరెస్టును బిజెపి కార్యకర్తలు ఆగ్రహంతో రాష్ట్ర ప్రభుత ్వం దిష్టిబొమ్మను దగ్ధం చేశారని ఆయన అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా కేసిఆర్ ప్రభుత్వం రాష్ట్రంలో వ్యవహరిస్తుందని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కుటుంబ పాలన కొనసాగుతుందని, రానున్న రోజుల్లో కేసిఆర్ పాలనకు ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని ఆయన అన్నారు. రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి పనుల్లో అవినీతి పేరుకుపోయిందని, కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలోను అదే జరిగిందని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన పనులను ప్రతిపక్షాలు పరిశీలించే పరిస్థితి రాష్ట్రంలో లేదని ఆయన విమర్శించారు. తప్పుడు హామీలతో ప్రజల్లోకి పోయి అధికారంలోకి వచ్చిన కేసిఆర్ మాటలను ప్రజలు నమ్మరని, రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని జవహర్‌లాల్ తెలిపారు. ఈ కార్య క్రమంలో బిజెపి సీనియర్ నాయకులు కారుపోతుల యాదగిరి, కారుపోతుల దేవెందర్, కాసర్ల సురేష్ కుమార్, శ్రీనివాస్, ధరంసోత్ ప్రేమ్ సింగ్, బోడ శ్రీను, నరేష్, వెంకటేశ్, పల్లెర్ల సతీష్, గువ్వ సాంబయ్య, తంగళ్లపల్లి శ్రీధర్, సాగర్ల వెంకటేశ్, అజ్మీర సోనా సింగ్, భూక్య కృపాన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ బూత్‌ల ఏర్పాట్లను పరిశీలించి తహసీల్దార్

**వెంకటాపూర్, జూలై 20, ప్రభాతవార్త :**
రానున్న అసెంబ్లీ ఎన్నికల కోసం ఏర్పాటు చేస్తున్న పోలింగ్ బూత్‌లను వెంకటాపూర్ తహసీల్దార్ మంజుల గురువారం పరిశీలించారు. వెంకటాపూర్ జడ్పీహెచ్‌ఎస్, ఎంపీపీఎస్ పాఠశాలల్లో పోలింగ్ బూత్‌లను ఏర్పాట్లను, అలాగే లింగాపూర్, జవహర్‌నగర్ తదితర గ్రామాలలోని పోలింగ్ బూతుల ఏర్పాట్లు, సౌకర్యాలను ఆమె పరిశీలించారు. ఆమె తో పాటు డిప్యూటి తహసీల్దార్ కిశోర్, బూత్ లెవల్ ఆఫీసర్‌లు ఉన్నారు.



# కిషన్ రెడ్డి అక్రమ అరెస్టను ఖండిస్తున్నాం

## కిసాన్ మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లాడి



**మామునూర్ జూలై20 ప్రభాతవార్త:**
వరంగల్ జిల్లా వర్ధన్నపేట నియోజకవర్గం 43వ డివిజన్ నాయుడు పెట్రోల్ పంపు నందు బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లాడి తిరుపతి రెడ్డి పత్రికా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ గురువారం కేంద్ర మంత్రివర్యులు రాష్ట్ర బిజెపి అధ్యక్షులు జి కిషన్ రెడ్డి బాట సింగారంలో డబల్ బెడ్ రూమ్ ఇండ్ల సందర్శన కోసం వెళ్లకుండా రాష్ట్ర ప్రభుత్వం అధికార దుర్వినియోగానికి పాల్పడి పోలీస్ యంత్రాంగాన్ని అడ్డుపెట్టుకొని అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షాలకు ప్రజల సమస్యలపై ప్రజాస్వామ్య బద్ధంగా పోరాడే హక్కును రాజ్యాంగం కల్పించింది. అదే రకంగా ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ కల్వకుంట్ల రాజ్యాంగాన్ని రాష్ట్రంలో అమలు చేస్తున్న కేసిఆర్‌కు రాబోవు రోజులలో తగిన బుద్ధి ప్రజలు చెప్తారు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేదవారికి కావలసిన ఇండ్లను నిర్మించి వాటిని పంపిణీ చేయకపోవడం హేయమైన చర్య, పైగ అరెస్టులు దీనిని భారతీయ జనతా పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నది అని అన్నారు. ఈ కార్యక్రమలో ఎస్సీ మోర్చ రాష్ట్ర అధికార ప్రతినిధి బన్న ప్రభాకర్, 43 డివిజన్ అధ్యక్షులు మల్లాడి రామ్ రెడ్డి, 43 డివిజన్ సోషల్ మీడియా ఇన్చార్జ్ తాళ్లపల్లి చంద్రశేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేను మర్యాద పూర్వకంగా కలిసిన మామూనూరు ఏసీపీ

**మామునూర్ జూలై20 ప్రభాతవార్త:**



ఖిలా వరంగల్ మండలం మామూనురు ఏసీపీగా నూతనంగా భాద్యతలు తీసుకున్న సతీష్ బాబు బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే ఏసీపీ సతీష్ బాబు కుశుభాకాంక్షలు తెలిపారు.

# రైతు సంక్షేమానికి పెద్దపీట

## జడ్పీ వైస్ ఛైర్మన్ గజ్జెల శ్రీరాములు

## పంట నష్టపరిహారం చెక్కుల పంపిణీ

**ఐనవోలు,ప్రభాతవార్త**
రైతు సంక్షేమానికి సీఎం కేసీఆర్ పెద్దపీట వేస్తున్నారని జడ్పీ వైస్ చైర్మన్ గజ్జెల శ్రీరాములు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని రైతువేదికలో మండల వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో 2021-2022 సంవత్సరానికి మొక్కజొన్న పంట నష్టపరిహారం చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.మండల రైతుబంధు సమితి కో-ఆ ర్డినేటర్ మునిగాల సమ్మయ్య అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జడ్పీ వైస్ చైర్మన్ గజ్జెల శ్రీరాములు హాజరై ఐనవోలు,కొండపర్తి క్లస్టర్ పరిధిలో గల 95మంది రైతులకు రూ.3,28320 విలువ గల చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడారు.ఈ కార్యక్రమంలో జడ్పీ కో-ఆప్షన్‌మెంబర్ ఉస్మాన్‌అలీ, మల్లన్న ఆలయ చైర్మన్ మజ్జిగ జైపాల్, ఏవో అడప కవిత, ఎంపీటీసీ కద్దూరి రాజు, ఉప సర్పంచ్ అడ్డగుడి సతీష్, దర్గా సొసైటీ వైస్ మాదాసు బాబు, రైతుబంధు కో-ఆర్డినేటర్లు బైరి వెంకటయ్య,చెవ్వ రాజారాం,ఆత్మ డైరెక్టర్ కట్కూరి రాజు,మండల పార్టీ అధ్యక్షుడు శంకర్‌రెడ్డి, ప్రధానకార్యదర్శి బుర్ర రాజశేఖర్‌గౌడ్,సొసైటీ డైరెక్టర్ వడిచర్ల శ్రీనివాస్, ఏఈవోలు అరుణ ‍, హేన, అనుష తదితరులు పాల్గొన్నారు.



# అదనపు కలెక్టర్‌ను కలిసిన టిజివో నాయకులు

## టిజివో ఉమ్మడిజిల్లా కోఆర్డినేటర్ ఎన్నమనేని జగన్‌మోహన్ రావు



**వరంగల్ జూలై20 ప్రభాతవార్త:**
హన్మకోండ నూతన అదనపు కలెక్టర్ చీమలపాటి మహెందర్‌జీ ని గెజిటెడ్ అధికారుల సంఘం నేతలు టిజివో ఉమ్మడిజిల్లా కోఆర్డినేటర్ ఎన్నమనేని జగన్‌మోహన్ రావు ఆద్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ పూర్వ వరంగల్ జిల్లాలో కొడకండ్ల, మానుకోట, ములుగు, వరంగల్‌లో తహీశీల్దార్‌గా రెవెన్యూ డివిజనల్ అధికారిగా కలెక్టర్ కార్యాలయ పాలనాధికారిగా పలు హోదాల్లో పనిచేసి విశేష అనుభవాన్ని ప్రజల మన్నలను పొందిన అదికారిగా పేరు తెచ్చుకున్నారని అన్నారు. ప్రభుత్వాల నుండి పలుమార్లు ఉత్తమ అదికారిగా పురష్కారాలు అందుకున్నారని తాను పుట్టిపెరిగిన ఉన్నత విద్యాభ్యాసం చేసిన హన్మకొండ బౌగోళిక పరిస్థితులపై విశేష అవగాహన ఉన్న మహెందర్‌జీ ఆధ్వర్యంలో జిల్లాలో పరిపాలన మరింత పురోగమనం చెందాలని ఆకాంక్షించారు. టిజివో పక్షాన పరిపూర్ణ సహాయ సహాకారాలు ఉంటాయని ఈ సంధర్బంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిజివో వరంగల్ జిల్లా అధ్యక్షులు మరళీధర్ రెడ్డి, కార్యదర్శి డా.ప్రవీణ్ కుమార్, కోశాధికారి ఈగ వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు సురేశ్ కుమార్, అన్వర్, హుస్సేన్, రాజేశ్ కుమార్, మాధవ రెడ్డి, రవీంద్ర, అస్నాల శ్రీనివాస్, చంద్రశేఖర్, రఘుపతి రెడ్డి లు ఉన్నారు.

# ఎస్సైని మర్యాదపూర్వకంగా కలిసిన సొసైటీ ఛైర్మన్




**వరంగల్ జూలై20 ప్రభాతవార్త:**
ఐనవోలు మండల నూతన ఎస్సైగా బుధవారం బాధ్యతలు తీసుకున్న సంధర్బంగా సంగాల నవీణ్ కుమార్‌ను దర్గా సొసైటీ చైర్మన్ మాదాసి బాబు ఆద్వర్యంలో కట్కూరి రాజు, ఆత్మ కమిటీ డైరెక్టర్ మండల సమ్మిరెడ్డి, ఐనవోలు టెంపుల్ డైరెక్టర్ వడియాల భూపాల్ రెడ్డి, టెంపుల్ మాజీ డైరెక్టర్ పిట్ట సధీర్ కొండపర్తి గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షులు బర్గ శ్రావణ్, సోషల్ మీడియా కన్వీనర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణంతో బయట పడ్డ పాడిపశువలు

## కృతజ్ఞతులు తెలిపిన పాడిపశువల యజమాని

**వరంగల్ జూలై29 ప్రభాతవార్త:**
గ్రేటర్ వరంగల్ కార్పోరేషన్ కరెంట్ అదికారుల నిర్లక్ష్యంతో ఓ గేదె మృతి చెందగా మరో రెండు పాడి పశువులు తప్పించుకున్నాయని పాడి పశువులు యజమాని నీఇజ్గిరి రాజెందర్ తెలిపిన వివరాల ప్రకారం గురువారం 36వ డివిజన్ పరిధిలో తన పాడి పశువులను మేపడానికి వెల్తుండగా దారిలో ప్రమాదావాశాత్తుగా కరెంటు షాక్ తగలడంతో పాడి పశువులు ప్రమదానికి గురి అయ్యాయని అన్నారు. అందుబాటులో ఉన్న వరంగల్ జిల్లా బిజెపి ఐటి సోషల్ మీడియా కన్వీనర్ ఆడెపు వెంకటేశ్ తక్షణమే సంబందిత కరెంట్ అధికారులకు ఫోన్ చేసి కరెంటును నిలిపించ చేశాడు. అప్పటికే ఒక గెదె మృత్యువాత పడిందని ఒక ఆవు గదె ప్రాణాప్రాయం నుంచి తప్పించు కున్నాయని తెలిపారు. సకాలంలో స్పందించి మిగతా పాడి పశువులను కాపాడిన ఆడెపు వెంకటేశ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. విసయం తెలుసుకున్న స్ధానికులు ఆడెపు వెంకటేశ్‌ను అభినందించారు.



# పారిశుద్ధ్య పనులను పరిశీలించిన డీపీవో



**రాయపర్తి, జులై 20, ప్రభాతవార్త**
మండల కేంద్రంతో పాటు మండలంలోని కొండూరు గ్రామంలో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను గురువారం జిల్లా పంచాయతీ అధికారి కల్పన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలలో శానిటేషన్ పనులను చేపట్టాలని అన్నారు. ప్రజలను ఎలాంటి ఇబ్బందులు లకగకుండా పారిశుద్ధ్య పనులను చేపట్టాలని అన్నారు. ఆమె వెంట మండల పంచాయతీ అధికారి తుల రామ్మోహన్, సర్పంచ్‌లు గారె నర్సయ్య, కర్ర సరిత, రవీందర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి గుగులోతు అశోక్, రాజు పాల్గొన్నారు.

# లోతట్టు ప్రాంత వాసులకు ఉచిత వైద్య శిబిరం

## వర్షాకాలం రీత్య పేదలకు వైర్య సేవలు

## బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ బాబు



**వరంగల్ జూలై20 ప్రభాతవార్త:**
వరంగల్ తూర్పు నియోజకవర్గం 13వ డివిజన్ అధ్యక్షులు జన్ను సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో డాక్టర్ కేర్ హోమియోపతి వైద్యుల బృందంచే హెల్త్ కేర్ దేశాయిపేట మహారాజుల కాలనీలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముశ్య అతిథిగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ బాబు పాల్గొని స్థానిక ప్రజలకు కీళ్లనొప్పులు నడుపు నొప్పులు తదితర వ్యాధులపై ఉచితంగా చేపట్టే వైద్యుల సలహాలు తీసుకొని మందులు అందజేశారు. వర్షాకాలం కారణంగా సీజనల్ వ్యాధులు ప్రభరిల్లే ప్రమాదం ఉందని వైద్యుల సలహాలతో వైద్యం చేయించు కొవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బైరి శ్యాంసుందర్, ఆడెపు వెంకటేష్, ఒంటెల ప్రసాద్, కేశెట్టి భాస్కర్ పాల్గొన్నారు.

# డప్పు చెప్పు పెన్షన్ హామీని కేసీఆర్ అమలు చేయాలి

## ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు వంగపల్లి

**భీమదేవరపల్లి జూలై20 ప్రభాతవార్త:**
తెలంగాణలో ఉప్పు చెప్పు పెన్షన్ హామీని కెసిఆర్ అమలు చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు వంగపల్లి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు అంబాల చక్రపాణి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడుతూ కేసీఆర్ చేసిన సమగ్ర సర్వే వెంటనే విడుదల చేయాలని సర్వే ప్రకారం రాష్ట్రంలో మాదిగలు 25శాతం ఉన్నారని రాబోవు ఎన్నికల్లో తో పాటు వివిధ రాజకీయ పార్టీలు 13 అసెంబ్లీ స్థానాలకు రెండు ఎంపీ స్థానాలకు మాదిగలకు రెజర్వేషన్ అమలు చేయాలని అన్నారు. రాష్ట్రంలో ప్రతి నియోజకవర్గానికి ఐదువేల ఎస్సీ లకు దళిత బందు తో పాటు ఎస్సీ ఎస్టీలకు మూడు లక్షలు కాకుండా పది లక్షలు ఇంటీ నిర్మాణానికి ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు. గతంలో ప్రకటించిన ప్రతి దళితుడికి మూడు ఎకరాల భూమి ని పంచాలని అదేవిధంగా శీతకాల పార్లమెంట్ సమావేశాల్లో ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడిన టిఆర్ఎస్ ఎంపీలు దేశవ్యాప్తంగా మాదిగల రిజర్వేషన్ కోసం పోరాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాష్ట్ర కోర్ కమీటీ సభ్యులు కేదాసిమోహన్, హనుమకొండ జిల్లా అధ్యక్షులు ఇల్లందుల రాజేష్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి విజయ్, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షులు సాతూరి కోమల, మండల అధ్యక్షులు కొమ్ముల నగేష్ మండల అధికార ప్రతినిధి కొమ్ముల రవీందర్ తదితర మండల ఎమ్మార్పీఎస్ నాయకుల పాల్గొన్నారు.




# నగరంలో శిథిలావస్థకు చేరుకున్న ఇండ్లకు బల్దియా నోటీసులు

## నోటీసులతో సరిపెట్టిన అధికారులు సతమతమవుతున్న సిబ్బంది

## నోటీసులు జారీ చేసిన పట్టించుకోని యజమానులు

## ఫైరవీలే తప్ప చొరవ చూపని స్థానిక కార్పొరేటర్లు

ప్రభాతవార్త– పోచమ్మమైదాన్:
ఇటీవల వార్తా పత్రికల్లో ప్రచురించిన శిథిలావస్థకు చేరుకున్న భవనాలు పాత భవనాలను కొత్త రంగులు కథనానికి స్పందించిన బల్దియా అధికారులు హుటాహుటిన నగరంలోని శిథిలావస్థకు చేరుకున్న ఇండ్ల యజమానులకు బల్దియా కమీషనర్ ఆదేశాల మేరకు నోటీసులు జారీ చేశారు. నోటీసులు అందుకున్న యజమానులు మాత్రం వాటిని ఏమాత్రం పట్టించుకోకుండా ఇప్పటికే ఇప్పుడు ఇండ్లు కూల్చి వేసుకొని కొత్తగా ఇండ్లు నిర్మించుకోవడం అంటే అయ్యే పనేనా లక్షల రూపాయలతో పర్మిషన్లు ఇదే కాన నిర్మాణ వ్యయంతో అధికంగా పెరిగిన ధరలతో ఇబ్బందులు అంతేకాకుండా కొంత మంది స్థానిక కార్పొరేటర్ల నుండి అధికారులు వరకు ముడుపులు చెల్లించాలని వారు కొత్తదారులకు తెరతీస్తున్నారు. ఇందులో భాగంగానే కొంత మంది స్థానిక కార్పొరేటర్లతో అధికారులకు ఫైరవీలు చేసుకొంటూ యజమానులను మరమ్మత్తులు చేసుకొని అనంతరం కొత్తగా రంగులు వేసుకోమని ఉచిత సలహాలు ఇస్తున్నారంటూ స్థానికంగా వాదనలు మున్సిపల్ సిబ్బంది మధ్య గుసగుసలు వినబడుతున్నాయి. ఇలాగైతే ఇండ్లు యజమానుల దగ్గరికి వెళ్లలేక మున్సిపల్ సిబ్బంది ఫైరవీలు తాళలేక అధికారులకు చెప్పుకోలేక మధ్యలో నలిగిపోతున్నామని కొంత మంది మల్దియా సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా జేపిఎన్‌రోడ్డు వెల్లం బజార్, బండి బజార్ గిర్మాజిపేట, పోచమ్మమైదాన్, లక్ష్మీపురం ఎన్‌ఆర్‌నగర్, శివనగర్, నుండి కిలా వరంగల్ పరిధిలోని ప్రాంతాలు అలాగే హనుమకొండలోని మచిలీబజార్, కొత్తూరుజెండా, కుమార్‌పల్లి మార్కెట్, ట్రైసిటీలో దాదాపు మొత్తం 908 కాగా ఆయా ప్రాంతాల్లో వేందేళ్లకు చేరి ప్రమాద అంచులో శిథిలావస్థకు చేరుకున్న ఇండ్లు సుమారు 300లకు పైగా ఉన్నాయని ఇంజనీరింగ్, టౌన్‌ప్లానింగ్ అధికారులు తనిఖీలు చేసి గుర్తించి నిర్ధారించామని ఇటీవల వారికి నోటీసులు కూడా జారీ చేశామని వారు తెలిపారు. అయినప్పటికి అధికారులు నోటీసులు పంపించాలని కానీ బల్దియా సిబ్బంది యజమానుల దగ్గరికి వెళ్లగానే సదరు స్థానిక కార్పొరేటర్ల నుండి ఫోన్లు, నూతన ఇండ్ల నిర్మాణం, గురించి యజమానులతో వాగ్వివాదంతో పాటు అధికారుల ఒత్తిడి డివిజన్లోని స్థానికులతో కార్పొరేటర్ల సమన్వయం లేకపోవడం వల్ల క్రింది స్థాయి సిబ్బంది సతమతమవుతున్నారు. ఇప్పటికైనా బల్దియా కమీషనర్ ఆదేశాల ప్రకారం నగరంలోని ఆయా డివిజన్ల పరిధిలోని ఏసీపీ అధికారులు ఆర్‌వోలు సిబ్బంది పూర్తిస్థాయిలో శిథిలావస్థకు చేరుకున్న ఇండ్ల యజమానులకు అవగాహన కల్పించడం లేదా స్థానిక కార్పొరేట్ల చొరవ వారిని ఒప్పించడంతో పాటు పాత భవనాలు కూల్చి వేసి అదే స్థానంలో నూతనంగా నిర్మించుకునే వారికి బల్దియా ప్రత్యేక రాయితీలు ఇవ్వడం ద్వారా కొంత మంది యజమానులు ముందరికి వచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది..






GREATER WARANGAL MUNICIPAL CORPORATION
KASHIBUGGA CIRCLE-I

# వరద నీరు నిలవకుండా చర్యలు చేపట్టాలి

## బల్దియా కమీషనర్ షేక్ రిజ్వాన్ బాషా





ప్రభాతవార్త– పోచమ్మమైదాన్:
నగరంలో ఇటీవల కురుస్తున్న వర్షాల కారణంగా వర నీరు నిలవకుండా చర్యలు చేపట్టాలని బల్దియా కమీషనర్ షేక్ రిజ్వాన్‌బాషా అధికారులను ఆదేశించారు. గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల వల్ల క్షేత్రస్థాయి పరిస్థితులను తెలుసుకోవడానికి స్వయంగా కమీషనర్ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా అధికారులతో కలిసి హనుమకొండ పరిధిలోని ప్రాంతాలైన ఫాతిమా జంక్షన్, బాపూజీనగర్, సమ్మయ్యనగర్, గోపాల్ పూర్‌ఏరియా, వడ్డేపల్లి, కొత్తూరు ప్రాంతంలో గల బ్రిడ్జి, పరిమళ కాలనీ, పెద్దమ్మగడ్డ ప్రాంతాల్లో పర్యటించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చేపట్టాల్సిన చర్యల గురించి అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఫాతిమా జంక్షన్ వద్ద డ్రైన్ నిర్మాణానికి చర్యలు చేపట్టాలని బాపూజీనగర్ ప్రాంతంలోని హెచ్.పవి పెట్రోల్ పంపు ఆవరణంలో గల డ్రైనేజీని అస్తవ్యస్తంగా నిర్మించడం వల్ల చిన్న వర్గానికే సమీపంలో గల ఇళ్లలోకి నీరు చేరుతున్నదని అట్టి డ్రైనేజీని సవ్యంగా నిర్మించుకునేలా చూడాలని నిరినంచుకొని పక్షములో ట్రేడ్ లైసెన్స్ రద్దు చేయాలని కమీషనర్ ఆదేశించారు. వరద నివారణ చర్యల్లో భాగంగా వడ్డేపల్లి పరివాహక ప్రాంతాల్లో నీరు నిలవకుండా చూడాలని, 24/7 సిబ్బంది అందుబాటులో ఉండాలని, నీటి ప్రవాహానికి అడ్డుగా ఉన్న అక్రమణలను వెంటనే తొలగించాలని సమ్మయ్యనగర్ ప్రాంతంలో పాత సామాగ్రి దుకాణానికి ట్రేడ్ లైసెన్స్ ఉందో పరిశీలించాలని, ఇదే ప్రాంతంలో మొగిలిపోయిన పాత(ఇనుప) సామాగ్రికి వేలం పాల నిర్వహించాలని కమీషనర్ ఆదేశాలకు సూచించారు. నాల్గవ డివిజన్ లోటస్ కాలనీలో పర్యటించే క్రమంలో స్థానికంగా ఖాళీ ప్లాట్‌లలో నీరు నిలిచి ఉండడాన్ని గమనించిన కమీషనర్ సదరు యాజమాన్యలకు నోటీసులు జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బొంగు అశోక్, అదనపు కమీషనర్ రవీందర్‌యాదవ్, సిఎంహెచ్‌వో డా.రాజేష్, బయాలజిస్ట్ మాధవరెడ్డి, డిఎఫ్‌వో శంకర్‌లింగం, ఈఈలు రాజయ్య, సంజయ్‌కుమార్, డీఈలు, రవికుమార్, సంతోష్‌బాబు పాల్గొన్నారు.

# బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షురాలుగా సోమ లక్ష్మి

ప్రభాతవార్త– పోచమ్మమైదాన్:
బహుజన సమాజ్ పార్టీ వరంగల్ తూర్పు మహిళా కన్వీనర్గఆ పనిచేస్తున్న సోమ లక్ష్మి గత కొంతకాలంగా ప్రజలకు పార్టీకి చేస్తున్న సేవలను గుర్తించిన డా.ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ రాష్ట్ర మహిళా కమిటీ ఇచ్చిన రిపోర్ట్ ప్రకారంగా సోమలక్ష్మిని వరంగల్ జిల్లా మహిళా అధ్యక్షురాలుగా దవి ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా డా.ఆర్.ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు సోమలక్ష్మి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ తన సేవలను గుర్తించి రాష్ట్ర అధ్యక్షుల వారికి చేరవేసిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహిళ నాయకురాలు అనితారెడ్డి(అద్వకేట్), రాష్ట్ర మహిళా నాయకురాలు నర్రా నిర్మల, ఉత్తర



తెలంగాణ మహిళా ఇంచార్జి అఖినపెల్లి శిరీష, వరంగల్ జోనల్ మహిళా కన్వీనర్ కొల్లూరి రజిత, రాష్ట్ర కార్యదర్శులు మాదారపు రవికుమార్, దార్ల శివరాజ్, జిల్లా అధ్యక్షులు మంద శ్యామ్‌సుందర్, జిల్లా మహిళా కన్వీనర్ రాజేశ్వరి, జిల్లా ఉపాధ్యక్షులు పి.మల్లికార్జున్, తూర్పు ఇంచార్జి చిత్రపు పుస్పిత లయ, తూర్పు అధ్యక్షులు జన్ను భరత్, అలాగే నాకు సహకరించిన రాష్ట్ర, జిల్లా తూర్పు నాయకులకు, మండల మహిళా కన్వీనర్స్‌కు తూర్పు నియోజకవర్గ ప్రజలకు పేరు పేరున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# బిఆరెఎస్‌కు ఓటమి భయం పట్టుకుంది

## భయంతోనే అక్రమ అరెస్టులకు పాల్పడుతుంది

## బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ బాబు



వరంగల్ జులై 20 ప్రభాతవార్త:
బిఆరెస్‌కు ఓటమి భయంతోనే అక్రమ అరెస్టులను పాల్పడుతుందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ బాబు అన్నారు. గురువారం వరంగల్ తూర్పు నియోజకవర్గ బిజెపి కార్యాలంయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో అయన మాట్లాడారు. జాతీయ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను సందర్శిస్తామని పిలుపునిస్తే రాష్ట్రప్రభుత్వం అక్రమంగా అరెస్ట్ చేయడం అప్రజస్వానికం అన్నారు. బిజెపి కార్యకర్తలను అర్ధరాత్రి నుండి ముందస్తు అరేస్టులు చేయడం శ్రీమతి డీకే అరుణమ్మ, ఈటెల రాజేందర్ పార్టీ ఎంపీలూ, ఎమ్మెల్యేలను, జాతీయ రాష్ట్ర నాయకులను హౌస్ అరెస్టు చేయడం సిగ్గు చేటన్నారు. కేసీఆర్‌కు చిత్తశుద్ధి ఉంటే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను సందర్శించడానికి వెళ్తామంటే ఎందుకంత శంశయమో ప్రజలు గమనించాలని అన్నారు. రాష్ట్రంలో రోజు రోజుకి భారతీయ జనతా పార్టీ రాష్ట్రంలో బలపడుతుందని అందుకే కెసిఆర్ జీర్ణించుకోలేక బిజెపి నాయకులను కార్యకర్తలను అరెస్టులు ప్రారంభించాని హేద్దేవా చేశారు. దేశంలో ఏ రాష్ట్రంలోని ఇలాంటి నిరంకుశ పాలన లేదని లేదని రాబోయే మూడు మాసాలలో రాష్ట్రంలో బిజెపి అర్హులందరికీ ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద దేశవ్యాప్తంగా ఏ విధంగా నిర్మించామో అధికారంలోకి వచ్చాక తెలంగాణ వ్యాప్తంగా కూడా ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద అందరెకీ తప్పకుండా ఇల్లు వ్యాప్తంగా కూడా ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద అందరికీ తప్పకుండా ఇల్లు నిర్మించి ఇస్తామని అది ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సంకల్పమని కావున ప్రజలు ఎవరు అధైర్య పడొద్దని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు జలగం రంజిత్, డివిజన్ అధ్యక్షులు పుప్పాల శ్రీనివాస్, ఒంటెల ప్రసాద్, నాయకులు ఓం ప్రకాష్ కొలరియ, కేశెట్టి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డుపై నిలిచిన వర్షం నీరు తొలగింపు

మామునూర్ జులై 20 ప్రభాతవార్త:
ఖిలావరంగల్ మండలం 43వ డివిజన్ మామునూర్ ఖమ్మం హైవేపై రెండు రోజుల నుండి కురుస్తున్న వర్షానికి రోడ్డుపై నీరు నిలవడంతో వాహన దారులకు రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా తక్షణ చర్యగా స్థానిక కార్పొరేటర్ ఈదురు అరుణ విక్టర్ వరంగల్ కార్పొరేషన్ ఎంఎచ్‌వో అదికారితో మాట్లాడి మున్సిపల్ డిఆర్ఎఫ్ కార్మిక సిబ్బందితో మోటర్ పంపు ద్వారా వర్షపునీరు తొలగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మాచర్ల యాదగిరి సానిటరి ఇన్స్‌పెక్టర్ వెంకన్న జవాన్ యాకూబ్‌పాషా తదితరులు పాల్గొన్నారు.



జనగామ వార్త

## జఫర్‌గడ్‌లో అత్యధిక వర్షపాతం..

జఫర్‌గడ్, జూలై 20 ప్రభాతవార్త :



మండలంలోని గత రాత్రి కురిసిన భారీ వర్షానికి రాష్ట్రంలోనే అత్యధికంగా 95.5మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కావడం జరిగిందని మండల తహసీల్దార్ స్వప్న తెలిపారు. గత రెండురోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు పలు గ్రామాల్లోని రాకపోకలకు అంతరాయం ఏర్పడింది, మండలంలోని శంకర్‌తండా వయా ఘన్‌పూర్ వెళ్లే ప్రధాన అడ్డదారి కొట్టుకపోవడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఉధృతంగా వస్తున్న కాల్ వర్క్‌పై నుంచి వెళ్లుతుండడంతో ఎవరు వెళ్లకుండా ఎస్ఐ శంకర్‌నాయక్ రహదారులకు ఇరువైపులా కంచెలు వేసి అక్కడే ఉండి పర్యవేక్షించారు. మండలకేంద్రంలోని బొడ్డేగూడెం గ్రామంలో గల వ్యవసాయ దారులు వెళ్లే పాతూరులో భారీ వర్షానికి పెద్దబుంగ పడడంతోరాకపోకలు బంద్ అయ్యాయి. మండలంలోని చిన్నచిన్న కుంటలన్నీ నిండిపోవడం జరిగిందని ప్రజలు తెలిపారు. భారీ వర్షాలు రానున్నందున ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని అవసరమైతే తప్ప బయటకు రావద్దని ఎంపీపీ రడపాక సుదర్శన్, జడ్పీటీసీ బేబి శ్రీనివాస్ కోరారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన మంత్రి

కొడకండ్ల, జూలై 20 ప్రభాతవార్త :



మండలంలోని రామవరం గ్రామానికిచెందిన చెరుకు స్తైదులు ఇటీవల తాటిచెట్టు మీదినుంచి పడి మృతి చెందగా వంగాల లచ్చయ్య అనారోగ్యంతో మృతిచెందగా గురువారం పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు వారి కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియచేసారు. కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు సిందె రామోజీ, సర్పంచ్ మందుల శిరీష మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

## బీమాతో ధీమాగా ఉండండి

జఫర్‌గడ్, జూలై 20 ప్రభాతవార్త :

బీమా తీసుకుని ధీమాగా ఉండవచ్చునని వరంగల్ జిల్లా పోస్టల్ సూపరింటెండెంట్ నరసింహస్వామి అన్నారు. మండలకేంద్రంలోని పోస్టాఫీసులో బీమా పొందిన చెక్కును లబ్దిదారునికి అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ టాటా ఏఐజీ 399తో బీమా చేయింపుకున్నాడని మండలకేంద్రంకు చెందిన బిల్లె హరీశంకర్ ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై ఆస్పత్రిలో చికిత్స పొందడం జరిగిందన్నారు. ఆస్పత్రిలో చికిత్స నిమిత్తం లబ్ధిదారునికి వచ్చినటువంటి 32,647చెక్కును అందించడం జరిగిందన్నారు. ప్రతీ ఒక్కరు తప్పనిసరిగా పోస్టాఫీసులో బీమా చేయించుకుని కుటుంబానికి ఆసరాగా ఉండవచ్చునని అన్నారు. కార్యక్రమంలో పోస్ట్‌మాస్టర్ విజయ్, సిబ్బంది వీర సాయి రోహిత్, అంకుష్, రూప్సీ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే ముత్తిరెడ్డికి కాశీంరజ్వీకి పట్టిన గతే పడుతుంది

- మాజీ ఆప్కోచైర్మన్, నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మండల శ్రీరాములు

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

జనగామ నియోజకవర్గంలో జరుగుతున్న రాజకీయ పరిణామాలు ప్రజలు గమనిస్తున్నారని, జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డికి కాశీంరజ్వీకి పట్టిన గతే పడుతుందని మాజీ ఆప్కోచైర్మన్, జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మండల శ్రీరాములు అన్నారు. జనగామ జిల్లాకేంద్రంలోని ఎన్ఎంఆర్ గార్డెన్‌లో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మండల శ్రీరాములు మాట్లాడుతూ జనగామ రెవెన్యూ డివిజన్ ఉమ్మడి వరంగల్ జిల్లా ఉన్నప్పటి నుంచి క్రియాశీల రాజకీయాల్లో ఉన్నానని, కానీ జనగామ చర్యలను ఏ రోజుకూడా విడదీసి చూడలేదన్నారు. ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి సీఎంను కలవడం ఆయనకు సపోర్ట్‌చేయడం, ముత్తిరెడ్డి గెలుపుకోసం సీఎం కేసీఆర్ చెపితే కృషి చేశానన్నారు. రెండోసారికూడా ముత్తిరెడ్డికి సపోర్టు చేయాలని ఆదేశాలు ఇస్తే సపోర్ట్‌చేశానని, పార్టీ కార్యకర్తలను కాపాడుకోవాలి కానీ నియోజకవర్గంలో పార్టీ ప్రశ్నార్థకంగా మారిందన్నారు. ఉద్యమ కాలంలో



పనిచేసిన కార్యకర్తలకు సరైన గుర్తింపు లేకుండా పోయిందని, రజాకారులను తరిమినగడ్డ, వీరోచితంగా పోరాడిన గడ్డ జనగామ అని, తెలంగాణకోసం పోరుషాన్ని చూపించిందన్నారు. బీఆర్ఎస్ పార్టీని బతికించుకునేందుకు కేసీఆర్ హ్యాట్రిక్ సీఎం కావడానికి నావంతు కృషి చేస్తానని శ్రీరాములు తెలిపారు. ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి వింత పోగడ్తలు, వికృత చేష్టలు, మండలాల వారిగా గ్రూపు రాజకీయాలు, మండలాల వారిగా దోపిడి ముఠాలు, హత్య రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. ఆయన బావమరిది విచ్చలవిడిగా అక్రమాలు చేశారని, ఒక్కో గ్రామంలో పది నుంచి పదిహేను కేసుల్లో ఇన్వాల్వ్ అయ్యారని ఆరోపించారు. సంపత్‌రెడ్డి పార్టీకి చేసిన సేవ ఏమిటని, ఆయన ఫోటోలు ఫ్లెక్సీలో ఉండడం ఏమిటని ప్రశ్నించారు. ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డికి పార్టీ ఎమ్మెల్యేగా పదిసంవత్సరాలు అవకాశం ఇచ్చిందని ఇక ఒక్కక్షణం కూడా మోయడానికి సిద్ధంగా లేమన్నారు. పార్టీ మీద అభిమానం ఉంటే స్వచ్ఛందంగా తప్పుకోవాలని నిలబడ్డా డిపాజిట్ రాదని తెలిసి కూడా బిడ్డతో ఎమ్మెల్యే డ్రామా అని, కుంటలు, చెరువులు కబ్జాలు ఏమిటని ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారని, తండ్రి కుమార్తె డ్రామాలు ఆపాలన్నారు. మీ తాత ముత్తాతలది చేర్యాల కాదని, నీదికాదు నీబిడ్డది కాదని స్థానికులకు అవకాశం ఇవ్వాలని, పూర్తిగా రాజకీయాల్లో ఉంటున్నామన్నారు. బీఆర్ఎస్ అధిష్టానం సర్వేలు చేయించి ప్రజల్లో ఎవరికి ఆదరణ ఉంటే వారికి టికెట్ ఇవ్వాలన్నారు. ముత్తిరెడ్డికి పచ్చగా కనిపిస్తే కబ్జాలు, మొత్తం కక్కిస్తామని, ఎవరి బినామి పేర్ల మీద ఉన్నా భూములను కక్కించే రోజులు దగ్గరలోనే ఉన్నాయని హెచ్చరించారు. జనగామ టికెట్ ప్రజల ఆదరణ ఉన్నవారికి ఇవ్వాలని, రెండుసార్లు ఓడిపోయాను ప్రజల వెన్నంటి ఉన్న నాకు అవకాశం ఇస్తే భారీ మెజార్టీతో గెలిపిస్తారని, రాష్ట్రం మొత్తం సీఎం కేసీఆర్ మూడవ సారి గెలువాలనుకుంటే జనగామలో మాత్రం ముత్తిరెడ్డి ఎప్పుడు పోతారని చూస్తున్నారని ఆరోపించారు.

# అధిక వర్షాలపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- మున్సిపల్ కమిషనర్ రజిత

జనగామ టౌన్, జూలై 20 ప్రభాతవార్త :

అధిక వర్షాలపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జనగామ మున్సిపల్ కమిషనర్ జె.రజిత అన్నారు. జనగామ పట్టణంలోని స్థానిక 17వ వార్డులో జనగామ మున్సిపల్ కమిషనర్ రజిత వార్డు కౌన్సిలర్ జక్కుల అనిత వేణుమాధవ్‌తో కలిసి గురువారం వార్డులో విస్తృతంగా పర్యటించారు. ఈసందర్భంగా కౌన్సిలర్ జక్కుల అనిత వేణుమాధవ్ మాట్లాడుతూ వార్డు ప్రజలకు ఇబ్బందికరంగా రహదారిని మూసివేసిన ప్రహరీగోడను తొలగించి ప్రజల కష్టాలను తీర్చాలని కోరారు. అనంతరం వార్డు ప్రజలతో కలిసి కమిషనర్‌కు వినతిపత్రం అందచేశారు. ఈసందర్భంగా కమిషనర్ రజిత మాట్లాడుతూ అధిక వర్షాల వల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, సీజనల్ వ్యాధులు



ప్రబలకుండా పరిసర ప్రాంతాలను ప్రజలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని పిలుపునిచ్చారు. వార్డు ప్రజలకు ఇబ్బందికరంగా ఉన్న ప్రహరీగోడను తొలగించడానికి తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వార్డు అధ్యక్షులు కమాలుద్దీన్, కందుల రాజు, కేమిడి కృష్ణ, పాము కృష్ణమూర్తి, కందకొండ చంద్రయ్య, కూరపాటి వీరస్వామి, పూజారి ఎల్లయ్య, పొన్నాల కొమురయ్య, పడకంటి శ్రీనివాస్, ముద్దం గణేష్, మేకల మహేందర్, నర్సింహాచారి, సమ్మయ్య, శ్రీనివాస్, స్వప్న, లలిత, రాంనర్సమ్మ, రమ తదితరులు పాల్గొన్నారు.

# వర్క్ అడ్జెస్ట్ పేరుతో అక్రమ డిప్యూటేషన్స్ వెంటనే రద్దుచేయాలి

పాలకుర్తి, జూలై 20 ప్రభాతవార్త :

పాఠశాలలను నిరంతరం సందర్శించి ఉపాధ్యాయులకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వ ఉత్తర్వులను సక్రమంగా అమలు పర్చవలిన ఎంఈఓ భగవాన్ ఉపాధ్యాయుల సర్దుబాటు విషయంలో తన ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని టీపీటీఎఫ్ జనగామ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బి.లక్ష్మయ్య, ఎన్.రాజు అన్నారు. గురువారం వారు మాట్లాడుతూ వ్యవస్థలోని లోపాల కారణంగా పది మండలాలకు ఎంఈవోగా వ్యవహరిస్తున్నంత మాత్రాన దీనిని సాకుగా చూపుతున్నారని అన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో వర్క్ అడ్జెస్ట్ పేరుతో చేస్తున్న డిప్యూటేషన్స్ ఉపాధ్యాయుల వ్యక్తిగత ప్రయోజనాలకోసం కాకుండా వ్యవస్థ అభివృద్ధి దృష్టిలో ఉంచుకుని చేయాలని అన్నారు. విద్యార్థులకు నష్టం కాకుండా చూడాలని పనిచేస్తున్న మండలంలోని సర్దుబాటు చేయాలని నిబంధనలు ఉన్నప్పటికీ ఇందుకు విరుద్ధంగా పలువురిని వారు కోరుకున్న మండలాల్లోని స్కూల్‌కు డిప్యూటేషన్‌పై పంపిస్తున్నారని విమర్శించారు. పాలకుర్తి మండలంలో జడ్పీహెచ్ఎస్ గూడూరులో ముగ్గురు ఇంగ్లీష్ స్కూల్ అసిస్టెంట్స్ ఉన్నప్పటికీ ఇదే కాంప్లెక్స్ పరిధిలో నాలుగు కిలోమీటర్ల పరిధిలో ఉన్న జడ్పీహెచ్ఎస్ బమ్మెరకు కేటాయించినట్లు చెప్పారు. అలాగే నర్మెట మండలం నుంచి జనగామ మండల పీఎస్ అంబేద్కర్‌కు, బచ్చన్నపేట మండలం నుంచి జనగామ మండలం సిద్దెంకి హైస్కూల్‌కు, పెంబర్తి హైస్కూల్‌కు కేటాయించారని అన్నారు. కొడకండ్ల మండలం నుంచి పీఎస్ జనగామ బాలికల పాఠశాలకు కేటాయించారని, దేవరుప్పుల మండలం యుపీఎస్ గొల్లపల్లి నుంచి చిల్పూర్ మండలంకు కేటాయించారని, దేవరుప్పుల నుంచి స్టేషన్‌ఘన్‌పూర్ నష్కల్‌కు



కేటాయించారన్నారు. అదేవిధంగా నర్మెట మండలం నుంచి జనగామ ఎర్రగొల్లపహాడ్‌కు, కొడకండ్ల ఏడునూతుల నుంచి బచ్చన్నపేట మండలం వడవటి కేశ్వాపూర్ కు కేటాయించడం జరిగిందన్నారు. బచ్చన్నపేట మండలం కేశిరెడ్డిపల్లి హైస్కూల్‌లో ఒకే సోషల్ స్కూల్ అసిస్టెంట్ రాజకీయ నాయకుల ఒత్తిడి మేరకు ఘన్‌పూర్ మండలానికి కేటాయించారు. ఎంఈవో భగవాన్ నిబంధనలకు విరుద్ధంగా చేస్తున్న డిప్యూటేషన్‌ను జిల్లా విద్యాశాఖ అధికారి క్షుణ్ణంగా పరిశీలించి నిబంధనలకు విరుద్ధంగా చేసిన అక్రమ డిప్యూటేషన్లను రద్దు చేయాలని, ఇందుకు బాధ్యుడైన ఎంఈవోపై చర్యలు తీసుకోవాలని కోరారు.

# హేతుబద్ధీరణ వల్ల అధఃపాతాళానికి ప్రాథమిక విద్య

**-టీయుటీఎఫ్ జిల్లా**

**అధ్యక్షులు బుర్ర రమేష్**

*జనగామ టౌన్, జూలై 20 (ప్రభాతవార్త) :* ఉపాధ్యాయుల హేతుబద్ధీకరణ పేరుతో మరోమారు రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమిక విద్యను అగాధంలోకి నెట్టివేసే ప్రయత్నం చేస్తుందని తెలంగాణ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ జనగామ జిల్లా అధ్యక్షులు బుర్ర రమేష్ ఆరోపించారు. రాష్ట్రం ఏర్పడిన పిదప గత 2015లో మొదటి సారిగా హేతుబద్ధీకరణ చేపట్టిందని, మరోమారు రేషనలైజేషన్ పేరిట ఉపాధ్యాయులను అయోమయానికి గురిచేస్తుందన్నారు. హుతుబద్ధీకరణపై ప్రభుత్వం పునరాలోచించి ఆ ఆలోచన విరమించుకోవాలని ఆయన కోరారు. ప్రాథమిక విద్య బలోపేతం చేయడానికి తరగతికి ఒక ఉపాధ్యాయుని చొప్పున నియమించాలని ఉపాధ్యాయ సంఘాలు, విద్యావేత్తలు, మేధావులు పదేపదే ప్రభుత్వానికి విన్నవిస్తున్నా అవేమి పట్టించుకోకుండా రేషనలైజేషన్ పేరుతో ప్రాథమిక విద్యను నిర్వీర్యం చేసే దిశలో ప్రభుత్వం ప్రయత్నించడం శోచనీయం అన్నారు. ప్రైమరీ విద్యలో విద్యార్థుల సంఖ్యతో సంబంధం లేకుండా తరగతికి ఒక ఉపాధ్యాయుని నియమించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. ప్రస్తుతం ఐదు తరగతులకు ఒకే ఉపాధ్యాయుని చొప్పున అనేక పాఠశాలలు కొనసాగుతుంటే రేషనలైజేషన్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రాథమిక పాఠశాలలన్నీ ఏకోపాధ్యాయ పాఠశాలలుగా మార్చబోతు న్నారని విచారం వ్యక్తంచేశారు. దేశ భవిష్యత్‌కు విద్య, వైద్యం రెండు కళ్లలాంటివని ఆయన అన్నారు. దేశ సర్వతోముఖాభివృద్ధికి విద్య వెన్నుదన్నుగా నిలుస్తుందని, అలాంటి విద్యపై పాలకులకు చిన్నచూపు తగదని హితవుపలికారు. హేతుబద్ధీకరణ పేరుతో ఒక వక్క ఉపాధ్యాయులను తొలగిస్తూ ప్రాథమిక విద్యలో తొలిమెట్టు (ఎఫ్ ఎల్ ఎన్), మలిమెట్టు, పఠనోత్సవం వంటి కార్యక్రమాలు ఎన్ని తీసుకవచ్చినా ఉత్సవాలుగానే మిగిలిపోతాయి తప్ప ఫలితం ఉండబోదని ఆయన పేర్కొన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఎలక్షన్ నోటిఫికేషన్ రాకముందే ఒక మెగా డీఎస్సీ ద్వారా రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీచేసి తరగతికి ఒక ఉపాధ్యాయుని చొప్పున నియమించాలని కోరారు. తద్వారా అటు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం తోపాటు ఇటు ప్రాథమిక విద్యను బలోపేతం చేసిన వారవుతారని పేర్కొన్నారు.



# మండలంలో జడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి విస్తృత పర్యటన

*లింగాలఘణపురం, జూలై 20 (ప్రభాతవార్త) :* లింగాలఘణపురం మండలంలోని పలు గ్రామాలలో భారాస రాష్ట్ర యువ నాయకులు, జడ్పీటీసీ గుడివంశీధర్‌రెడ్డి గురువారం విస్తృతంగా పర్యటించారు. ఈసందర్భంగా ఇటీవల రోడ్డుప్రమాదంలో గాయపడిన నేలపోగుల గ్రామానికిచెందిన యువనాయకులు వట్టిపల్లి సంపత్‌ను తన స్వగృహంలో పరామర్శించారు. అనంతరం నెల్లుట్ల గ్రామ అధ్యక్షులు మోట శ్రీవీరస్వామి కొద్దిరోజులు అనారోగ్యంతో బాధపడుతుండగా వారిని కలిసి పరామర్శించారు. నవాబుపేట గ్రామంలో దేవరాయ కొమురయ్య ఇటీవల మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం రూ.5వేలు ఆర్థికసాయం అందచేశారు. నవాబుపేట గ్రామంలో రంపె రాఘవులు అనారోగ్య సమస్యతో బాధపడుతుండగా అతనిని జడ్పీటీసీ పరామర్శించి రూ.2వేలు ఆర్థికసాయం అందచేశారు. అదేవిధంగా చీటూరు గ్రామంలో ఆజీ సర్పంచ్ ఎర్ర యాదయ్య భార్య సోమక్క అనారోగ్యంతో మరణించగా వారి స్వగృహానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5వేలు ఆర్థికసాయం అందచేశారు. కుందారం గ్రామంలో గుగ్గిళ్ల రాములు మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి రూ.5వేలు ఆర్థికసాయం అందచేశారు. లింగాలఘణపురం మండలకేంద్రంలో మందే వినోద అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. మండలకేంద్రంలోని కడకంచి కుమార్ మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి రూ.5వేలు ఆర్థికసాయం అందచేశారు. అదేవిధంగా రేగుశ్రీను ఇటీవల మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి రూ.5వేలు ఆర్థికసాయం అందచేశారు. జీడికల్ గ్రామంలో ఎండోమెంట్ డైరెక్టర్ కొండబోయిన లక్ష్మణ్ తండ్రి మరణించగా దశదిన కర్మ కార్యక్రమానికి హాజరనూ కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5వేలు ఆర్థికసాయం అందచేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ వంశీధర్‌రెడ్డితోపాటు ప్రజాప్రతినిధులు, పార్టీ ప్రతినిధులు తదితరులు హాజరయ్యారు.



# కేసీఆర్‌ను విమర్శించే స్థాయి రేవంత్ రెడ్డికి లేదు

**- ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య**

*స్టేషన్‌ఘన్‌పూర్, జూలై 20 (ప్రభాతవార్త) :* సీఎం కేసీఆర్‌ను విమర్శించే స్థాయి టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్‌రెడ్డికి లేదని ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య అన్నారు. గురువారం మండలంలోని నమిలిగొండ గ్రామంలోని రైతువేదికలో ఏర్పాటు చేసిన రైతు సమావేశంలో ఎమ్మెల్యే రాజయ్య ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి రైతు వ్యతిరేకి అని అందుకే మూడు గంటల కరెంటు ఇవ్వాలని మాటాల్డడం జరిగిందన్నారు. ఆయన గర్వంతో గుండా లెక్క ప్రగతి భవన్‌ను పేల్చివేస్తానని, ధరణిని రద్దుచేస్తానని మాట్లాడడం సిగ్గుచేటన్నారు. వైఎస్ఆర్ హయాంలో ఉదయం 6గంటలు, సాయంత్రం 3గంటల కరెంటు వల్ల మోటార్లు కాలిపోయాయని విమర్శించారు. బీఆర్ఎస్ వచ్చిన తరువాత నాణ్యమైన 24గంటల ఉచిత కరెంటు ఇస్తుంటే ఓర్వలేక రేవంత్‌రెడ్డి అమెరికాలో మూడుగంటల కరెంటు చాలని సిగ్గులేకుండా మాట్లాడడమే కాకుండా విర్రవీగి కేసీఆర్, కేటీఆర్‌పై విమర్శలు చేయడం హాస్యాస్పదమన్నారు. రేవంత్‌రెడ్డి మాటలపై ప్రతీ గ్రామంలో రైతు సంఘాల మధ్య చర్చ జరగాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గంలోని 38రైతు వేదికల వద్ద ఈనెల 17నుంచి 27వరకు రైతు సదస్సులు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఊసరవెల్లి లెక్క రంగులు మార్చే రేవంత్‌రెడ్డి తస్మాత్ జాగ్రత్త రైతులకు క్షమాపణ చెప్పే వరకు గ్రామాల్లోకి రాకుండా తీర్మానం చేయడం జరిగిందని దీనికి రైతులు అంగీకారం తెలిపారని రైతులతో పెట్టుకుంటే అడ్రస్ లేకుండా పోతారని పేర్కొ న్నారు. కార్య క్రమం లో జిల్లాస్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవి, ఎంపీపీ కందుల రేఖ గట్టయ్య, సర్పంచ్ ద్యాగల ఉప్పలస్వామి, టి.సురేష్‌కుమార్, ఉపసర్పంచ్ రామచందర్, మండల అధ్యక్షుడు మాచర్ల గణేష్, మార్కెట్ వైస్‌చైర్మన్ చల్లా చందర్‌రెడ్డి పాల్గొన్నారు.




పాలకుర్తి వార్త

## ప్రైవేటు సిటిస్కాన్ సెంటర్ల వద్ద కమిషన్లు తీసుకుని ప్రజలను మోసం చేస్తున్న ఎమ్మెల్యే

**-జనగామ జిల్లా జేఏసీ**

*జనగామ, జూలై 20 (ప్రభాతవార్త) :*



జనగామ జిల్లాకేంద్రంలో ఉన్న ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో గత ఆరు సంవత్సరాలుగా సిటిస్కాన్ సర్వీసులు పనిచేయకున్నా ఇప్పటివరకు ఏ ఒక్క అధికారి గానీ ఏ ఒక్క నాయకుడు గానీ పట్టించుకున్న పాపాన పోలేదని ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి ప్రజలు సిటిస్కాన్ లేకపోవడంతో ఆర్థిక ఇబ్బందులలో ఉన్నప్పటికీ అప్పులు చేసి మరి ప్రైవేటు సిటిస్కాన్ సెంటర్లలో సిటిస్కాన్ చేయించుకుంటున్నారు. జిల్లాలో ఆరుసంవత్సరాలపాటు ప్రజలు ఇబ్బందులు పడుతున్నా ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి పట్టించుకోకవడం లేదని, జనగామలో సిటిస్కాన్ దందా నడుస్తున్నప్పటికీ ప్రభుత్వ సిటిస్కాన్ ఏర్పాటు చేయకపోవడానికి ముఖ్యకారణం ఎమ్మెల్యే ముత్తిరెడ్డి ప్రైవేటు సిటిస్కాన్ మాఫియాతో చేతులు కలిపి కమిషన్లు తీసుకుంటున్నాడు కాబట్టే జనగామ ప్రభుత్వ సిటి స్కాన్ ఏర్పాటు చేయడం లేదని జిల్లా జేఏసీ కన్వీనర్ మంగళంపల్లి రాజు విమర్శించారు. టీజీవీపీ జిల్లా అధ్యక్షుడు జేఏసీ నాయకుడు గన్ను కార్తిక్ మాట్లాడుతూ ఏర్పాటు చేయకుంటే ఎమ్మెల్యే ముత్తిరెడ్డి ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు. సమావేశంలో జేఏసీ నాయకులు తుంగ కౌశిక్, వెంపటి అజయ్, మద్దెల కార్తిక్ పాల్గొన్నారు.

## మత విద్వేషాలు రెచ్చగొడుతున్న బీజేపీ ప్రభుత్వం

**- ఎమ్మెల్సీ కడియం శ్రీహరి**

*స్టేషన్‌ఘన్‌పూర్, జూలై 20 (ప్రభాతవార్త) :* డివిజన్‌కేంద్రంలోని కెఆర్ గార్డెన్‌లో గురువారం ఏర్పాటు చేసిన నియోజకవర్గ స్థాయి పాస్టర్ల సమావేశంలో ఎమ్మెల్సీ కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మణిపూర్ అల్లర్లను కేంద్ర ప్రభుత్వం పరిష్కరించాల్సిన అవసరం ఉందని అన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చినప్పటినుంచి దళితులు, ముస్లింలు, క్రిస్టియన్‌లపై దాడులు జరుగుతున్నాయని విమర్శించారు. చర్చిలపై దాడులను కేంద్రప్రభుత్వం నివారించాలని, మతం అనేది ఒక విశ్వాసమని దానిని అందరూ గౌరవించాలని పేర్కొన్నారు. బీజేపీ ప్రభుత్వంలోనే ఎక్కువశాతం దాడులు జరుగుతున్నాయని ఆరోపించారు. గడిచిన తొమ్మిదేళ్ల కాలంలో అనేక దాడులు జరుగుతున్నాయని, బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి దేశంలో మతకల్లోలాలు విపరీతంగా పెరిగిపోయాయని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రంలో అన్ని మతాలను గౌరవిస్తున్న సీఎం కేసీఆర్ అందరి పండగలను మతాలను వర్గాలను సమానంగా చూస్తున్నారని ఈసందర్భంగా గుర్తుచేశారు. ఇక్కడి క్రైస్తవులకు అండదండగా ఉంటూ ఎప్పటికీ వారిపక్షాన నిలబడతానని వారికి ఎటువంటి ఆపద కలిగినా తనవంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు లింగారెడ్డి మంద మల్లయ్య, గాదెపాక అనిత సుధాకర్‌బాబు, ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు ఎర్ర వెంకటస్వామి, ఎంపీటీసీలు బూర్ల లతాశంకర్, రజాక్‌యాదవ్, దేవవరం బాలస్వామి, జిల్లానాయకులు, చింతకుంట్ల నరేందర్‌రెడ్డి, రాజేష్‌నాయక్, నీల గట్టయ్య, బూర్ల శంకర్ పాల్గొన్నారు.



జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# హోంగార్డుల సేవలు అభినందనీయం

-జిల్లా ఎస్పి అడ్మిన్
వి.శ్రీనివాసులు



ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి

పోలీసులతో సమానంగా హోంగార్డ్స్ అందిస్తున్న సేవలు అభినందనీయమని జయశంకర్ భూపాలపల్లి జిల్లా అడ్మిన్ ఎస్పీ వి.శ్రీనివాసులు అన్నారు. గురువారం మహదేవపూర్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తూ హోంగార్డు నుంచి పదవి విరమణ పొందిన ఎండి నయామ్(60)ను జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పి అడ్మిన్ శ్రీనివాసులు సత్కరించి, బహుమతులు అందజేశారు. అనంతరం అడ్మిన్ ఎస్పి మాట్లాడుతూ..హోంగార్డుల విభాగం పోలీస్ శాఖలో అంతర్భాగమేనని అన్నారు. శాంతి భద్రతల పరిరక్షణ, బందోబస్తు వంటి విధుల్లో హోంగార్డులు తమవంతు పాత్ర పోషిస్తున్నారని, వారికి పోలీస్ శాఖ అండగా ఉంటుందని పేర్కొన్నారు. హోంగార్డు కరీంనగర్ విభాగంలో సుదీర్ఘకాలం సేవలందించిన ఎండి నయిం, తన శేష జీవితాన్ని సంతోషంగా గడపాలని వి.శ్రీనివాసులు ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో రిజర్వ్, ఇన్స్‌పెక్టర్ శ్రీకాంత్, హోంగార్డ్ ఆర్ఎస్ఐ సురేందర్ రెడ్డి, హెడ్ కానిస్టేబుళ్లు యాదిరెడ్డి,అబ్రుసింగ్ పాల్గొన్నారు.

## కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూం ఏర్పాటు

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి

జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో కలెక్టరేట్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసినట్లు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా ప్రకటనలో పేర్కొన్నారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు 9030632608 ఫోన్ నంబర్‌ను, హెల్ప్‌లైన్ టోల్ ఫ్రీ నంబర్ 18004251123లకు కాల్ చేసి వరద సహాయం పొందాలని తెలిపారు. ఈసర్వీసు 24గంటలు టోల్ ఫ్రీ నంబర్ పనిచేయునని కలెక్టర్ ప్రకటనలో పేర్కొన్నారు.

## నూతన ఆర్డీఓను కలిసిన పిఏసిఎస్ చైర్మన్

భూపాలపల్లి రూరల్, జూలై 20, ప్రభాతవార్త



ములుగు ఆర్డీఓ నుండి బదిలీపై వచ్చి నూతనంగా భూపాలపల్లి ఆర్డీఓగా పదవి బాధ్యతలు చేపట్టిన రమాదేవిని పిఏసిఎస్ చైర్మన్ మేకల సంపత్ కుమార్ యాదవ్ గురువారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ యూత్ నాయకులు సతీష్ కుమార్ యాదవ్, పోలవేణి మహేందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## తాటిచెట్టుపై నుండి జారిపడి గీత కార్మికుడికి గాయాలు

గణపురం, జూలై 20, ప్రభాతవార్త



గణపురం మండలకేంద్రానికి చెందిన గీత కార్మికుడు ఆరెల్లి రాజు(45)తాటి చెట్టుపై నుండి జారిపడి గురువారం తీవ్ర గాయాలయ్యాయి. వివరాల ప్రకారం,,తన వృత్తిలో భాగంగా తాటి చెట్టు ఎక్కి దిగుతున్న క్రమంలో జారడంతో రాజు కింద పడిపోయాడు. కిందపడిన రాజుకు తీవ్రగాయాలు కాగా తోటి గీత కార్మికులు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స నిర్వహించారు.

## సరోజనకు అండగా ఉంటాం..

చిట్యాల, జూలై 20, ప్రభాతవార్త

మండలంలోని చల్లగరిగ గ్రామానికి చెందిన దుబాసి సరోజనకు న్యాయం జరిగే వరకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని జిల్లా నాయకుడు, చింతకుంట రామయ్యపల్లి సర్పంచ్ ముకిరాల మధువంశీ కృష్ణ, సీనియర్ నాయకుడు చిలుకల రాజ కొమురయ్య, బీసీ సెల్ అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్‌లు అన్నారు. సరోజన, ఆమె కూతురు శ్రీదేవిలను కలిసి పరామర్శించారు. సరోజన కుమార్తె శ్రీదేవికి పసుపు కుంకుమల కింద ఇచ్చిన భూమిని లాక్కునేందుకు అతని మనవడు వారిని ఇబ్బందులను గురి చేస్తున్నారని తెలిపారు. అధికార పార్టీ ప్రజాప్రతినిధుల అండదండలతో మహిళలను వేధిస్తున్నారని వారు ఆరోపించారు. తల్లి కుమార్తెలకు న్యాయం జరిగే వరకు వారికి అండగా ఉంటామని భరోసా కల్పించారు.



## గ్రామశాఖ అధ్యక్షురాలిగా పింగిలి జ్యోతి రెడ్డి

చిట్యాల, జూలై 20, ప్రభాతవార్త



మండలం లోని నవాబు పేట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా నియమించినట్లు జిల్లా మహిళా అధ్యక్షురాలు గుమ్మడి శ్రీదేవి, మండల అధ్యక్షురాలు మెరుగు లక్ష్మీలు తెలిపారు. టిపీసీసీ కార్యవర్గ సభ్యుడు, నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ గండ్ర సత్యనారాయణ రావు ఆదేశాల మేరకు గ్రామ శాఖ కమిటీని నియమించినట్లు వారు తెలిపారు. గౌరవ అధ్యక్షురాలుగా పర్వ ఉమా, అధ్యక్షురాలుగా పింగిలి జ్యోతిరెడ్డి, ఉపాధ్యక్షులుగా మేడిపల్లి రమాదేవి, పర్లపల్లి శారధ, గోపగాని రోజా, ప్రధాన కార్యదర్శిగా అందాసు రమాదేవి, కోశాధికారులుగా కాసగాని శారధ, మటేట్టఆడ సమ్మక్క, ప్రచార కార్యదర్శులుగా తిప్పని మంగా, మోత్కూరి కొమరమ్మ, బంజర్ల రాజేశ్వరి, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నట్లు జిల్లా అధ్యక్షురాలు శ్రీదేవి తెలిపారు. మండల ప్రధాన కార్యదర్శి గడ్డం కొమురయ్య, ఉపాధ్యక్షుడు పర్లపెల్లి రవి, నాయకులు నేరేళ్ల సమ్మయ్య, అందాజు రాజు, బంజర్ల రవీందర్, సర్వ శరత్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్రీడల పాఠశాలలో ప్రవేశాల కోసం జిల్లాస్థాయి ఎంపికలు

కొత్తగూడెం స్పోర్ట్స్, జూలై 20 - ప్రభాతవార్త:

జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో 4,5 తరగతుల విద్యార్థులకు స్పోర్ట్స్ స్కూల్ జిల్లా స్థాయి ఎంపికలను స్థానిక కొత్తగూడెం క్లబ్‌లో నిర్వహించారు. రెండు రోజుల పాటు జరిగిన ఎంపికల్లో వివిధ మండలాల స్థాయిలో ఎంపికైన బాలబాలికలు సుమారు 150 మంది హాజరయ్యారు. వీరిలో నాల్గవ తరగతిలో 10 మంది బాలికలు, 10 మంది బాలురు, 5వ తరగతిలో పది మంది బాలురు, పది మంది బాలికలు జిల్లా నుంచి ఎంపికయ్యారు. జిల్లా స్థాయి నుంచి ఎంపికైన వారికి ఈ నెల 27వ తేదీన హైదరాబాద్‌లోని హకీంపేట స్పోర్ట్స్ స్కూల్‌లో జరిగే రాష్ట్రస్థాయి స్పోర్ట్స్ స్కూల్ల సెలక్షన్‌కు హాజరవుతారని జిల్లా యువజన క్రీడల అధికారి సీతారాం తెలిపారు.

## లబ్ధిదారులకు పట్టాలుపంపిణీ చేసిన ఎమ్మెల్యే రాజయ్య

స్టేషన్‌ఘన్‌పూర్, జూలై 20 ప్రభాతవార్త :



మండలంలోని నమిలిగొండ గ్రామంలోని సర్వే నెంబర్ 175-3 అలాగే 700-3లోగల 18ఎకరాల భూమిలో అర్హులైన 140మంది లబ్ధిదారులకు ఇంటి స్థలాల పట్టాలను స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య గురువారం పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలోని బడుగు బలహీనవర్గాలకు చెందిన నిరుపేద కుటుంబాలకు సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు ఇంటి స్థలాల పట్టాలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. నిరుపేదల ఆశాజ్యోతి సీఎం కేసీఆర్ అని అన్నారు. నియోజకవర్గ ప్రజలు రానున్న రోజులలో సీఎం కేసీఆర్‌ను బీఆర్ఎస్‌పార్టీని ఆశీర్వదించాలని ఆయన కోరారు. జిల్లాస్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవి, ఎంపీపీ కందుల రేఖ గట్టయ్య, ఇన్‌చార్జి ఆర్డీవో సుహాసిని, తహసీల్దార్ పూల్‌సింగ్‌చౌహాన్, సర్పంచ్ డ్యాగల ఉప్పలస్వామి, తాటికొండ సురేష్‌కుమార్, ఉపసర్పంచ్ రామచందర్ పాల్గొన్నారు.

## సేఫ్టీ కమిటీ సమావేశానికి తమను కూడా ఆహ్వానించాలి

కొత్తగూడెం, జూలై 20 - ప్రభాతవార్త:

సింగరేణి కొత్తగూడెం ఆర్‌సీహెచ్‌పీలో శుక్రవారం జరగబోయే సేఫ్టీ కమిటీ సమావేశానికి టీబీజీకేఎస్‌తో పాటు నాలుగు జాతీయ సంఘాలను కూడా ఆహ్వానించాలని ఆర్‌సీహెచ్‌పీ డీవైజీఎంను కలిసి వినతి పత్రం అందించారు. తమకు కూడా ప్రాధాన్యత కల్పించాలని అన్నారు. లేకపోతే ఈ సమావేశాన్ని అడ్డుకుంటామని అన్నారు.

# కురుస్తున్న వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..

-కాంగ్రెస్ నేత గండ్ర
సత్యనారాయణ రావు

భూపాలపల్లి రూరల్, జూలై 20, ప్రభాతవార్త



జిల్లాలో గత నాలుగు రోజులుగా నియోజకవర్గంలోని అన్ని గ్రామాలల్లో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని, వర్షాలు తగ్గేంత వరకు రైతులెవరూ పంట చేనుల వద్దకు వెళ్లవద్దని టిపీసీసీ సభ్యులు, భూపాలపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ గండ్ర సత్యనారాయణ రావు గురువారం భూపాలపల్లిలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి ప్రకటనలో కోరారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో ఉన్నటువంటి పాత ఇండ్లు, శిథిలావస్థలో ఉన్న ఇడ్లల్లో ఉండే ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. గ్రామాలలో పెద్దలు తమ పిల్లలను చెరువుల వద్దకు, వాగుల వద్దకి వెళ్లకుండా చూడాలని కోరారు. చిన్నపిల్లలు చేపల కొరకు గ్రామాల్లోని వాగులు, వంకల వద్దకు పోవద్దని, వాటిలో నీటి ప్రవాహాలు ఎక్కువగా వచ్చే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని అన్నారు. రాబోయే మరో రెండు, మూడు రోజులు కూడా అధిక వర్షపాతం నమోదవుతుందని వాతావరణ శాఖ వెల్లడించిన నేపథ్యంలో సమస్యాత్మక గ్రామాలు, అడవి గ్రామాల ప్రజలకు అధికారులు పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేయాలని జిఎస్సార్ రెవెన్యూ, పోలీస్ అధికారులకు ఫోన్ చేసి కోరారు. ప్రజలకు ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల్లో పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేయాలని, కావాల్సిన మౌళిక వసతులు కల్పించాలని సూచించారు.

# సైడ్‌డ్రైనేజీలు లేక రోడ్లపై నీరు నిలుస్తుంది

*మహబూబాబాద్, జూలై20, ప్రభాతవార్త*

గత నాలుగు రోజుల నుండి కురుస్తున్న వర్షాలకు సైడ్‌డ్రేనేజి లేని ప్రాంతాలలో నీరు రోడ్లపైకి వస్తుంది. ముఖ్యంగా పట్టణంలోని టౌన్ పోలీస్‌స్టేషన్ పక్కన డాక్టర్ మురళీనాయక్ ఆసుపత్రి ఎదురుగా ఉన్న రోడ్డుకు సైడ్ డ్రైనేజి కాలువలు లేకపోవడంతో నీరంతా రోడ్లపైకి రావడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. చుట్టుప్రక్కల ఇళ్లలో నివసిస్తున్న వారికి దుర్వాసన రావడం, దోమల పెరిగి వాటితో రకరకాల వ్యాదుల బారిన పడుతున్నామని వారు ఆరోపిస్తున్నారు.



రోడ్డుకూడా గుంతలుగా ఉండడంతో కొద్దిపాటి వర్షానికే రోడ్డుపై బారీగా నీరు వస్తుందని వారు అంటున్నారు. ఆసుపత్రికి వచ్చే పెషంట్‌లకు ఈ నీటి కాలువల వలన దుర్వాసనతో రోగాలు మరింత పెరిగిపోతున్నాయని, రోగాలతో ఆసుపత్రికి వస్తే ఇక్కడి పరిస్థితితో అగమ్యగోచరంగా తయారైందని భయాందోళనలు బిక్కుబిక్కుమంటూ ఉంటున్నామని పెషంట్‌లు ఆరోపిస్తున్నారు. ఇటు పక్క ఎమ్మెల్సీ క్యాంపు కార్యాలయం, అటుపక్కన తహశీల్దారు కార్యాలయానికి కూతవేటు దూరంలో ఉన్న రోడ్డు పరిస్థితి ఇలా ఉంటే ఇక కాలనీల రోడ్ల పరిస్థితి చెప్పనక్కర్లేదని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇకనైనా అధికారులు చొరవతీసుకొని సంబందిత రోడ్లలో ఉన్న నీటిని తొలగించి ఆ ప్రాంతాలలో సైడ్‌డ్రైనేజిలు నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు.

# రేవంత్‌రెడ్డి రైతు వ్యతిరేకి : మంత్రి సత్యవతిరాథోడ్

*మహబూబాబాద్, జూలై20, ప్రభాతవార్త*

పిసిసి రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి తన స్థాయిని మించి మాట్లాడుతున్నాడని రాష్ట్ర స్త్రీశిశుసంక్షేమశాఖ మంత్రి సత్యవతిరాథోడ్ అన్నారు. గురువారం మున్సిపాలిటి కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. రైతులకు 24గంటల విద్యుత్ అవసరం లేదని రేవంత్ మాట్లాడడం సిగ్గుచేటన్నారు. ఇప్పుడే ఇలాగా మాట్లాడుతున్నాడంటే రేపు అధికారంలోకి వస్తే రైతుల పరిస్థితి ఎలా ఉండబోతుందో ప్రజలు తెలుసుకోవాలన్నారు. అందుకే కాంగ్రెస్ నాయకుల మాయమాటలు నమ్మొద్దని ప్రజలకు సూచించారు. ఆనాటి ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డి తెలంగాణ వస్తే తెలంగాణ ప్రజలు చీకట్లో బత్రుకాల్సి వస్తుందని అన్నారని అందుకే ఇప్పుడు కిరణ్‌కుమార్ రెడ్డికి ఏ గతి పట్టిందో ఇప్పుడు రేవంత్‌రెడ్డికి కూడా అదే గతి పడుతుందని ఎద్దేవా చేశారు. రాష్ట్రముఖ్యమంత్రి కేసీఆర్ దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా తెలంగాణలో 24గంటల ఉచిత కరెంట్ ఇస్తున్నారని కొనియాడారు. రాబోయే ఎన్నికల్లో రైతులే కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ది చెబుతారని హెచ్చరించారు.

**-వర్షాలతో ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నాం:మంత్రి**

ఉమ్మడి వరంగల్ జిల్లాలో కురుస్తున్న వర్షాలకు లొతట్టుప్రాంతాలలో ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకున్నామని మంత్రి సత్యవతిరాథోడ్ తెలిపారు. ఇప్పటికే ఎన్‌డిఆర్ బృందాలను జిల్లాకు రప్పించినట్లు తెలిపారు. ప్రతిరోజు ఆయా జిల్లాల కలెక్టర్‌లతో మాట్లాడి ఎప్పటికప్పుడు వివరాలు తెలుసుకుంటున్నామన్నారు. వ్యవసాయ పనులకు వెళ్లే వారు, చాపల వేటకు వెళ్లేవారు తాత్కాళికంగా తమ పనులను ఆపివేయాలని సూచిం చారు. ప్రజలు ఎవరై అదైర్యపడొద్దని వారికి అన్నివిదాలుగా అండగా ఉంటామని హామి ఇచ్చారు.



## లింగయ్య ఆశయాలను కొనసాగిద్దాం..



*చిన్నగూడూరు, జూలై20, ప్రభాతవార్త*

సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు మర్రి లింగయ్య ఆశయాలను కొనసాగించాలని పార్టీ జిల్లా కార్యదర్శి బి.విజయసారథి, సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డిలు పిలుపునిచ్చారు. గురువారం గుండంరాజుపల్లిలో లింగయ్య అనారోగ్యంతో మరణించగా ఆయన బౌతికకానికి శ్రద్ధాంజలిఘటించి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. చిన్నతనం నుండి పార్టీలో చురుగ్గా పనిచేస్తూ తుదిశ్వాస వరకు పార్టీలో కొనసాగిన మహనీయుడు లింగయ్య అని కొనియాడారు. ఆయన ఆశయ సాధనకై ప్రతి ఒక్కరు కృషిచేయాలన్నారు. వారి వెంట నాయకులు గంజి శేషాద్రిరెడ్డి, పొగుల శ్రీనివాస్‌గౌడ్, స్టాలిన్, గునిగంటి మోహన్, మల్లయ్య, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మి మృతికి పలువురి సంతాపం

*కురవి, జూలై20, ప్రభాతవార్త*



స్వాతంత్ర్య సమర యోధుడు చిలుకపల్లి వీరయ్య సతీమణి చిలుకపల్లి లక్ష్మి మృతి చెందగా ఆమె మృతికి పలువురు సంతాపం తెలిపారు. స్వాతంత్ర్య సమరయోధుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు నూకల లింగారెడ్డి ఆమె భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆమె మృతి తీరని లోటని వారి కుటుంబానికి అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో స్వాతంత్ర్య సమరయెధుల సంఘం లీగల్ అడ్వైజర్ రవీంద్రగుప్తా, సింగు రమేష్, చిదురాల శరత్, నాగేందర్, ముత్తిలింగంలు పాల్గొనగా రాంపిల్ల జయప్రకాష్, ఉన్నం వెంకటయ్యలు చరవాని ద్వారా సంతాపాన్ని తెలిపారు.

## మణిపూర్ ఘటనకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలే బాధ్యత వహించాలి

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, జూలై20, ప్రభాతవార్త*

మణిపూర్ రాష్ట్రంలో ఇద్దరు మహిళలను నగ్నంగా ఊరేగించి వారిపై సామూహిక అత్యాచారం చేసిన దుర్మార్గమైన పైశాచిక చర్యకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, మణిపూర్ రాష్ట్రప్రభుత్వం పూర్తి బాద్యత వహించాలని తెలంగాణ గిరిజన సామాజిక చైతన్యవేధిక వ్యవస్థాపక అధ్యక్షుడు గుగులోతు కిషన్‌నాయక్ అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ.. మణిపూర్‌లో గత రెండు మాసాలుగా రెండు వర్గాల మద్య జరుగుతున్న హింసాత్మక ఘటనలతో వందలాదిమంది చనిపోతున్నా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం సిగ్గుచేటన్నారు. ఆ ధారుణ ఘటనకు పాల్పడిన వారికి కఠినంగా శిక్షించి ఉరిశిక్ష ఖరారు చేయాలని అన్నారు.

## జిల్లాలో కమాండ్ కంట్రోల్‌రూం ఏర్పాటు

*మహబూబాబాద్, జూలై20, ప్రభాతవార్త*



జిల్లాలో ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వర్షాలకు రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావు ఆదేశాల మేరకు కమాండ్ కంట్రోల రూంను ఏర్పాటు చేసినట్లు జిల్లావైద్యాశాఖ అధికారి హరీష్‌రాజ్ తెలిపారు. గురువారం రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావు వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతూ.. వర్షాల కారణంగా నష్టనివారణకు ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా ఈ సీజన్‌లో ఎవరికికూడా సెలువులు ఇవ్వకుండా రద్దు చేయడం జరిగిందన్నారు. ఆసుపత్రి స్టాఫ్ అంతా హెడ్‌క్వార్టర్స్‌లో ఉండాలని సూచించారు. వారం పదిరోజుల్లో ఎఎన్‌సిఎస్ కేసులు డేలివరి అయిన గర్భిణీ స్త్రీలను అందర్ని కూడా ఏరియా ఆసుపత్రికి తరలించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అత్యవసర మందులైన పాముకాటు, తేలుకాటు సంబందిత మందులను నిల్వ ఉంచుకోవాలని సూచించారు. ఎమైనా అవసరాలు ఉంటే డిఎంహెచ్‌వో కాంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్:9676621992, ప్రభుత్వ ఆసుపత్రి ఫోన్‌నెంబర్: 8977391991 నెంబర్లను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటిడియంహెచ్‌వో ఉమాగౌరీ, డాక్టర్ అంబరీష, డిఐఓ డాక్టర్ రాజ్‌కుమార్, ప్రొగ్రాం ఆఫీసర్ డాక్టర్ సుధీర్‌రెడ్డి, జిజిహెచ్ సూపరింటెండెంట్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు



## గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



*మహబూబాబాద్ రూరల్, జూలై20, ప్రభాతవార్త*

గత 15రోజులుగా సమ్మె చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కుమ్మరికుంట్ల నాగన్న డిమాండ్ చేశారు. గురువారం సమస్యలు పరిష్కరించాలని బస్టాండ్‌సెంటర్‌లో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామపంచాయతీ కార్మికులు కోరే కొర్కెలు గొంతెమ్మ కొర్కెలు కావని పెరిగిన నిత్యవసర ధరలకు అనుగుణంగా కనీస వేతనంగా రూ.26వేలు ఇవ్వాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. ప్రతి వ్యక్తికి రూ.10లక్షల ప్రమాధబిమా కల్పించాలన్నారు. ఇప్పటికైనా తక్షణమే గ్రామపంచాయతీ కార్మికులను పిలిచి రాష్ట్రప్రభుత్వం తక్షనమే చర్చలు జరుపాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాబోయే కాలంలో పెద్దఎత్తున కార్మికులను సమీకరించి పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ధర్మారపు సుధాకర్, అశోక్, వీరన్న, వెంకన్న, విజయేందర్, మునేందర్ తదితరులు పాల్గొన్నారు.

## పేదల ఆపద్భాందవుడు సిఎం కేసీఆర్



*మరిపెడ, జూలై20, ప్రభాతవార్త*

ముఖ్యమంత్రి కేసీఆర్ ఆపదలో ఉన్న నిరుపేదలకు సిఎంఆర్‌ఎఫ్ చెక్కుల ద్వారా ఆదుకొని ఆపద్భాందవునిగా నిలిచారని ఎంపిపి గుగులోతు అరుణరాంబాబు అన్నారు. గురువారం మండలంలోని తండధర్మారం గ్రామంలో గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న టి.ధర్మ, గుగులోతు మని, రంగమ్మలకు ఎమ్మెల్యే సహకారంతో అందించిన సిఎంఆర్‌ఎఫ్ చెక్కులను ఆమె చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి సహాయనిధి పథకం పేదల పాలిటపెన్నిదిలా మారిందన్నారు. ఎంతోమంది అనారోగ్యాల బారిన పడి ఆసుపత్రులపాలై డబ్బులు లేక ఇబ్బందులు పడుతున్న వారికి ఆర్థికంగా ఆదుకొని చేదోడు వాదోనిగా నిలుస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ అని కొనియాడారు. ఈ అవకాశాలన్నింటిని అర్హులందరు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా స్థిరపడాలని కోరారు. ఈ చెక్కుల పంపిణీలో మాజీ ఎంపిపి గుగులోతు వెంకన్న, సర్పంచ్ లక్ష్మిలక్‌పతి, బిక్కునాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు జాగ్రత్తలు పాటించాలి

*మరిపెడ, జూలై20, ప్రభాతవార్త*



గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మున్సిపాలిటి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ కమీషనర్ ఎ.రాజు కోరారు. గురువారం ఆయన మాట్లాడుతూ.. రానున్న రెండు,మూడు రోజుల్లో భారీ నుండి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున శిథిలావస్థలో ఉన్న ఇళ్లు, గొడలు ఉంటే రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ఏకలవ్య ఫోన్‌నెంబర్: 7660871048, విద్యుత్తు సరఫరాలో అంతరాయం కలిగితే పి.సంపత్ 7207995874, నీటిసరఫరాలో అంతరాయం ఏర్పడితే మేనేజర్ మురళి 8328390253, పారిశుద్ధ్య సేవలో అంతరాయం కలిగితే శానిటరి ఇన్‌స్పెక్టర్ 9494315607, పురపాలక సంఘం కార్యాలయం హెల్ప్‌లైన్ నెంబర్ 9494315607లను సంప్రదించవచ్చున్నారు.

# తొర్రూరు వార్త

## కార్మికుల సమ్మెను విరమింపజేయాలి

### బిక్షాటనతో నిరసన తెలియజేసిన జిపి కార్మికులు

తొర్రూరు,జూలై 20,(ప్రభాతవార్త):




పంచాయతీ సిబ్బంది సమ్మెపై ముఖ్యమంత్రి కేసీఆర్ జోక్యం చేసుకొని సమ్మెను విరమింపజేయాలని భారత కార్మిక సంఘాల సమైక్య ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి రవి డిమాండ్ చేశారు.గురువారం పంచాయతీ కార్మికుల నిరసన కార్యక్రమంలో భాగంగా పట్టణంలో కార్మికులు బిక్షాటన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల ఉద్యోగాల క్రమబద్ధీకరణ వేతనాల పెంపుతో సహా సిబ్బంది చేస్తున్న డిమాండ్లు న్యాయమైనవని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం స్పందించి సమస్యల పరిష్కారానికి ముందుకు రాకపోతే సమ్మెను ఉధృతం చేస్తామని హెచ్చరించారు మండల అధ్యక్షుడు గుండాల సోమనర్సయ్య, కార్యవర్గ సభ్యులు లింగమూర్తి, శ్రీను, రామరెడ్డి, యాకయ్య, రాజు, మహేష్, వెంకటమ్మ, నాగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## గౌడ కుటుంబాలకు అండగా ఉంటాం

తొర్రూరు,జూలై 20,(ప్రభాతవార్త):



గౌడ కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా ఉంటామని గోపా జిల్లా అధ్యక్షుడు కుర్ర శ్రీనివాస్ గౌడ్ అన్నారు.సర్ధార్ సర్వాయి పాపన్న అసోసియేషన్ సభ్యుడైన కక్కర్ల సూర్యనారాయణ గుండెపోటుతో ఇటీవల మరణించగా గురువారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి సంఘం తరపున రూపాయిలు 20 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ బాధిత కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకునేందుకు కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు తాళ్లపల్లి రమేష్ గౌడ్,ఎస్ఎస్‌పిజి అధ్యక్షుడు కోటగిరి కుమార్ గౌడ్,కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్ గౌడ్,రాము గౌడ్ తదితరులు పాలొన్నారు.

## 9వ విడత హరితహారంను విజయవంతం చేయాలి..

### -ఎంపిడిఓ మాలోత్ శంకర్ నాయక్

కాటారం, జూలై 20, (ప్రభాతవార్త)

తెలంగాణ హరితహారంలో భాగంగా మొక్కలు నాటేందుకు గురువారం కాటారం మండలకేంద్రంలోని మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లకు సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు ఎంపిడిఓ మాలోత్ శంకర్ నాయక్ తెలిపారు. ఈసందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ..గ్రామాల వారీగా టార్గెట్‌ను అనుసరించి నెల చివరి నాటికి మండలం మొత్తం టార్గెట్ ప్రకారం 1,32,840ఫిట్టింగ్ ప్లాంటేషన్ పూర్తి చేయాలని ఫీల్డ్ అసిస్టెంట్‌లను, పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ శంకర్ నాయక్‌తో పాటు ఏపిఓ నేరడ వెంకన్న, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.



## వాన తెచ్చిన కష్టం

### గిరిజన గ్రామాలకు వైద్యం అందక విలవిల

వెంకటాపురం(నూగూరు),జూలై20,(ప్రభాతవార్త):

మండల పరిధిలోని సీతారాంపురం గ్రామంలో జరిగిన సంఘటన ప్రభుత్వం వైపల్యంను కళ్ళకు కట్టినట్లు చూపెడుతుంది.ప్రభుత్వాలు పేదలకు మెరుగైన వైద్యం అందిస్తున్నాం అంటు ఊదరగొడుతున్న ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజన గ్రామాల్లో అవి దరి చేరడంలేదు విషజ్వరాలు సంభవిస్తే వారిని పట్టించుకునే నాధుడే లేడు వివరాల్లోకి వెళ్తె మండల పరిధిలోని బోదాపురం పంచాయతీలోని సీతారాంపురం గ్రామంలో కొద్ది రోజులుగా విషజ్వరాలు ప్రభలుతున్నాయి ఇప్పటికే గ్రామంలో ఇంటి ఇంటికి జ్వరపీడితులు ఉన్నట్లు గ్రామస్తులు తెలిపారు అయితే నాలుగు రోజుల నుండి ఎడతెరిపి లేకుండ కురుస్తున్న వర్షాలతో ఆగ్రామానికి వెళ్ళె మార్గంలో జిన్నెలవాగు పొంగడంతో ఆగ్రామానికి భాహ్యాప్రపంచానికి సంబందాలు తెగిపోవడంతో వారికి వైద్యం అందడం కష్టంగా మారింది గురువారం నాడు ఇదే గ్రామానికి చెందిన బాబురావు అనే వ్యక్తి వాంతులు,విరోచనాలతో మృతి చెందాడు అదే గ్రామానికి చెందిన లక్ష్మయ్య ఇదేవిధంగా ఉండి విషమించడంతో అతనికి ఏలా అయిన వైద్యం అందించాలని సంకల్పించిన గ్రామస్తులు ఉధృతంగా ఉన్న జిన్నెలవాగును దాటేందుకు ఒక కర్రకు జోలెకట్టి సాహసోపేతంగా లక్ష్మయ్యను వాగుదాటించి ఎదిరలోని ప్రభుత్వవైద్యశాలకు తరలించారు.ప్రతి ఏటా మాగ్రామస్తులకు వర్షకాలం వస్తే నిత్యవసరాలు,వైద్యం కోసం విలవిల అడుతున్నారు అని అత్యవసర పరిస్థితి అయితే ప్రాణాలు కాపాడుకోవడం కష్టం అవుతుంది అని గ్రామస్తులు వాపోతున్నారు ఇప్పటికైన ప్రభుత్వం,అధికార యంత్రాంగం కళ్ళుతెరిచి మాకు అన్ని సదుపాయాలు అందేల చూడాలని వారు వేడుకుంటున్నారు.

## రామన్నగూడెం గోదావరి పుష్కర్‌ఘాట్‌ను సందర్శించిన ఆర్డీవో

ఏటూర్‌నాగారం, జూలై 20, (ప్రభాతవార్త):

మండల కేంద్రంలోని రామన్నగూడెం పుష్కరఘాట్‌ను గురువారం ఆర్డీవో సత్యపాల్‌రెడ్డి సందర్శించి గోదావరి వరద ఉధృతిని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా రెవెన్యూ అధికారులను వరద ఉధృతిపై ఆరా తీశారు. లోతట్టు ప్రాంత ప్రజలను అప్రమత్తం చేసి అవసరమైతే పునరావాస కేంద్రాలకు తరలించేందుకు చర్యలు తీసుకోవాలని అందుకు అవసమరైన పునరావాస కేంద్రాలను సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్, ఆర్ఐ శ్రీనివాస్, రామన్నగూడెం సర్పంచ్ దొడ్డ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నేడు డిఎల్ఆర్ లో కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం

### అందరు హాజరై విజయవంతం చేయాలి

### ములుగు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బైరెడ్డి భగవాన్ రెడ్డి

ములుగు, జూలై 20, (ప్రభాతవార్త) :

ములుగు జిల్లా కేంద్రంలోని డిఎల్ఆర్ గార్డెన్స్ లో నేడు జరిగే కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహిస్తున్నట్లు ములుగు బ్లాక్ కాం గ్రెస్ పార్టీ అధ్యక్షులు బైరెడ్డి భగవాన్ రెడ్డి, వెంకటాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బండి శ్రీనివాస్‌లు పిలుపునిచ్చారు. ఇట్టి సమావేశానికి జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి, ములుగు ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరవుతున్నారని వారు తెలిపారు. ఈ సమావేశానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అనుబంధ సంఘాలు, ఎంపీటీసీలు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు.

## తాత్కలిక సిబ్బందిని అడ్డుకున్న పంచాయతీకార్మికులు

వెంకటాపురం(నూగూరు),జూలై20,(ప్రభాతవార్త):

మండల కేంద్రంలోని మేజర్‌పంచాయతీ పరిధిలో పారిశుద్యం నిర్వహించేందుకు ఏర్పాటు చేసిన తాత్కాలిక సిబ్బంది పనులను సమ్మెచేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులు శుక్రవారం అడ్డుకున్నారు. పనులు అడ్డుకోవడంతో కార్మికులు,పంచాయతీపాలక సభ్యులపట్ల కొంత వాగ్వాదం నడిచింది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తమ న్యాయమైన డిమాండ్‌లకోసం తాము సమ్మె చేస్తుంటే ఉన్నాతాధికారులు ఆదేశాలు అంటూ తాత్కాలిక సిబ్బందితో పనులు చేసుకోవడం ఎంటని వారు ప్రశ్నించారు సమ్మెలో ఉన్న కార్మికులను కాదని పనులు చేసే ప్రయాత్నం చేస్తే చూస్తు ఊరుకోం అన్నారు కార్మికుల పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న తీరును వారు విమర్శించారు. కార్మికులకు,అధికారులకు స్దానిక పోలీసులు సర్దిచెప్పె ప్రయత్నం చేశారు సమస్య జఠిలతం కాకుండా పరిష్కరించుకోవాలని సూచించారు. సిపియం రైతు సంఘం నాయకులు చిట్టెం ఆదినారయణ, పంచాయతీకార్మికులు రంజిత్, లక్ష్మణ్‌రావు, శ్రీనివాస్,మోహన్,మధు,సుందర్‌రావు, పాల్గొన్నారు.

## అక్రమ అరెస్ట్‌ను ఖండిస్తూ బిజెపి నిరసన

తొర్రూరు,జూలై 20,(ప్రభాతవార్త):



కేంద్రమంత్రి,బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి అక్రమ అరెస్ట్‌ను ఖండిస్తూ గురువారం తొర్రూరు బిజెపి ఆధ్వర్యంలో విశ్రాంతి భవనం వద్ద నిరసన ప్రదర్శన నిర్వహించారు.ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పెదగాని సోమయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను పరిశీలించాడానికి వెళ్తున్న కేంద్ర మంత్రిని అరెస్ట్ చేయడం అప్రజాస్వామికమని విమర్శించారు.తక్షణమే అరెస్ట్ చేసిన బిజెపి నాయకులను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అర్హులైన పేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ళు అందేవరకు బిజెపి పోరాటం చేస్తుందని తెలిపారు. జిల్లా కార్యదర్శి పరుపాటి రాంమోహాన్ రెడ్డి, తొర్రూరు పట్టణశాఖ అధ్యక్షుడు పల్లె కుమార్,రూరల్ మండల అధ్యక్షుడు బొచ్చు సురేష్,నాయకులు యాకయ్య, రాజేష్, రాజకుమార్, రవి, విజయ్‌కుమార్,శర్మ,వినయ్‌కుమార్,నవిన్,శివ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు రోడ్డు నిర్మాణం చేయాలి

తొర్రూరు,జూలై 20,(ప్రభాతవార్త):



డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు వెంటనే రోడ్డు నిర్మాణం చేపట్టాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పట్ల మధు డిమాండ్ చేశారు.గురువారం ఎస్ఎఫ్ఐ మండల కమిటి ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్యకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ కళాశాలకు సరియైన రహదారి లేక వర్షకాలంలో కళాశాలకు వెళ్ళాలంటే విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.ఈ సమస్యపై పలువురు ప్రజాప్రతినిధులకు,అధికారులకు చెప్పిన పట్టించుకోవడం లేదని విమర్శించారు.ఇప్పటికైన అధికారులు స్పందించి తక్షణమే రోడ్డు మంజూరు చేయాలని లేని యెడల విద్యార్థులతో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష కార్యదర్శి అజిత్,యండి అమీర్,నాయకులు మహేష్,సునీల్,వినయ్,వంశీ తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ నమోదుపై అవగాహన

తొర్రూరు,జూలై 20,(ప్రభాతవార్త):



అర్హులైన వారిని ఓటర్లుగా నమోదు చేసుకునేలా అవగాహన కల్పించాలని తహసిల్దార్ నాగేంద్రప్రసాద్ అధికారులను కోరారు. గురువారం స్థానిక సమత డిగ్రీ కళాశాలలో జనగాం జిల్లా కలెక్టర్ ఆదేశాను సారం తొర్రూరు మండలంలోని 74 బూత్‌స్థాయి అధికారులు,7 సూపర్‌వైజర్స్‌కు కొత్త ఓటరు నమోదులపై ఎన్నికల విధులలో భాగంగా ఫారం-6,7,8 నమోదులు చేయడం,బిఎల్ఓ యాప్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆర్ యాకయ్య, మనోజ్, మండల ఆర్ఐ, ప్రవీణ్‌కుమార్ రెడ్డి,బిఎల్ఓలు,సూపర్‌వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

# జోరు వానతో జల కళ

కాజ్‌వేల ఓవర్‌ఫ్లో
నిండుతున్న చెరువులు
13 సెం.మీ. వర్షపాతం

గూడూరు, జూలై 20, ప్రభాతవార్త

మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న జోరు వానతో మండలంలోని చెరువులు, కుంటలకు జలకళ సంతరించుకుంది. చిన్న కుంటలు ఇప్పటికే కొన్ని చోట్ల అలుగులు పోస్తున్నాయి. మొన్నటి వరకు ఉన్న వర్షాభావ పరిస్థితుల్లో ఈ సంవత్సరం కాలమవుతుందో లేదో అన్న దిగులుతో ఉన్న రైతన్నకు ఈ వర్షాలు ఊరట కలిగిస్తున్నాయి. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షం వల్ల జనజీవనానికి కొంత ఆటంకం ఏర్పడుతున్నప్పటికీ నీటి వనరులు అందుబాటులోకి వస్తాయన్న ఆనందమే ఎక్కువగా ఉంది. వర్షం కారణంగా మండలంలోని అన్ని గ్రామాల శివారుల్లో ఉన్న చెరువులు, కుంటలు క్రమంగా నిండుతున్నాయి. చిన్నఎల్లాపురం శివారు లక్ష్మిదేవి చెరువు గురువారం సాయంత్రం నుండి అలుగు పోయడం ప్రారంభించింది. మండలంలోని అన్ని ప్రాంతాల్లో ఉన్న వాగులు వరద నీటితో ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. గూడూరు సమీపంలోని పాకాల వాగు ఉధృతి క్రమంగా



పెరుగుతోంది. గూడూరు-కేసముద్రం రోడ్డుపై బొల్లెపెల్లి శివారు చిన్న వడ్డెరగూడెం సమీపంలో ఉన్న కాజ్‌వే మీదుగా వరద నీరు పొంగి ప్రవహిస్తుండడంతో ఈ మార్గంలో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. పట్టణంలోని చంద్రుగూడెం ప్రాంతంలోని కొన్ని వీధుల్లో ఇళ్ల చుట్టు వరదనీరు చేరడంతో అప్రమత్తమైన సర్పంచ్ రమేష్‌నాయక్ ఆ ప్రాంతాలను సందర్శించి జెసిబి సాయంతో కాలువలు కొట్టించి నీటిని తొలిగించారు. పట్టణంలోని గ్రామపంచాయతి రోడ్డులోని ఓ ఇంటి గోడలు పాక్షికంగా కూలిపోయాయి. గ్రామపంచాయతి పరిధిలో ప్రజలు ఎడతెరిపిలేని



వర్షాల పట్ల జాగ్రత్తగా ఉండాలని, పాత ఇళ్లల్లో ఉండకుండా సురక్షిత ప్రాంతంలో ఉండాలని ఇప్పటికే సర్పంచ్ సోషల్‌మీడియా ద్వారా పట్టణ వాసులను అ ప్రమత్తం చేసారు. మండలంలో గురువారం నాటి వర్షపాతం 13 సెం.మీ.గా నమోదైనట్లు అధికారులు తెలిపారు. మండలంలో వివిధ ప్రాంతాల సందర్శకులకు ప్రీతిపాత్రంగా ఉన్న భీమునిపాదం జలపాతం ఉధృతి గురువారం మరింత పెరిగింది. మొత్తానికి మూడు రోజులుగా కురుస్తున్న వర్షానికి మండలంలో జనజీవనం కొంతమేర స్థంభించిపోయింది. అయితే ఈ వర్షం వల్ల చెరువులు, కుంటలు నిండుతున్నప్పటికీ ఇప్పటికే సాగు చేస్తున్న ప్రత్తి, మిర్చి ఇతర పునాస పంటలు దెబ్బ తినే అవకాశం ఉందని కూడా సంబంధిత రైతులు ఆందోళన చెందుతున్న పరిస్థితి నెలకొని ఉంది.




## కేసముద్రం పిఎస్‌ను తనిఖీ చేసిన ఎస్పీ

కేసముద్రం, జూలై 20, ప్రభాతవార్త



కేసముద్రం పోలీస్‌స్టేషన్‌ను మహబూబాబాద్ ఎస్పీ శరత్ చంద్రపవార్ గురువారం తనిఖీ చేసారు. ఈ సందర్భంగా స్టేషన్ లోని రికార్డులు పరిశీలించి కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా సిబ్బంది యూనిఫారమ్ సామాగ్రి కిట్స్ తనిఖీ చేసారు. స్టేషన్ పరిసరాలను పరిశీలించి ఎస్ఐ తిరుపతితో, పోలీస్ సిబ్బందితో మాట్లాడారు. వారి విధులకు సంబంధించి పలు సూచనలు చేసారు. భాధితుల ఫిర్యాదులపై సత్వరమే స్పందించాలని, సిసి కెమెరాల ప్రాముఖ్యతను ప్రజలకు తెలియజేయాలని అన్నారు. అపరిచితుల సమాచార సేకరణ పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఫిర్యాదు దారులతో మర్యాదగా మెదులుకోవాలని సిబ ్బందికి సూచించారు. ఈ తనిఖీలో ఎస్పీ వెంట మహబూబాబాద్ డిఎస్పీ సత్యనారాయణ, రూరల్ సిఐ రమేష్‌నాయక్‌లు ఉన్నారు.

## మృతుల కుటుంబాలకు పరామర్శ

గూడూరు, జూలై 20, ప్రభాతవార్త



గూడూరులో ఇటీవల మృతి చెందిన వ్యక్తుల కుటుంబ సభ్యులను కాంగ్రెస్‌పార్టీ మండలశాఖ ఆధ్వర్యంలో గురువారం పరామర్శించారు. పట్టణానికి చెందిన పెసా మొబిలైజర్, కాంగ్రెస్‌పార్టీ సీనియర్ కార్యకర్త గుగులోతు వెంకన్న అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి కి ్వంటా బియ్యం సాయంగా అందజేసారు. అదేవిధంగా చ ంద్రుగూడెం ప్రాంతానికి చెందిన విఆర్ఎ కొత్తూరు లక్ష్మి నాలుగు రోజుల క్రితం మృతి చెందగా ఆమె కుటుంబ సభ్యులను కూడా నాయకులు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు నూనావత్ రమేష్‌నాయక్, మాజీ మండల అధ్యక్షుడు కత్తి స్వామిలతో పాటు పలువురు ఆ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ప్రజాప్రతినిధులు ప్రజలను అప్రమత్తం చేయాలి

గూడూరు, జూలై 20, ప్రభాతవార్త



ప్రస్తుతం భారీ వర్షాలు కురుస్తున్న పరిస్థితుల్లో మండలంలోని సర్పంచ్ లు, ఎంపిటిసి సభ్యులతో పాటు ఇతర ప్రజాప్రతినిధులు ప్రజలను అప్రమత్తం చేయాలని గూడూరు ఎస్ఐ రాణాప్రతాప్ కోరారు. మరో ఐదు రోజుల వరకు కూడా భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే సూచనలు ఉన్నందున ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకునే దిశగా వారికి అవసరమైన సూచనలు, సలహాలు ఇవ్వాలని, అవసరమైతే సహాయక చర్యలు చేపట్టేందుకు కూడా సిద్దంగా ఉండాలని కోరారు. భారీ వర్షాల వల్ల మండలంలోని వాగులు ఉధృతంగా ప్రవహించడంతో పాటు చెరువులు, కుంటలు నిండి కట్టలు తెగే ప్రమాదం కూడా ఉంటుందని, ఇలాంటి చోట ఎప్పటికప్పుడు పరిస్థితులను గమనిస్తు ఉండాలని కోరారు. లోతట్టు ప్రభావిత ప్రాంతాలు, వాగులు, చెరువుల వైపు ప్రజలు వెళ్ల కుండా కట్టడి చేసే దిశగా ప్రజాప్రతినిధులు ధృష్టి సారించాలన్నారు. అత్యవసరమైతే తప్ప ప్రజలు ఎవరు ఇళ్లల్లో నుండి బయటకు రాకుండా చూసుకోవాలని, వ్యవసాయ పనులకు వెళ్లే రైతులు, పశువులు, మేకల కాపర్లను కూడా అ ప్రమత్తం చేస్తూ విద్యుత్, పిడుగుల ప్రమాదాల బారిన పడకుండా తీసుకోవాల్సి న జా గ్రత్తల గురించి వివరించాల న్నారు. గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాలని, వరద సహాయక చర్యల కొరకు పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్ఐ కోరారు.

## బిఎల్‌ఓ యాప్‌లు సక్రమంగా ఉపయోగించాలి

గూడూరు, జూలై 20, ప్రభాతవార్త



ఓటర్ల జాబితాలో కొత్త ఓటర్ల నమోదు, సవరణకు సంబంధించి బిఎ ల్ఓ యాప్‌లను ఉపయోగించి సరైన సమాచారం అందజేయా లని తహసిల్దార్ అశోక్‌కుమార్ కోరారు. గూ డూరు శివారు వడ్డెరగూడెంలోని రైతు వేదిక భవనంలో బిఎల్ఓలు, సూపర్‌వైజర్లకు గురువారం నిర్వహించిన ఒకరోజు శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఓటర్ల జాబితాల సవరణ కొనసాగుతున్న క్రమంలో కొత్తగా ఓటు హక్కు నమోదు, ఉన్న వాటిల్లో మార్పులు చేర్పులకు సంబంధించి సమర్పించిన వాటిని క్లెయిమ్‌ల వారీగా పరిశీలించి యాప్ ద్వారా అప్‌లోడ్ చేయాలని కోరారు. ఈ సందర్భంగా మాస్టర్ ట్రెయనర్స్‌గా వచ్చిన అధికారులు శిక్షణా శిబిరంలో పలు విశయాల పట్ల బిఎల్ఓలు, సూపర్‌వైజర్లకు అవగాహన కలిగించారు. ఈ శిబిరంలో ఎంపిడిఓ రోజారాణి, డిటి నాగరాజు పాల్గొన్నారు.

## పలుగుడు వస్తున్న బిటి రోడ్డు

గూడూరు, జూలై 20, ప్రభాతవార్త



ఎడతెరిపిలేని వర్షాల వల్ల వరద నీటి ప్రవాహంతో పాటు రోడ్లు కూడా దెబ్బతింటున్నాయి. పలు చోట్ల రహదారులపై వరద నీరు నిలుస్తుండగా అధికారులు, సర్పంచ్‌లు వెంటవెంటనే వాటి తొలిగింపుకు చర్యలు చేపడుతున్నారు. కాగా భారీ వర్షానికి గూడూరు పట్టణ శివారులోని కేసముద్రం రోడ్డు కొన్న చోట్ల పగుళ్లు చూపింది. ఇటీవలే ఈ రోడ్డు బిటి రెన్యువల్ పనులు జరగగా వ్యవసాయ మార్కెట్ గిడ్డంగి సమీపంలో నూతనంగా కల్వర్టు నిర్మించిన చోట రోడ్డుకు ఇరువైపుల పోసిన మట్టి కట్టలు బీటలు వారి కిందికి జారిపోయే పరిస్థితికి చేరింది. దీని వల్ల బిటి రోడ్డు అంచులు కూడా అక్కడక్కడ పలుగుళ్లు చూపాయి. వర్షాలు వెలిసిన తర్వాత ఇలాంటి చోట్ల ఆర్అండ్‌బి అధికారులు పునరుద్దరణ పనులు చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## కంట్రోల్ రూం ఏర్పాటు చేయాలి: సీఎండి

ప్రభాతవార్త- హన్మకొండ:



ప్రతి ఒక్క సర్కిల్ పరిధిలో 24 గంటలు పని చేసేలా కంట్రోల్ రూం ఏర్పాటు చేయ్యాలని విద్యుత్ శాఖ సీఎండి అన్నమనేని గోపాల్‌రావు ఆదేశించారు. అలాగే ప్రతి ఒక్క స్టాఫ్ విధిగా హెడ్ క్వార్టర్స్ ఉంటూ సేవలందించాలన్నారు. గురువారం డైరెక్టర్ల ఆధ్వర్యంలో 16 సర్కిళ్ల సూపరిండెంటింగ్ ఇంజనీర్లతో రాష్ట్రంలో భారీగా కురుస్తున్న వర్షాలపై అత్యవసర వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఎండి మాట్లాడుతూ మెన్ అండ్ మెటీరియల్‌ను సిద్దంగా ఉంచుకోవాలన్నారు. ఎక్కడైతే అత్యవసరం ఉన్న చెడల వెంటనే స్పందించేందుకు అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని తెలిపారు. నది పరివాహక ప్రాంతాలలో విద్యుత్ సంస్థకు ఎక్కువ నష్టం వాటిల్లే ప్రమాదం ఉన్నందున జాగ్రత్తగా వ్యవహరిస్తు, తీసుకోవాల్సి న సత్వర చర్యలు తీసుకుంటూ నష్టం వాటిల్లకుండా డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ఫార్మర్ల తరళింపు తదితర చర్యలు తీసుకోవాలని సూచించారు. గోదావరి తీర ప్రాంతాలైన భద్రచాలం, భూపాలపల్లి, మంథని, పరిసర ప్రాంతాల్లో జాగ్రత్తగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో బి.వెంకటేశ్వరరావు, పి.గణపతి, పి.సంధ్యారాణి, పి.మోహన్‌రెడ్డి, పి.తిరుపతిరెడ్డి, సిజియంలు 16 సర్కిళ్ల ఎస్ఈలు తదితరులు పాల్గొన్నారు.

## వైద్యసేవా కమిటి సేవలు అభినందనీయం

గంగారం, జూలై 20, ప్రభాతవార్త



మండలంలోని కోమట్లగూడెం కోదండరామాలయ వైద్య సేవా కమిటి సేవలు అభినందనీయమని ఎంపిపి సువర్ణపాక సరోజనజగ్గారావు అభినం దించారు. ఈమేరకు గురువారం ఎంపిపి ప్రభాతవార్తతో మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న ప్రజల ఆరోగ్య అవసరాలకు కమిటీ స్పందిస్తున్న తీరు ప్రశంసనీ యమన్నారు. రోటరీ క్లబ్ ద్వారా ఈ సేవా కమిటికి సమకూర్చుకున్న అంబులెన్స్ ద్వారా అందిస్తున్న సేవలు మండల ప్రజలకు ఎంతగానో ప్రయోజనకరంగా ఉంటున్నాయన్నారు. ఎమర్జన్సీ వైద్యం అవసరమున్న వారికి, ప్రసవం కొరకు ఆసుపత్రికి వెళ్లాల్సి న వారికి సమాచారం ఇచ్చిన వెంటనే అంబులెన్స్‌ను ఏర్పాటు చేసి వారిని సురక్షితంగా సమీప ఆసుపత్రులకు చేరుస్తూ ఎంతో సాయపడుతు న్నారన్నారు. అంబులెన్స్‌ను ఏరా ్పటు చేసిన అనతికాలంలోనే మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 30 మందికి దాని ద్వారా సేవలందించడం గొప్ప విశయమన్నారు. ఇదే కాకుండా నిరుపేద కుటుంబాల వారికి ఆర్థికసాయం అందిస్తున్న కోదండ రామాలయ వైద్య సేవా కమిటికి, చైర్మన్ సైప సురేష్, అధ్యక్షుడు ప్రతాపని శ్రీకాంత్‌లకు ఎంపిపి సరోజన ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. భవిశ్యత్తులో ఈ కమిటీ ద్వారా మండల వాసుల కు మరిన్ని సేవలందించి మంచి పేరు

## ఎస్సీ అభ్యర్థి లేక... అరువు తెచ్చుకున్నారు!

ఆ ఎంపిపిపైనే అవిశ్వాసమా?

పరకాల- ప్రభాతవార్త:

పరకాల మండలంలో ఐదు ఎంపిటిసి స్థానాలు, అవి పోచారం, వెల్లంపల్లి, నాగారం, వెంకటాపురం, మల్లక్కపేట, ఇందులో ముగ్గురు బీసీ వర్గీయులు ఒకరు ఓసీ మరొకరు ఎస్సీ వర్గానికి చెందిన వారు గెలిచారు. అందులో నలుగురు అప్పటి టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిత్వం నుంగి గెలిచిన వారు కాగా పరకాల ఎంపిపి స్థానం ఎస్సీ మహిళకు కేటాయించబడింది. దాంతో వెల్లంపల్లి ఎంపిటీసీ స్థానం నుంచి స్వతంత్ర్య అభ్యర్థిగా గిలిచిన దళిత అభ్యర్థి ఎంపిటిసి తక్కళ్లపెల్లి స్వర్ణలతను టిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి అరువు తెచ్చుకొని ఎంపిపిని చేశారు. అయితే పదవి కాలం చివరి



దశకు(మరో 10 నెలల కాలం) చేరుకోనుంది. అలాంటి తరుణంలో ఆ ఎంపీపీపై మిగతా నలుగురు ఎంపిటీసీలు అవిశ్వాస తీర్మాణానికి పూనుకున్నట్లు సమాచారం. అది కూడా ఆ పార్టీ అధినేత కనుసన్నల్లో జరుగుతోందని గుసగుసలు వినిపిస్తున్నాయి. ఆ ఎంపిటిసిలు సంతకాలు చేసి అవిశ్వాస తీర్మాణాన్ని సంబంధిత ఉన్నతాధికారులకు సమర్పించాలని నిర్ణయించుకున్న క్రమంలో ప్రస్తుతం అధికార పార్టీలో అసంతృప్తి నేతలు, ఉద్యమ నేతల వ్యతిరేకతతో అవిశ్వాస తీర్మాన పత్రానికి బ్రేక్ పడినట్లు ఆ పార్టీ వర్గీయులే బహిరంగంగా చర్చించుకుంటున్నారు. ఇదంతా ఆ పార్టీకి చెందినవారు పార్టీ అంతర్గత విషయాలు బహిర్గతం చేయడం పరకాల నియోజకవర్గం ప్రజలకు విస్మయానికి గురిచేస్తోంది.

# స్వచ్ఛ ఓటరు జాబితా లక్ష్యంగా పని చేయాలి..

## జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి

స్వచ్ఛ ఓటరు జాబితా తయారు చేయడమే లక్ష్యంగా బూత్ లెవల్ అధికారులు పని చేయాలని, భారత ఎన్నికల కమీషన్ నిబంధనలు పకడ్బందీగా అమలు చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు. గురువారం భూపాలపల్లి మున్సిపల్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా సంబంధిత అధికారులతో సెకండ్ ఎస్ఎస్ఆర్ ఓటరు జాబితా రూపకల్పనపై బిఎల్ఓల శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..రాబోయే అసెంబ్లీ ఎన్నికల సన్నద్ధతపై భారత ఎన్నికల కమీషన్ నిర్వహించిన సమావేశంలో ఎలాంటి పొరపాట్లు జరుగకుండా ఓటరు జాబితా రూపకల్పనపై ప్రత్యేక దృష్టి సారించారని, ఓటర్ల జనాభా నిష్పత్తి, పురుష, స్త్రీ ఓటర్ల నిష్పత్తి, వివిఐపి, విఐపిల పేర్లు పోలింగ్ కేంద్రాల వారీగా పరిశీలించారని జిల్లా కలెక్టర్ బిఎల్ఓలను ఆదేశించారు. ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని, తిరస్కరించే దరఖాస్తులకు, ఆమోదించిన దరఖాస్తులకు గల కారణాలను స్పష్టంగా తెలియజేయాలని కలెక్టర్ సూచించారు. ఓటరు జాబితాలో ఉండి మరణించిన వారి పేర్లను ఫామ్-7తో తొలగించాలని, గ్రామ పంచాయతీలు జారీ చేసిన మరణ ధృవీకరణ పత్రం ఆధారంగా స్వయంగా కుటుంబ సభ్యులను సంప్రదించిన పిదప మాత్రమే జాబితా నుంచి పేర్లను తొలగించాలని కలెక్టర్ పేర్కొన్నారు.

జిల్లాలో ఇంటింటి సర్వే పూర్తి చేసి, సదరు వివరాలను బిఎల్ఓ యాప్‌లో నమోదు చేయాలని కలెక్టర్ తెలిపారు. ఒక ఇంట్లో 6ఓట్ల కంటే అధికంగా ఉన్న క్యాటగిరిలో ఉన్నారని, వీరి దగ్గర నుంచి ఫారం 8తీసుకొని ఆఇంటి నంబర్, సబ్ నంబర్‌లను సృష్టించి నమోదు చేయాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఇంటింటి సర్వే పనులు, ఓటరు జాబితా సవరణ, ఓటర్ల తొలగింపు, నూతన ఓటర్లను 1.10.23నాటికి 18సంవత్సరాలు నిండే వారికి వారి పేర్లు నమోదు చేయాలని సూచించారు. జిల్లాలో ప్రతి



దరఖాస్తు ఫైల్ అందుబాటులో ఉండాలని ఎన్నికల కమీషన్ జారీ చేసిన నిబంధనలు తూచా తప్పకుండా పాటిస్తూ పకడ్బందీగా స్వచ్ఛ ఓటరు జాబితా రూపకల్పన దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని, పోలింగ్ స్టేషన్‌లలో కనీస మౌళిక వసతులు, తాగునీరు, టాయిలెట్స్, దివ్యాంగులకు వసతులు వివరాలు తెలియజేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈసమావేశంలో ఆర్‌డిఓ రమాదేవి, సీపీఓ సామ్యూల్, డిపిఓ ఆశాలత, తాసీల్దార్ ఇక్బాల్, అంగన్‌వాడీ టీచర్ల, రెవెన్యూ ఆర్‌ఐలు తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటేందుకు అనువైన స్థలాన్ని గుర్తించాలి



మహబూబాబాద్, ప్రభాతవార్త

రానున్న రెండు,మూడు వారాల్లో హరితహారంలో భాగంగా మొక్కలు నాటేందుకు అనువైన స్థలాలను గుర్తించాలని జిల్లా కలెక్టర్ శశాంక అన్నారు. గురువారం కలెక్టరేట్‌లో డి.ఎఫ్.ఓ రవికిరణ్, అదనపు కలెక్టర్ డేవిడ్‌లతో కలసి తెలంగాణకు హరితహారం కార్యక్రమంలో చేపట్టాల్సిన పనులపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో హరితహారం కార్యక్రమంలో భాగంగా 49.97లక్షల ఎకరాలలో ప్లాంటేషన్ కార్యక్రమం చేపట్టుటకు వివిధ శాఖలకు కేటాయించిన లక్ష్యాలను పూర్తిచేయాలని, అనువైన స్థలాలను గుర్తించి మొక్కలు నాటుటకు సిద్ధంచేయాలని అధికారులను ఆదేశించారు. మండలాలు, గ్రామాలలో మొక్కలు నాటుటకు అనువైన స్థలాల ఎంపికను ఎంపిడివోలు, మండల అధికారులు తెలియజేయాలన్నారు. అవెన్యూ ప్లాంటేషన్‌లో రహదారులలో ఎన్ని మీటర్ల వరకు అనువైన స్థలాలు ఉన్నాయన్నది తెలియజేయాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. సాధ్యమైనంత వరకు ఎక్కువ మొక్కలు నాటేందుకు అధికారులు స్థలాలను గుర్తించాలన్నారు. అనంతరం డి.ఎఫ్.ఓ రవికిరణ్ మాట్లాడుతూ.. ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ తరుపున నిర్ధేశించుకున్న లక్ష్యాలను దాదాపు సగం వరకు పూర్తిచేశామని మిగతా ప్లాంటేషన్ పనులు ఈ నెల 31వ తేదీ వరకు పూర్తిచేస్తామన్నారు. సమావేశంలో జెడ్పీసీఈవో రామాదేవి, డిఆర్డివో సన్యాసయ్య, డిపివో నర్మద, ఆర్‌అండ్‌బి ఈఈ తానేశ్వర్, ఈవో రామారావు,సురేష్ పాల్గొన్నారు.

# కనీస రోడ్డు సౌకర్యం లేని నౌశ్యతండ

### ఆ గ్రామానికి వెళ్లాలంటే ఎడ్లబండే శరణ్యం
### డ్రేనేజీ సమస్యతో సతమతమవుతున్న గ్రామస్థులు
### ఏళ్లు గడుస్తున్న గ్రామాన్ని పట్టించుకునే వారే లేరు
### అధికారులు, పాలకులు పట్టించుకున్న దాఖలాలు లేవు

ములుగు, జూలై 20, ప్రభాతవార్త :

స్వాతంత్ర్యం వచ్చి ఎనబై ఏళ్లు వాస్తున్న ఆ గ్రామానికి కనీస రోడ్డు సౌకర్యం లేకపోవడం విడ్డూరంగా ఉంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు జరిగి 10 ఏళ్లు గడిచినప్పటికీ ఆ గ్రామానకి వెళ్లాలంటే రోడ్డు లేక గ్రామస్థులు నానా ఇబ ్బందులు పడుతున్నారు. ములుగు మండలంలోని శివతండ గ్రామపంచాయతీ పరిధిలోకి వస్తూ సుమారు గ్రామపంచాయతీ నుండి 2 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. జాతీయ ఉపాధిహామీ పథకంలో ఊరూర సిసి రోడ్లు ఏర్పాటు జరుగుతున్న ప్రజాప్రతినిధులు, అధికారుల నిర్లక్ష్యం కారణంగా నౌశ్యతండాకు దిక్కు మొక్క లేకుండా పోయింది. గ్రామంలో అత్యవసర పరిస్తితిలో ఎవరికైనా అనారోగ్య సమస్య వచ్చినా, విష సర్పాలు, విషపురుగులు కాటేసినా, గర్భిణీ స్త్రీలు ఆసుపత్రికి వెళ్లాలంటే ఎడ్లబండి తప్పితే ట్రాక్టర్లే శరణ్యం. వర్షాకాలంలోనైతే కనీసం బైక్ గాని ఆటోగాని ఫోర్ వీలర్స్ గాని వెళ్లలేని పరిస్థితి నెలనడంతో గ్రామస్తులు తీవ్ర అందోళన చెందుతున్నారు. ఎన్నిసార్లు పాలకులకు, అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదని తీవ్రంగా ఆరోపిస్తున్నారు. గత ఆరు నెలల క్రితం గ్రామ సర్పంచ్‌ను రోడ్డు గురించి అడిగితే మొరం పోయించినప్పటికీ





వర్షాకాలం కావడంతో రోడ్డంతా బురదమయంగా మారింది. పాఠశాలకు విద్యార్థులు వెళ్లాలంటే బురద రోడ్డుపై వెళ్లలేని దుస్థితి నెలకొనడంతో వారి భవిష్యత్తు అగమ్యగోచరంగా మారింది. గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడంతో వర్షాకాలం ఇళ్ల ముందు మురికి నీరు పేరుకుపోయి దోమలు, ఈగలకు పుట్టినిల్లుగా మారి రోగాలను వ్యాపింపజేస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు, పాలకులు స్పందించి తమ గ్రామానికి బిటీ రోడ్డు గాని సిసి రోడ్డుగాని ఏర్పాటు చేయాలని, లేనట్లయితే ఆందోళనకు దిగాల్సి వస్తుందని గ్రామస్థులు హెచ్చరిస్తున్నారు.

# ప్రతిభావంతులకు నగదు పురాష్కారం

## వరంగల్ పోలీస్ కమిషనర్ ఏ.వి.రంగనాథ్



వరంగల్ క్రైం జూలై20 ప్రభాతవార్త:

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఆర్గనైజ్ నేరాలను నియంత్రించడంలో కీలకంగా నిలుస్తున్న టాస్క్ ఫోర్స్ పోలీసులకు వరంగల్ పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా బుదవారం రాత్రి నగదు రివార్డులను అందజేసారు. వరంగల్ కమిషనర్ ఏ.వి.రంగనాథ్ బాధ్యతలు చేపట్టిన అనంతరం టాస్క్ ఫోర్స్ విభాగం మరింత బలోపేతం కావడంతో ఆర్గనైజ్డ్ నేరాలను నియంత్రించడం రికార్డు స్థాయిలో నకిలీ విత్తనాలను పట్టుకోవడంతో పాటు, క్రికెట్ బెట్టింగ్, నకిలీ జిపిఏ వ్యవహారం, బచ్చన్నపేట విశ్రాంతి యం.పి.డి.ఓ హత్య, అక్రమ లింగ నిర్ధారణ, గంజాయి అక్రమ రవాణా కేసుల్లో ప్రధాన నిందితులను అరెస్టు చేయడంలో టాస్క్ ఫోర్స్ పోలీసులు కీలకంగా నిలవడంతో టాస్ఫోర్స్ పోలీసులతో పాటు ఇతర విభాగాలకు చెందిన పోలీసు అధికారులకు పోలీస్ కమిషనర్ రివార్డులను అందజేసారు. ఈ రివార్డులు అందుకున్న వారిలో టాస్క్ ఫోర్స్ ఏసిపి జితేందర్, ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్ రావు, జనార్ధన్ రెడ్డి, రాంబాబు, సత్యనారయణ, ఎస్.ఐలు లవణ్ కమార్, దేవేందర్, నిస్సార్, నిస్సార్ పాషా, రాజు, శరత్, ఫణీందర్, చందర్, ఏ.ఏ.ఓ సల్మాన్ పాషా తదదితరులు ఉన్నారు.

# భారీ వర్షాల దృష్ట్యా

# ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలి

### ఏమైనా సంఘటనలు జరిగితే రక్షణ చ్యలు చేపట్టేందుకు వీలుగా వెంటనే సమాచారం ఇవ్వండి
### మరో మూడు, నాలుగు రోజుల పాటు భారీ వర్షాలు
### అత్యవసరమైతే తప్ప బయటికి వెళ్లోద్దు: జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

కన్నాయిగూడెం ప్రభాతవార్త:

అల్పపీడనం ప్రభావంతో రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపినందున భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. గురువారం కన్నాయిగూడెం మండలంలోని తుపాకులగూడెం బ్యారేజ్‌ను గోదావరికి ఎగువనున్న కాళేశ్వరం నుండి వరద ఉధృతి అధికంగా ఉన్న ప్రాంతాలను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పరిశీలించారు. గత సంవత్సరం వరద అధికంగా వచ్చిన ప్రాంతాలను కలెక్టర్ సందర్శించి రాబోయే మూడు, నాలుగు రోజుల్లో భారీ వర్షాలు ఉన్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని, అనుభవాలను దృష్టిలో ఉంచుకొని, అవసరమైతే లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ప్రజలను ముందస్తుగా తరలించాలని కలెక్టర్ సూచించారు. వరదల నేపథ్యంలో ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా పునరావాస కేంద్రం ఏర్పాటు చేసి, ప్రజలను తరలించేలా పూర్తి సన్నదతో ఉండాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ముందస్తులో భాగంగా రెండు ఎన్‌డిఆర్ఎఫ్ టీములు ఏటూరునాగారంలో సిద్ధం చేశామని అన్నారు. గర్భిణీ స్త్రీలను ముందస్తుగా పిహెచ్‌సిలకు తరలించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో భారీ వర్షాలు ఉన్నందున గ్రామాలలో పాత ఇండ్లు, గుడిసేలలో, శిథిలావస్థలో ఉండే నివాసలలో ఉండే ప్రజలు మరింతగా అప్రమత్తంగా ఉండాలని, అలాగే నది తీరా గ్రామాలలో పెద్దలు తమ పిల్లలను నదులలోకి, వాగుల వద్దకి వెళ్లకుండా చూడాలని, వాగులు వంకలలో కూడా నీటి ప్రవాహాలు వచ్చే అవకాశం ఉన్నందున ఆయా ప్రాంతాలలో అప్రమతంగా ఉండాలని కలెక్టర్ జిల్లా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. జిల్లాలో భారీ వర్షాల దృష్ట్యా జిలాన యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. గోదావరికి ఎగువనున్న కాళేశ్వరం నుండి వచ్చే వరదకు వాగులు వంకలన్నీ ఉధృతంగా ప్రవహించనున్న నేపథ్యంలో తహసిల్దార్‌లు, ఎంపీడీఓలు తమ మండల పరిధిలోని రోడ్లు, గ్రామాలు జలమయమయ్యే ప్రాంతాలలో ప్రజలకు అందుబాటులో ఉంటూ, ఎటువంటి ఆటంకాలు కలగకుండా తక్షణమే పర్యవేక్షించి ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అలాగే ఉధృతంగా ప్రవహించే వాగుల వద్ద సంకేత బోర్డులు పెట్టాలన్నారు. అధికారులు 24 గంటలు అందుబాటులో ఉండి సేవలు అందించాలని కోరారు. జిల్లాలో ఎక్కడైనా వరద ఉధృతో రోడ్లు తెగిపోయిన, ఉదృతంగా ప్రవహించేనా అక్కడికి ఆ గ్రామప్రజలు వెళ్లవద్దని, రెండు దిక్కులా బారికేడ్లు, ప్లాస్టిక్ కోన్స్, త్రెడ్ మరే ఇతర పరికరాలు ఏర్పాటు చేసి ప్రమాదాల భారీన పడకుండా



చూడాలన్నారు. వర్షాలకు లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యే అవకాశం ఉంటుందని, కాబట్టి రోడ్డు రవాణా, విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడి ప్రజలు ఇబ్బందులు పడకుండా రెవెన్యూ అధికారులు విద్యుత్, ఆర్‌అండ్ బీ శాఖ అధికారుల సమన్వయంతో ఉందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించారు. మరో నాలుగు రోజులు పరిస్థితి ఇలాగే ఉంటుందని, భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేస్తున్న నేపథ్యంలో ప్రజల అత్యవసరం అయితే తప్ప బయటకు వెళ్లొద్దని సూచించారు. జిల్లాలోని చెరవులు, కుంటలు, ప్రాజెక్టలలోని నీటి మట్టాలను ఎప్పటికప్పుడు గమనిస్తూ ప్రజలను అప్రమత్తం చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అలాగే గ్రామాల్లో పంచాయతీ సెక్రటరీలు సైతం తమ పరిధిలోని చెరువుల నీటి మట్టాలను గమనిస్తూ ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ సత్యపాల్‌రెడ్డి, కన్నాయిగూడెం స్పెషల్ ఆఫీసర్ వెంకయ్య, రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షుడు పళ్ళ బుచ్చయ్య, తహసిల్దార్ సలీం, ఎంపీడీఓ ఫనీకుమార్ తదితరులు పాల్గొన్నారు.